సాహిత్యం
నిత్య నూతనం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు

fb.com/vaartha Digital

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-3-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 36 పేజీలు: 10+4 వెల: 8.00


మహిళాశక్తితోనే మరింత అభివృద్ధి: రాష్ట్రపతి

మహిళా సమృద్ధి యోజన ప్రారంభించిన ఢిల్లీ సర్కార్

5లో

# మహిళలకు ఆర్థికశక్తి

## యేడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

### వ్యాపారాల్లో రాణించేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు

### ఆడబిడ్డలకు పెట్టుబడిలో 45శాతం రాయితీలు

### పిల్లలందరికి 'తల్లికి వందనం'

### ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికాన్పులైనా ప్రసూతి సెలవులు

### అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



శనివారం మార్కాపురంలో జరిగిన అంతర్జాతీయ మహిళా సదస్సులో అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు

**ఒంగోలు, మార్చి8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయాలన్నది లక్ష్యంగా పెట్టుకు న్నామని, పెట్టుబడుల్లో ఆడబిడ్డలకు 45శాతం రాయితీలు కల్పి స్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని, మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తీసుకొచ్చామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. మహిళలు అడిగిన ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి భార్గవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మహిళలు అడిగిన ప్రశ్నలు, సీఎం చంద్రబాబు చెప్పిన సమాధానాలు ఈ విధంగా ఉన్నాయి. **యాంకర్ ప్రశ్న :** లక్షమంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేయాలన్న మీ విజన్ గురించి వివరించండి. **సీఎం సమాధానం :** ముందుగా నా ఆడబిడ్డలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 25 ఏళ్ల క్రితం నేను డ్వాక్రా, మెప్మా వ్యవ స్థలను ప్రారంభించాను. ఈ రెండూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిల బడ్డాయి. ఈఏడాది డ్వాక్రా, మెప్మా సంఘాలు బ్యాంకుల నుంచి రూ.35 వేల కోట్ల రుణాలు తీసుకున్నాయి. వీవిదీది ప్లాట్ ఫాం మీద 4 గిన్నిస్ అవార్డులు వచ్చాయి. 10 రోజుల్లో రూ. 5 కోట్ల టర్నోవర్ చేశారు. అవకాశాలను సమర్థవంతంగా వినియో గించు కోవాలి. సరైన ప్లాట్‌ఫామ్ చూసుకొని మీరు తయా >>2

# స్త్రీలకు పూర్తి భద్రత



## అనుచితంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు: డి. సిఎం పవన్

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలకు పూర్తి స్థాయిలో వారికి భద్రత కల్పి స్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.వారి పట్ల అనుచితంగా ప్రవర్తించే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి, స్త్రీ మూర్తి. తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్య నిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారు.ఆ మేరకు పవన్ కల్యాణ్ జనసేన కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటన విడుదల చేసారుజ. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా స్వావ లంబన సాధించేదుకు అవసరమైన అండదండలు అందిస్తుంది. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి 11.5 లక్షల మందికి దాదాపుగా రూ.4 వేల కోట్ల ప్రయోజనాలు కలిగించే దిశగా అడు గులు వేస్తున్నాము. ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాల ద్వారా అతివలు అధిక శాతం లబ్ధి పొం దారు. స్త్రీ సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలు చేస్తున్న ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మల సీతారామన్‌కు ధన్యవాదాలు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ >>2

# విశాఖలో డేటా సెంటర్

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృత్రిమ మేధో రంగంలో వినూత్న ఆవిష్కరణ దిశగా అడుగులు వేస్తోందని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు.ఐటితో పాటుగా అన్ని అంశాలో ఏఐని వినియోగించుకోవాలనే దిశలో ఆలోచన చేస్తున్నా మన్నారు.భవిష్యత్తు దార్శినీకతతో ఈ విషయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు.జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై కేంద్రం



## త్రిభాషా విధానంతో మాతృభాషలకు అన్యాయం జరిగే అవకాశంలేదు..

## గత ప్రభుత్వంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు: మంత్రి లోకేష్

ప్రభుత్వం, తమిళనాడు మధ్య వివాదం కొనసాగుతుంది.ఈ అంశంపై కుడా కీలకంగా మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. భారత్‌లోని భాషా వైవిధ్యమే దాన్ని అడ్డుకుంటుందని తెలిపారు. శనివారం ఢిల్లీలో జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. త్రిభాషా విధానంతో మాతృభాషలకు అన్యాయం జరు గుతుం దనే ఆందోళనలను లోకేశ్ తోసిపుచ్చారు. మాతృభాషల బలోపేతానికి ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. హిందీని బలవంతంగా రుద్దు తారని తాను అనుకోవట్లేదని తెలిపారు. నర్సులు, హోంకేర్‌ల కోసం జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో పలు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి భారతీయులు ఆ భాషలను సైతం నేర్చుకోవాలని వివరించారు. ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరమని లోకేశ్ నొక్కి చెప్పారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ సిటీల కారణంగా ఏపీపై ఏదైనా ప్రతికూల ప్రభావం చూపుతుందా అని యాంకర్ ప్రశ్నించారు. దీనికి లోకేశ్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు.తమిళనాడుకు చెన్నై, కర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ సిటీలు ఉండవచ్చు. కానీ, ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు నాయుడు ఉన్నారు అని బదులిచ్చారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇక, తనని తాను టీడీపీ కార్యకర్తగా చూసుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి కుమా రుడిగా ఉండటం చాలా కష్టమని లోకేశ్ వ్యా ఖ్యానించారు. లోక్‌సభ నియో జకవర్గాల పునర్విభ జనపై లోకేశ్ స్పందించారు. జనాభా పెరుగుదలను నియంత్రించిన రాష్ట్రాలపై విభజన ప్రభావం ఉంటుందనేదాన్ని తాను ఏకీభవిస్తానని చెప్పారు. ఎన్డీయేకి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఎదైనా సమస్య ఉంటే భాగస్వామిగా మాట్లాడి పరిష్కరించకుంటామని వివరించారు. అయితే, పలు రాష్ట్రాలు ఈ అంశాన్ని తమ ఎన్నికల అజెం డాగా ఉపయోగించుకుంటున్నాయని లోకేశ్ విమర్శించారు. మనమిత్ర పథ కం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువ చ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువ పత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు.విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తు న్నామని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహద >>2

# అవకాశాలను అందిపుచ్చుకోండి..

2లో

ప్రపంచాన్ని మీ ముందు ఉంచుతా: సిఎం చంద్రబాబు



## పోసానికి 20 దాకా రిమాండ్

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ చలనచిత్ర,బుల్లితెర,నాటక అభివృద్ధి మండలి మాజీ చైర్మన్ పోసాని కృష్ణ మురళీ కేసుల వ్యవహారం కీలక ట్వీస్ట్ చోటు చేసుకుంది.ఆయనను కర్నూలు నుంచి పీటీ వారెంట్‌పై విజయవాడ తీసు కుని వచ్చారు.ఇక్కడి భవానీపురంలో నమోదైన కేసులో ఆయనను రిమాండ్ నిమిత్తం కోర్టు హాజరు పరిచారు. విజ యవాడ సీఎంఎం కోర్టు పోసానికి ఈనెల 20 వరకూ రిమాండ్ విధించింది. జనసేన నేత బాడిత శంకర్ ఫిర్యాదు ఆధారంగా విజయవాడ భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సహా కూటమి నేతలు, మీడియా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్య లు చేయడంపై కేసు నమోదు అయ్యింది. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు రిమాండ్ ఖైదీగా కర్నూల్ జైలులో ఉన్న పోసానిని ప్రత్యేక వాహ నంలో విజయవాడ కోర్టుకు తరలించారు. విచారణ సందర్భంగా తనపై అక్ర మంగా కేసులు పెట్టారని న్యాయ >>2

# టెన్త్ పరీక్షలకు ఆర్టీసీ బస్సుఫ్రీ

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతిస్తూ ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాలు జారీచేసింది. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 6.49లక్షల మంది విద్యార్థులు 3వేల 450పరీక్ష కేంద్రాలకు హాజరుకానున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ పల్లెవెలుగు,అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డీనరీ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు అధికారులు వీలు కల్పించారు. కేవలం హాల్ టికెట్ ఉంటే చాలని స్పష్టం చేశారు. సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులతో మాట్లాడి, వివిధ మార్గాల్లో విద్యార్థుల రద్దీకి అనుగుణంగా బస్సులునడిపేలా ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ యాజమాన్యం అధికారులను ఆదేశిం చింది.ఈ నెల 17నుంచి 31వ తేదీ వరకు 10వతరగతి పరీక్షలు జరగనున్నాయి. >>2



శనివారం రంగన్న సమాధి వద్ద పోస్టుమార్టం జరుగుతున్న దృశ్యం,సేకరించిన అర్గాన్లు కలిగిన పెట్టె

## రంగన్న మృతదేహం

# రీపోస్టుమార్టం

### కేబినెట్ ఆదేశాలతో రంగంలోకి పోలీసులు

### కొత్తమలుపు తిరిగిన వివేకా హత్యకేసు

**పులివెందుల,మార్చి8,ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి రంగన్న మృతి సంచలనం కలిగిస్తోంది. వాచ్‌మెన్ రంగన్న మృతితో అనుమానాలు ఉన్నాయని రంగన్న భార్య సుశీలమ్మ ఫిర్యాదుతో సిఆర్‌పిసి 170 సెక్షన్ కేసు నమోదు పులివెందుల పోలీసులు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో జరుగుతున్న పరిణామాలు రంగన్న మృతిపై ఏపీ మంత్రివర్గం డిజిపిని పిలిచి వివరణ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ కేసు దర్యాప్తు చేయడానికి ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసి నిజాలు వెలికితీసి నిందితులకు శిక్షపడేలా చూడాలని మంత్రివర్గం రాష్ట్ర >>2




# మహిళలకు ఆర్థికశక్తి

>> రు చేసే వస్తువులను అమ్మగలిగితే మంచి లాభాలు ఆర్జించవచ్చు. టెక్నాలజీ సాయంతో అద్భుతాలు సృష్టించవచ్చు. ఇక్కడ సెల్ ఫోన్లు లేని ఆడబిడ్డలు లేరు. **యాంకర్ ప్రశ్న:** మిమ్మల్ని జీవితంలో ప్రభావితం చేసిన మహిళలు ఎవరు? **సీఎం సమాధానం :** మహిళలు స్ఫూర్తి ప్రదాతలు . మొదట్లో నా భార్యకు వ్యాపారం చేయడం తెలీదు. పైగా ఆవిడ ఎన్టీఆర్ కుమార్తె కావడంతో తనకు ఆ అవసరం కూడా రాలేదు. నేను 1994లో కుటుంబం కోసం చిన్న బిజినెస్ మొదలుపెట్టాను. రాజకీయాల్లో బిజీ అవుతుండటంతో నా భార్యను వ్యాపారం చూసుకోమంటే తను మొదట్లో తిరస్కరించింది. తర్వాత ఒప్పుకుంది. సాధారణ మహిళ హెరిటేజ్ వ్యవహారాలు చూసుకుంటూ మరోవైపు లోకేష్‌ను చదివించింది. అక్కడితో ఆగలేదు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. నేను ఆమె అంతలా అవుతుందని నేను ఊహించలేదు. నా అవసరాలకు డబ్బు ఇచ్చే స్థాయికి ఎదిగిన నా భార్య భువనేశ్వరిని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. **యాంకర్ ప్రశ్న:** మీ తల్లి గారి విషయంలో మిమ్మల్ని బాగా ప్రభావితం చేసిన సంఘటన ఈ సందర్భంగా పంచుకోగలరా? **సీఎం సమాధానం :** మాది వ్యవసాయ కుటుంబం. మా తల్లి కుటుంబం కోసం ఎంతో కష్టపడింది. చంద్రగిరిలో చదువుకోసం నేను 6 కిలోమీటర్లు నడిచి వెళ్లేవాణ్ణి. తెల్లవారుజామునే లేచి వంట చేసేది. ఉదయం ఆరున్నరకల్లా ఆమె మాకు క్యారేజీ కట్టేసేది. బయట పొయ్యిమీద వంట చేయడంతో ఆ పొగకు తల్లి ఇబ్బంది పడటం, ఆమె కంట కన్నీళ్లు రావడం నాకు ఇంకా గుర్తే. . నా తల్లి పడిన కష్టం ఏ తల్లీ పడకూడదని దీపం పథకం తెచ్చాను. **మీ ఆశయం నెరవేరిందని అనుకుంటున్నారా? సీఎం సమాధానం :** ఆడబిడ్డలంటే బలహీనులు అనే అభిప్రాయం మన సమాజంలో ఉంది. అంతెందుకు పొలంలో కూలి పనులకు వెళ్లినప్పుడు ఆడవారికంటే మగవాళ్లకే ఎక్కువ డబ్బులిస్తారు. ఒకప్పుడు ఆడవాళ్లు సైకిల్ తొక్కలేరని ఇచ్చేవారు కూడా కాదు. మహిళలు తమ శక్తి చూపించాలని, చదువు కొనసాగించాలని 8,9,10 చదివే ఆడపిల్లలకు ఉచితంగా సైకిళ్లు ఇచ్చాం. దాని వల్ల వారు చదువుకున్నారు. ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది. **మెహరున్నీసా, పొదిలి : డ్వాక్రా స్థాపన వెనక మీ లక్ష్యం ఏంటి?** లక్షల గ్రూపులు అవుతాయని మీరు ఆనాడే ఎలా ఊహించారు ? **సీఎం సమాధానం :** డ్వాక్రా ఏర్పాటుతో మహిళల జీవితంలో వెలుగులు తీసుకొచ్చినందుకు, వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేసినందుకు నాకు సంతోషంగా ఉంది. సమాజంలో 50 శాతం ఉండే పురుషులు మాత్రమే పనిచేస్తే అభివృద్ధి అసాధ్యం. అలాగే వారు సంపాదించి మీరు ఇంట్లో కూర్చుంటే చులకనగా చూస్తారు. సమాజం పైకి రావాలన్న, మహిళల గౌరవం పెరగాలన్నా ఒక వేదిక ఉండాలనిపించింది. అదే డ్వాక్రా . అప్పట్లో కొందరు మహిళలు తన భర్త కొడుతున్నాడు, అత్తమామలు వేధిస్తున్నారని నా దగ్గర బాధపడేవారు. వారిని ఎలా డీల్ చేయాలో నేను చిట్కాలు చెబుతూ ఉండేవాణ్ణి. నేడు డ్వాక్రా మహిళల ఆదాయంపైనే కుటుంబం ఆధారపడే పరిస్థితి వచ్చింది. **మీనమ్మ, సంతనూతలపాడు:** మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంటున్నారు. గ్రామీణ ప్రజలకు వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఆదాయం ఎలా వస్తుంది. అవకాశాలు ఎలా వస్తాయి? **సీఎం సమాధానం :** ప్రపంచంలో పనివేళల్లో మార్పులు వచ్చాయి. ఏ పని కావాలన్నా రోజుకింత, గంటకింత అన్నట్టుగా ఉంది. కరోనా తర్వాత ఇంటి నుంచి పనిచేయడం అలవాటయింది. గ్రామాల నుంచే పనిచేసే విధానానికి కంపెనీలు శ్రీకారం చుట్టారు. ఇళ్లలో ఉండే ఆడవారు ఖాళీ సమయాల్లో పనిచేయడం ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం కల్పించడం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ కు శ్రీకారం చుట్టాం. గ్రామాల్లో కూడా వర్క్ స్టేషన్లు కూడా పెడతాం. వర్క్ ఫ్రమ్ హోం వల్ల తల్లిదండ్రులను చూసుకుంటూ వ్యవసాయం కూడా చేసుకోవచ్చు. **యాంకర్ ప్రశ్న:** ఎక్కువమంది పిల్లలను కనమని మీరు ఈమధ్య పిలుపునిస్తున్నారు. ఈ మెసేజ్ వెనుక కారణం ఏంటి? **సీఎం సమాధానం :** జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశం. ఐటీలో పనిచేసే భార్యాభర్తలు ...నో కిడ్స్ ...ఓన్లీ ఎంజాయ్ అంటున్నారు. చైనాలో జనాభా తగ్గిపోతోంది. జపాన్ లోనూ అదే పరిస్థితి. యూరప్ లోనూ తగ్గుతున్నారు. అక్కడ వృద్ధులు ఎక్కువయ్యారు. వారి సంపాదన అనుభవించేందుకు కనీసం వారసులు కూడా లేరు. మన దేశంలో ప్రస్తుతానికి జనాభా బాగానే ఉన్నప్పటికీ 20 ఏళ్ల తర్వాత ఇంకా తగ్గుతుంది. నార్త్ లో జనాభా బాగుంది. మన సౌత్ లో ఒక్కరినే కని సరిపెడుతున్నారు. ఒక్కరినే కనమని ఒకప్పుడు నేను పిలుపునిచ్చాను. కానీ నేడు ఇద్దరు, ముగ్గురిని కనమంటున్నాను. దేశ, సమాజ మనుగడ కోసమే ఇలా చెప్తున్నాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉంటే పోటీకి అనర్హులు అని చట్టం తేవాలి. అందుకే తల్లికి వందనం తెచ్చాం. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు ఇస్తాము. ఇప్పటివరకూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉండేవి. ఇకపై ఐదారుమందిని కన్నా కూడా ఆరునెలలు ప్రసూతి సెలవులు, ఇతర ప్రయోజనాలు ఇస్తాము. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రదేశంగా తయారవుతుంది. ప్రతి ఏడాది తలసరి ఆదాయం కూడా పెరుగుతుంది. నేనేమీ ఆకాశంలో అరుంధతి నక్షత్రం చూపించడం లేదు. జరిగేపనులే చెప్తున్నాను. **పరిమళ సుహాసిని, నాగులుప్పలపాడు:** ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను ఎలా తయారు చేస్తారు. **సీఎం సమాధానం :** సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే. ఏ వ్యక్తీ పుట్టుకతోనే గొప్పవాడు కాలేదు. నేను చదువుకునే రోజుల్లో ఎమ్మెల్యేని కావాలనుకున్నాను. కష్టపడ్డాను. రెండేళ్లలో మంత్రినయ్యాను. ఎన్టీఆర్‌ని కలవడం నా జీవితంలో మలుపు. ఆయన కుమార్తెతో పెళ్లి జరిగింది. రతన్ టాటా అంచెలంచెలుగా ఎదిగి తన కంపెనీని ఏస్థాయికి తీసుకెళ్లారో మనం చూశాం. రెడ్డీస్ ల్యాబ్ అంజిరెడ్డి, అపోలో ప్రతాప్ రెడ్డి ఇలా ఎందరో స్ఫూర్తి ప్రదాతలు ఉన్నారు. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్ తెస్తున్నాం. ఏఐని ప్రోత్సహిస్తున్నాం. పెట్టుబడుల్లో మహిళలకు 45 శాతం రాయితీలిస్తాం. ఇంట్లో కూర్చునే డిగ్రీలు చేసే అవకాశం కల్పిస్తాం. పెళ్లి తర్వాత కూడా నాలుగైదు డిగ్రీలు చేసిన ఆడపిల్లలను చూశాను. వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాను. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే ప్రభుత్వ సేవలు పొందే వెసులుబాటు కల్పించాము. **ప్రశ్న, పూర్ణిమ ఒంగోలు :** టెక్నాలజీ గురించి మీరు చెబుతూ ఉంటారు. మహిళలు డబ్బు సంపాదించడంలో టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుంది **సీఎం సమాధానం :** ఒకప్పుడు నేను సెల్ ఫోన్ అంటే అందరూ నన్ను ఎగతాళి చేశారు. నేడు సెల్ ఫోన్ లేనివారు ఎక్కడా కనిపించరు. సెల్ ఫోన్ నిత్యావసర వస్తువయ్యింది. అయితే ఫోన్ ను సద్వినియోగం చేసుకోవాలి. యూట్యూబ్ లు చూస్తే చెడు అలవాట్లు వస్తాయి. నాలెడ్జ్ ఎకానమీలో టెక్నాలజీ భాగమైంది. ఒకప్పుడు వ్యవసాయంలో తెగుళ్లు వస్తే పురుగులమందు కొట్టేవాళ్లం. కానీ నేడు డ్రోన్ ద్వారా ఎక్కడ తెగులు ఉంటే అక్కడే మందు కొడుతున్నాం. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రంలో వరి, గోధుమలు పండించేవారు. ఎరువులు ఎక్కువ వేసి పండించడంతో అక్కడి ప్రజలు కేన్సర్ బారిన పడ్డారు. పంజాబ్ నుంచి కేన్సర్ రోగులతో ప్రతి రోజు ఒక రైలు ఢిల్లీకి వస్తుందంటే పరిస్థితి ఎంత ప్రమాదంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకే మనం తినే తిండిపై శ్రద్ధ పెట్టాలి. **యాంకర్ భార్గవి:** మీ సతీమణి భువనేశ్వరి గారు హెరిటేజ్ , ఎన్టీఆర్ ట్రస్ట్ వ్యవహారాలు చూస్తున్నారు. ఆవిడకు మీరు ఎన్ని మార్కులు వేస్తారు. **సీఎం సమాధానం :** భువనేశ్వరిని చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. హెరిటేజ్ ద్వారా ఎందరికో ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆవిడ దగ్గర సేవలు పొందే వారే మార్కులు వేస్తారు. **సుజాత, పెదారకట్ల గ్రామం:** నేను 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను. మా పశ్చిమ ప్రకాశంలో తాగు, సాగు నీటి కోసం ఎంతో కష్టపడుతున్నం. పశువులకు కూడా నీరు అందించలేకపోతున్నాం. వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుంది. **సీఎం సమాధానం :** వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశానని, జాతికి అంకితం చేశానని గత ముఖ్యమంత్రి చెప్పాడు కదమ్మా. 1996లో వెలిగొండ ప్రాజెక్టు కు ఫౌండేషన్ నేనే వేశా. వాళ్లలా డ్రామాల నీళ్లు కాదు... ప్రాజెక్టు పూర్తిచేసి అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతానికి నీరు అందిస్తాను. నీరు ఒక భద్రత. గోదావరిలో మిగులు జలాలు సముద్రంలోకి పోతున్నాయి. పోలవరంబనకచర్ల అనుసంధానంతో రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాను. గోదావరి నీరు వెలిగొండ ద్వారా మీకు ఇస్తాను. కృష్ణా నీరు కూడా అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాను. ప్రాజెక్టు కోసం భూములు పోగొట్టుకున్న వారినీ ఆదుకుంటాను. ప్రజలను మభ్య పెట్టడం, మోసం చేయడం కరెక్ట్ కాదు. అలగే... ఏది వాస్తవం, ఏది అవాస్తవమో ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి. **యశస్వి, ఎమ్ బీఏ స్టూడెంట్:** గతంలో టీవీల్లో బూతులు వినబడేవి. మీరు ముఖ్యమంత్రి అయ్యాక బూతులు, తిట్లు తగ్గాయి. మహిళల రక్షణకు మీరు ఎలాంటి భరోసా ఇస్తారు సార్ ? **సీఎం సమాధానం :** ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక బూతులు కంట్రోల్ చేశాము. టీవీల్లో, అసెంబ్లీల్లో, సోషల్ మీడియాలో బూతులు లేవు. ఎవరైనా బూతులు మాట్లాడితే చట్టపరంగా చర్యలు తప్పవు. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరిరోజు. ఆడబిడ్డల రక్షణ కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి యాప్ తీసుకొచ్చాం. మీరు ఒక్క మెసేజ్ ఇస్తే 7 నిమిషాల్లో పోలీసులు వచ్చేస్తారు. **సరళి, ఎంబీబీఎస్ స్టూడెంట్:** ముఖ్యమంత్రిగా మీకు ఎన్నో ఒత్తిళ్లు ఉంటాయి. కానీ మీ ముఖం ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటుంది. మీ ఆరోగ్య రహస్యం ఏంటి సార్ ? **సీఎం సమాధానం:** నేను నిద్రలేచినప్పటి నుంచి పడుకునే వరకూ పనిచేస్తాను. యువత కంటే ఎక్కవ దూరదృష్టితో ఆలోచిస్తాను. నేను చేసే పనులతో తెలుగుజాతి బాగుపడాలి అని తపిస్తాను. మంచి పేరు తెచ్చుకోవాలన్నది నా స్వార్థం. మన ఆలోచనలు సరిగా ఉంటే ఆరోగ్యం కూడా సరిగా ఉంటుంది. తప్పుడు ఆలోచనలు ఉంటే తప్పుడు పనులు చేస్తారు. దీని వల్ల టెన్షన్ వస్తుంది. నేను పడుకున్న రెండు నిమిషాల్లో నిద్రపోతాను. అలారం మోగేదాకా నిద్రలేవను. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 53 రోజులూ 70 దేశాల్లో తెలుగువారు శాంతియుతంగా నిరసన తెలిపారు. వారు చూపిన అభిమానాన్ని నా జీవితంలో మర్చిపోలేను. ఇక ఆరోగ్యం విషయానికి వస్తే నాలుకను కంట్రోల్ చేసుకోకపోతే రోజూ ఆస్పత్రికి వెళ్లాల్సిందే. మందులకు అలవాటైతే బాడీలో తేడాలు వస్తాయి. శరీరానికి కావాల్సింత మాత్రమే తినాలి. స్వీట్స్ తింటే బాగుంటుంది. కానీ షుగర్ వస్తుంది. మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుంది. మన తలసరి ఆదాయం రూ. 2 లక్షల 68 వేలు. దీన్ని 58 లక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. ప్రతి ఏడాది ప్రజల ఆదాయం 15 శాతం పెరిగితే అది సాధ్యమే. **రిషిత, బీఎస్సీ:** మార్కాపురంలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయండి. డిగ్రీ అయ్యాక పెద్ద చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడే పెడితే మా తల్లిదండ్రులకు కూడా ధైర్యంగా ఉంటుంది. అలాగే మార్కాపురాన్ని జిల్లా చేయండి. **సీఎం సమాధానం :** తల్లీ...నీకు ఓటు హక్కు లేకపోయినా డిమాండ్ చేస్తున్నావు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే మార్కాపురాన్ని జిల్లా చేస్తాను. పీజీ సెంటర్ కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాను. **శైలజ, మెప్మా సభ్యురాలు :** మాకు రూ. 8 వేలు జీతం వస్తుంది. 25 గ్రూపులకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాం. మాకు వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలి. పశ్చిమ ప్రకాశం జిల్లాను ఆదుకోవాలి. **సీఎం సమాధానం :** గత పాలకులు వెళ్తూ వెళ్తూ రూ. 10 లక్షల కోట్లు అప్పు అప్పగించి పోయారు. ఆ అప్పు, వడ్డీ రెండూకట్టాలి. వడ్డీ కట్టాలి. ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి. మీ అందరికీ న్యాయం చేస్తాను.

**హెల్త్ ప్రొవైడర్:** గత ప్రభుత్వంలో మాకు జీతాలు సరిగా వేయలేదు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మేము ఎంపికయ్యాము. మమ్మల్ని ఆదుకోండి సార్. **సీఎం సమాధానం :** నేను అందరి సమస్యలు పరిష్కరిస్తాను. కొంచెం టైమ్ పడుతుంది. యువత ఆలోచన చేయాలి. రాష్ట్రంపై అప్పుల భారం ఉంది. సంపద పెంచాలి. అవతలివాళ్లలా నేను అబద్ధాలు చెబుతూ బుకాయించడం లేదు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తాను. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన, సేవలు అందిస్తున్న మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు సన్మానించారు.



శనివారం మార్కాపురంలో జరిగిన సదస్సుకు అశేష సంఖ్యలో హాజరైన మహిళలు




శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో శక్తి యాప్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

## 'శక్తి' యాప్‌ను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**ఒంగోలు, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల భద్రతకై ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వారు రూపొందించిన "శక్తి" యాప్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. పలు అధునాతన భద్రతా ఫీచర్లను ఈ "శక్తి" యాప్‌కు జోడించడం జరిగింది. మహిళలకు ఆపద కాలంలో అత్యవసరం సహాయం అందించే "శక్తి" యాప్‌ఒన్ టచ్ ఎస్ఓఎస్ బటన్ వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుంది. Shake Trigger/Hand Gesture SoS- యాప్ ఓపెన్ చేయకుండానే SOS అలర్ట్ పంపించవచ్చు. లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లొకేషన్, 10 సెకన్ల ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కి పంపబడుతుంది తద్వారా పోలీసు అధికారుల తక్షణ స్పందకీ ఫ్యూచర్స్: ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు మరియు మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్, లాంటి ఎన్నో అధునాతన ఫీచర్స్ ను ఈ 'శక్తి' యాప్‌లో పొందుపరచడం జరిగింది.

# స్త్రీలకు పూర్తి భద్రత

>> కార్యక్రమాల మూలంగా మహిళలకి ఆర్థికపరమైన అంశాలపై అవగాహన మెరుగవుతోంది. అతివలు ఆర్థికంగా బలోపేతం అయితే కచ్చితంగా ప్రతి కుటుంబం తద్వారా సమాజం బహుముఖంగా సంపన్నం అవుతుంది. ఈ క్రమంలోనే వారి రక్షణ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకుంటుంది. సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాము. మహిళల రక్షణ, సంక్షేమం మా ప్రభుత్వ బాధ్యతని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి. అవకాశాలను అంచనా వేసుకుని, రాష్ట్ర పురోగతికి సమిష్టిగా పనిచేయాలి. రాష్ట్ర అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం. కార్యాచరణ, ఆవిష్కరణల ద్వారా ఏపీని ఎంట్రప్రెన్యూర్‌లకు కేంద్రంగా మార్చేందుకు కృషి చేసి రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు అందరం పనిచేద్దామన్నారు. ఆ దిశలో వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకుందన్నారు.మహిళలకు సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుం బిగించిందన్నారు.. దీనికి సంబంధించి బ్రోచర్‌ను విడుదల చేసిందన్నారు. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తృప్తి హోటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీకపప్రణాళిక సిద్ధం చేసింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు 2025- 26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును రూ.60లక్షలు ఖరీదుదో అందిస్తుంది. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభం అవుతుంది. ఈ సందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు. 4. 1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు వివరించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు.

## టెన్త్‌పరీక్షలకు ఆర్టీసీ బస్సుఫ్రీ

>> పరీక్షలు ఉదయం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ నెల21న ఇంగ్లిష్, 22న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్2, 24న మ్యాథమెటిక్స్, 26న ఫిజికల్ సైన్స్, 28న బయోలాజికల్ సైన్స్,29న ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 2,ఒకేషన్‌కోర్స్ (థియరీ), 31న సోషల్ స్టడీస్ పరీక్షలు జరుగుతాయి.

## రీపోస్టుమార్టం

>> డిజిపిని ఆదేశించింది. దీనితో డిజిపి హరీష్ కుమార్ గుప్తా వాచ్‌మెన్ రంగన్న మృతిపై సమగ్ర విచారణ, కేసును దర్యాప్తు చేయడానికి సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీం) ఏర్పాటు చేసి అత్యంత అనుమానాస్పద మృతిగా అనుమానిస్తూ ఆ కోణంలోను, ముద్దాయిల ప్రమేయం ఏమన్నా ఉందా అన్న కోణంలో ను, సైంటిఫిక్ యాంగిల్‌లోను దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల సమీపంలో స్మశానంలో వున్న సమాధి నుంచి రంగన్న మృతదేహాన్ని వెలికి తీసి పులివెందుల ఎమ్మార్వో మహమ్మద్ నజీర్, వీఆర్వోల ఆధ్వర్యంలో సిట్ బృందం అధికారులు అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఐఓ సీఐ ఉల్లసయ్య, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మంగళగిరి ఫోరెన్సిక్ నిపుణుల వైద్య బృందం డాక్టర్ మోనిక, డాక్టర్ దినేష్ ,తిరుపతి నుంచి ఎఫ్ఎస్ఎల్ టీం ముగ్గురు కడప నుంచి ముగ్గురు డాక్టర్లతో 8 మందితో కూడిన బృందం రంగన్న మృతదేహం నుంచి ఆర్గానిక్స్‌ను సేకరించి మృతదేహాన్ని పూడ్చివేశారు. సేకరించిన ఆర్గానిక్‌లను మంగళగిరిలోని ఫోరెన్సిక్‌ల్యాబ్‌కు తరలించారు. అత్యాధునిక పరికరాలతో నిపుణులైన వైద్యుల చేత సేకరించిన ఆర్గానిక్‌లకు పరీక్షచేసి సిట్ అధికారులకు నివేదిక ఇవ్వనున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐలు నరసింహులు,హాజీవల్లి, 4ఎస్సైలు, 10 స్పెషల్‌పార్టీ కానిస్టేబుల్‌లు భద్రత నిర్వహించారు.

### వారం - వర్జ్యం

తేది : 9-03-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల దశమి ఉ.7.46
పునర్వసు రా.11.54
వర్జ్యం ఉ.8.13-9.53
దు.సా.4.45-5.33
శుభసమయం :ఉ.6.00-7.00, సా.6.40-7.30
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం :** ఊహించని ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. బంధువులను కలుస్తారు.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. రుణ బాధలు తప్పవు.

**మిథునం:** అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైన పట్టుదలతో పూర్తి చేస్తారు. వాహనసౌఖ్యం.

**సింహం:** కీలక వ్యవహారాలలో నిదానం అవసరం. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**తుల :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రముగా వుంటుంది. శ్రమ తప్ప ఫలితం ఉండదు.

**కుంభం:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం :** కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 20 దాకా రిమాండ్

>> మూర్తికి పోసాని తెలిపారు. ఒకే విధమైన కేసులతో అన్ని ప్రాంతాలూ తిప్పుతున్నారని చెప్పారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నానని విన్నవించారు. గుండె జబ్బు, పక్షవాతం వంటి రుగ్మతలు ఉన్నాయని బెయిల్ ఇవ్వాలంటూ కోరారు. పోసానిపై అక్రమ కేసులు పెట్టినట్లు ఆయన తరుపు న్యాయవాదులు వాదించగా, ఆయనను బెయిల్‌పై వదిలిపెడితే సాక్షులను ప్రభావితం చేస్తారని ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయమూర్తి పోసానికి ఈనెల 20 వరకు రిమాండ్ విధించారు. దీంతో కర్నూలు జైలుకు ఆయన్ని తరలించనున్నారు.

# విశాఖలో డేటా సెంటర్

>> పడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అడ్వాంటేజ్‌గా పని చేస్తున్నారని తెలిపారు. టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో తెలుగును ప్రమోట్ చేస్తున్నామని.. స్థానిక భాష తెలుగు అని ఉద్ఘాటించారు. భాషను బలవంతంగా రుద్దుతారని తాను నమ్మమని చెప్పారు. వివిధ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఏపీలో రెడ్ బుక్ మెయింటెయిన్ చేస్తున్నామని అన్నారు. వైకాంగ్రెస్ పార్టీ పాలనలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తుందని తెలిపారు. ఎన్డీఏకు తాము భేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు. హెచ్ ఆర్డీ శాఖ కావాలని తాను ఎంచుకున్నానని, దానిలో బలమైన టీచర్స్ యూనియన్లు ఉన్నాయని గుర్తు చేశారు. తన భార్య తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదుప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో హైదరాబాద్‌లో 45000 మంది ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ ఇండియా గెలుస్తుందని మంత్రి నారా లోకేష్ ఆశాభవం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని అన్నారు.చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విద్యావ్యవస్థలో ఇటుక పేర్చుకుంటూ వస్తున్నట్లుగా సంస్కరణలు తీసుకొస్తున్నామని, 2025 జూన్ నాటికి ఇవన్నీ పూర్తవుతాయని వెల్లడించారు. విద్యావ్యవస్థకు కీలకమైన ఉపాధ్యాయులు అవసరమైన యాప్‌లు ఒత్తిడి, రాజకీయ జోక్యం కారణంగా పిల్లలకు సరిగా పాఠాలు చెప్పలేకపోతున్నారని ప్రభుత్వం భావిస్తోందన్నారు.వీటన్నింటికీ పరిష్కారాన్ని చూపుతూ సంస్కరణలు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. మాజీ సీఎం ఒకరోజు ఐబీ, మరో రోజు టోఫెల్, ఇంకోసారి సీబీఎస్ఈ అన్నారు. ఐబీ సిలబస్ పెట్టకుండానే ఆ సంస్థ నుంచి నివేదిక తెప్పించుకునేందుకు రూ.5 కోట్లు ఖర్చుచేశారు. కూటమిఅధికారంలోకి వచ్చిన తర్వాత సీబీఎస్ఈ సిలబస్‌లో మాక్ టెస్ట్ పెడితో 90% విద్యార్థులు ఫెయిలయ్యారు. అమ్మాయిలు ఫెయిలైతే వారి చదువు ఆగిపోతుందని భయపడి అమలును మూడేళ్లు వాయిదా వేశాం. అందరినీ సిద్ధం చేసి అమలుచేస్తాం.

# అవకాశాలను అందిపుచ్చుకోండి..

## ప్రపంచాన్ని మీ ముందు ఉంచుతా: సిఎం చంద్రబాబు

**మార్కాపురం మార్చి 8 ప్రభాతవార్త:** ఆడపడుచులు అవకాశాలను అందుకు పుచ్చుకుంటే ప్రపంచాన్ని తమ ముందు ఉంచుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు, శనివారం మార్కాపురం పట్టణంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు, మహిళా మణులు వారి శక్తిని నిరూపించేందుకు తెలుగుదేశం పార్టీ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని అన్నారు, మహిళల సాధికారత కోసం డ్వాక్రా సంఘాలను నాడు ఏర్పాటు చేశానని 25 సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన డ్వాక్రా వ్యవస్థ నేడు 35 వేల కోట్ల రూపాయలు రుణాలు తీసుకుంటుందని అన్నారు, పది రోజులలో ఐదు కోట్ల రూపాయలు టర్న్ అవర్ చేసిన ఘనత డ్వాక్రా సంఘాలదని ప్రశంసించారు, మహిళలు వంటింటి కుందేలు కాదని వరల్డ్ ను చుట్టేసి వస్తారని నిరూపిస్తున్నారన్నారు, ఆన్లైన్లో ప్రొడక్ట్స్ ను పెట్టి విక్రయించే స్థాయికి డ్వాక్రా సంఘాలు ఎదిగాయని అన్నారు, ఏడాది కాలంలో లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తానని అన్నారు, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 25 వ్యవస్థలను తీసుకువచ్చానని ఈ అవకాశాలను అందిపుచ్చుకుంటే ప్రతి మహిళ లక్షాధికారి అవుతుందన్నారు,, ఆడపడుచులపై రోజురోజుకు అఘాయిత్యాలు పెరుగుతున్నాయని వాటిని కట్టడి చేసేందుకు నారీశక్తి యాప్ ను నేడు తీసుకురావడం జరిగిందన్నారు, ఈ యాప్ ద్వారా కేవలం 5 నిమిషాలలోనే రక్షణ కల్పించడం జరుగుతుందని వివరించారు, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, దేశాన్ని బలమైన శక్తిగా మార్చేందుకు ప్రతి ఒక్కరు అధిక సంతానాన్ని కని బలమైన దేశంగా మార్చాలన్నారు, అధిక సంతానం కలిగిన ఉద్యోగ కుటుంబాలకు అన్ని రకాల రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు, వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం తొలితగా 1996లో మొక్క నాటింది శంకుస్థాపన చేసింది తానేనని పూర్తిచేసే బాధ్యత కూడా తనపై ఉందని అన్నారు, కొందరికి స్వార్థ పాలన కారణంగా ప్రాజెక్టు నిర్మాణం నిలిచిపోయిందని జగన్ ప్రభుత్వ తీరుపై విమర్శ చేశారు.

వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశ ప్రాంతా మైన మార్కాపురాన్నిజిల్లా కేంద్రంగా మారుస్తానని, విద్యాపరంగా ఆరోగ్యపరంగా అభివృద్ధి పరంగా మార్కాపురాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతానన్నారు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో కట్టుబడి ఉన్నానన్నారు, నా ఆలోచన నా ఆవేదన మహిళా సాధికారత పైనేనని, పేర్కొన్నారు, కట్టెల పొయ్యి నుండి విముక్తి కల్పించేందుకు దీపం పథకాన్ని తీసుకువచ్చానని ఆ తరువాత, దీపం 2 కింద సంవత్సరానికి మూడు సిలిండర్లను ఆడపడుచులకు ఉచితంగా అందిస్తున్నానన్నారు, మహిళలకు అన్ని రకాల ప్రోత్సాహం అందించేది ఒక్క తెలుగుదేశం పార్టీని తెలుగుదేశం పార్టీ హయాంలోని మహిళా కండక్టర్లు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అవసరమైతే ఆడపడుచులు ముందుకు వస్తే మహిళా డ్రైవర్లను కూడా ఏర్పాటు చేస్తానన్నారు, వర్క్ ఫ్రం హోం కింద చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, రాపిడో వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి మోటార్ బైకులు ఈ ఆటోలను మహిళలకు అందజేశామన్నారు,,, ఆడపడుచులపై జరుగుతున్న అఘాయిత్యాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు, ఎవరైనా ఆడపడుచులపై చెయ్యి వేయాలన్న, దురుసుగా వ్యవహరించాలన్న వెన్నులో వణుకు పుట్టేలా చట్టాలను తీసుకువచ్చామన్నారు, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ మహిళల భద్రతకే రూపొందించిన శక్తి యాప్ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు,

## అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం

### శ్రీకాకుళంలో కూడా ఎయిర్ పోర్ట్

### ఆర్‌ఎఫ్‌పి టెండర్లు పిలిచిన ఏపి ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**రాజంపేట అర్బన్, మార్చి8 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపింది. కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించిన నేపథ్యంలో శనివారం అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు అవసరమైన నివేదిక సిద్ధం చేసేందుకు ఆర్ ఎఫ్ పి టెండర్లను ఆహ్వానించింది. అలాగే కేంద్ర విమానాయన శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీకాకుళంలో కూడా ఏర్పాటు చేయాలని టెండర్లు పిలిచారు. ఈ రెండు టెండర్లను వేర్వేరుగా ఏపీ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పిలిచింది. టెండర్లలో టెక్నో ఫీజిబిలిటీ ప్రతిపాదనల నివేదిక సిద్ధం చేసేందుకు ఈనెల 21 చివరి గడువుగా పేర్కొన్నారు. ఈ మేరకు గ్లోబల్ సంస్థలు పాల్గొనేలా టెండర్లలో ఆహ్వానించారు.




# ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల గృహాలబ్ధిదారులకు అదనంగా ఆర్థిక సాయం

## - గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** పిఎంఎవై 1.0లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాలకు చెందిన గృహ లబ్ధిదారులకు అదనంగా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. రూ.లక్ష వరకు ఆర్థిక సాయం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. ౼స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా 2029 నాటికి రాష్ట్రంలో అందరికీ ఇంటి సదుపాయం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణంలో జరిగిన అవకతవకలు, నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ విచారణకు సర్కారు ఆదేశించిందని, రిపోర్టు రాగానే బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గృహ నిర్మాణ శాఖపై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ జూన్ నాటికి ఐదు లక్షల ఇళ్లు పూర్తి చేస్తామని, పిఎంఎవై 1.0లో టిడ్కో సహా మొత్తం 7.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు.. సగం పూర్తయిన ఇళ్లను పిఎంఎవై 2.0లో చేరుస్తాం. 2.0లో ఒక్కో ఇంటికి కేంద్రం లక్ష, రాష్ట్రం లక్షన్నర ఇస్తుంది.

ఉపాధి హామీ, ఎస్‌హెచ్‌జి రుణాలు అదనంగా అందుతాయి. ఇప్పటికే పూర్తయిన ఇళ్లకు బిల్లులు చెల్లించాలి. బడ్జెట్ నియంత్రణల వలన ఇవ్వలేకపోయాం.

త్వరలోనే చెల్లిస్తాం. జర్నలిస్టులకు గృహ వసతి అంశం సిఎం దృష్టిలో ఉంది. అల్పాదాయ వర్గాలకు మల్లే ఎంఐజి, ఎల్ఐజి, కేంద్ర పథకాలను లింక్ చేసే ఆలోచన చేస్తున్నాం అని తెలిపారు.



# మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం బాగుంటాయి - మాజీ సిఎం జగన్

## - అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జగన్

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ వైకాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం బాగుంటుందని తెలిపారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్న నానుడి ఉందని అన్నారు. ఆ నానుడిని నమ్ముతూ ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మన ప్రభుత్వ కాలంలో మహిళల అభ్యున్నతి, సాధికారతకు పెద్దపీట వేస్తూ పాలన చేశామని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించి, దాదాపు 32కు పైగా పథకాల ద్వారా వారికి భరోసా కల్పించామని, నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం కేటాయిస్తూ తొలిసారిగా చట్టం చేశామని వివరించారు. గిరిజన, దళిత మహిళలను డిప్యూటీ సీఎం, హోంమంత్రి లాంటి పెద్ద పదవులతో గౌరవించామని పేర్కొన్నారు. మహిళల భద్రత, రక్షణ కోసం దిశ వ్యవస్థను ప్రవేశపెట్టామని జగన్ పేర్కొన్నారు.

# వాల్తేరు రైల్వే డివిజన్‌లో నాలుగు సెలెక్షన్స్ రద్దు

**గుంతకల్లు రైల్వే,మార్చి 8,ప్రభాతవార్త** రైల్వే బోర్డు ఆదేశాల మేరకు తూర్పు తీర రైల్వే జోన్ వాల్తేరు డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న డిపార్ట్‌మెంటల్ పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియను రద్దు చేసినట్లు సంబంధిత రైల్వే వర్గాలు తెలిపాయి. వాల్తేరు రైల్వే డివిజన్‌లో లిమిటెడ్ డిపార్ట్‌మెంటల్ కాంపిటేటీవ్ ఎగ్జామినేషన్(ఎల్‌డిసిఇ) కోటాలో జూనియర్ క్లార్క్ కమ్ టైపిస్ట్ 16 2/3 పోస్టులకు,ఇంగ్లీష్ జూనియర్ స్టెనోగ్రాఫర్ 25శాతం, ఆఫీస్ సూపరింటెండెంట్ 20శాతం కోటాలతో పాటు 50శాతం స్టాఫ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్(డిపిక్యూ) పోస్టులకు పదోన్నతులు నిర్వహించవలసి ఉంది. అయితే ఇటీవల కొన్ని రైల్వే జోన్‌లు,డివిజన్‌లలో రైల్వే డిపార్ట్‌మెంటల్ నియామకాలలో వెలుగులోకి వస్తున్న అక్రమాలను అరికట్టేందుకు రైల్వే బోర్డు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ నెల 4వ తేదీలోపు పెండింగ్‌లోని తుది నిర్ణయానికి నోచుకోని అనుమతించని గ్రూప్-సి లోపు ఎల్‌డిసిఇ/జిడిసిఇ కోటాల డిపార్ట్‌మెంట్ సెలెక్షన్స్ రద్దు చేస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో వాల్తేరు డివిజన్ ఈ మేరకు పై సెలెక్షన్స్‌లను రద్దు చేసింది. ఇదిలా ఉండగా కొన్ని రైల్వే డివిజన్‌లు, జోన్‌లు ఈ నెల 4కంటే ముందే పదోన్నతులు, నియామకాలకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసినట్లు తేదీలతో ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం.

# విజయవాడ మున్సిపల్ స్టేడియం ఆధునీకరణకు రూ27.48 కోట్ల నిధులు కేటాయించండి

## - యువజన క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



క్రీడా మంత్రి మంసుఖ్ మాండవీయని సత్కరిస్తున్న రాష్ట్ర రవాణా,స్పోర్ట్సు మినిష్టర్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్రీడా అభివృద్ధికి సహకారం అందించాలని కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడ శాఖ మంత్రి మంసుఖ్ మాండవీయని రాష్ట్ర రవాణా,స్పోర్ట్సు మినిష్టర్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. హైదరాబాద్ లోని కన్హా శాంతివనంలో ఏర్పాటు చేసిన చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సమావేశంలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి మాంసుఖ్ మండవీయా సారథ్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చింతన్ శివిర్ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరించడం జరిగిందన్నారు., ఇటీవల విశాఖలో దివ్యాంగుల స్పోర్ట్స్ సెంటర్ కోసం కేంద్ర ప్రభుత్వం 200 ఎకరాలు కేటాయించినందుకు కేంద్రమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రీడాకారులకు, క్రీడా రంగానికి కేంద్ర మంత్రివర్యులు మాంసుఖ్ మండవీయా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు.సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రీడలలో సుపరిపాలన, క్రీడల అభివృద్ధి క్రీడా మౌలిక సదుపాయాలు కార్పొరేట్‌లతో భాగస్వామ్యం వంటి అంశాలతో ముందుకు సాగుతుందని తెలిపారు ఖేలో ఇండియా పథకం ద్వారా పలు ప్రాజెక్టులకు క్రీడా మౌలిక సదుపాయాలు కల్పనకోసం నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరిన రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభ్యర్థించారు.రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి రూ.42.62 కోట్ల ప్రాజెక్టు సహకారం అందించాలని కేంద్ర మంత్రికి మంత్రి ప్రతిపాదన అందజేసారు. రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కోరారు.విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆధునీకరణకు 27.48 నిధులు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంసుఖ్ మాండవీయని మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి సత్కరించి,జ్ఞాపికను అందజేసారు.

# బిఎడ్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనలో ముగ్గురు అరెస్ట్

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బీఎడ్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వీళ్ల ఒడిశా చెందిన ఏజెంట్లని, ఆ రాష్ట్ర విద్యార్థులకు ఏపీలోని కాలేజీల్లో అడ్మిషన్లు ఇప్పిస్తుంటారని పోలీసులు తెలిపారు. అలాగే పాస్ చేయించేందుకు క్వశ్చన్ పేపర్లను లీక్ చేస్తుంటారని గుర్తించారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విచారణ తర్వాత మరిన్ని అంశాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు.నాగార్జున విశ్వవిద్యాలయంలో బిఎడ్ ప్రశ్నా పత్రం లీకయింది.ఈ అంశంపై విద్యాశాఖా మంత్రి నారా లోకేవ్ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ప్రకటించారు.ఆ పరీక్షను రద్దు చేస్తున్నామని తెలిపారు.ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ చేసారు.ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసారు.వీరు కాక ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు విశ్వవిద్యాలయంలో కొందరి సహకారంతో ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారంతో లింకులు కలిగివున్నట్లు సమాచారం.

# తిరుమల సమాచారం

## వేడుకుందామా.. వేడుకుందామా!

### సహస్రదీపాలంకారసేవలో శోభరాజు సంకీర్తన



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవానుడు శ్రీవేంకటేశ్వరస్వామిపై తన గాత్రంతో భక్తిసంకీర్తనలు ఆలపించి భక్తులను మైమరిపించే ప్రముఖగాయని శోభారాజు శనివారం సాయంత్రం తిరుమలలో సంకీర్తనలు ఆలపించారు. ప్రతినెలా రెండవశనివారం సాయంత్రం స్వామివారి సహస్ర దీపాలంకార సేవలో నాదనీరాజనం వేదికపై ఆమె పాల్గొని తన గాత్రంతో శ్రీవారిని మంత్రముగ్ధుల్ని చేస్తుంది. బ్రహ్మ కడిగిన పాదముతో ఆరంభమైన సంకీర్తనలు వేడుకుందామా కీర్తనలతో శోభారాజు బృందం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. అనంతరం టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలుతో సత్కరించారు.

## మొదటిఘాట్‌లో గజరాజులు!

### - వెదురు పొదల కోసమే వస్తున్నట్లు అటవీ అధికారుల సమాచారం

**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో ఏడోమైలు వద్ద గజరాజులు గుంపు బీభత్సం సృష్టించాయి. గత రెండురోజులుగా మొదటి ఘాట్‌లో ఏడోమైలు, ఏనుగుల ఆర్చి ప్రాంతాల్లో గజరాజులు గుంపుగా రోడ్డును దాటడం భక్తులను భయాందోళనకు గురిచేస్తోంది. భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్, అటవీఅధికారులు హెచ్చరిస్తున్నారు. వేసవిప్రారంభానికి ముందే శేషాచలం అడవిలో తిరుమల ఘాట్‌లో ఏనుగులగుంపు వెదురుపొదలపై దాడి చేస్తున్నాయి. ఒక్కసారిగా పదివరకు ఏనుగుల గుంపు అడవిలోంచి దారితప్పి నీటికోసం వెతుక్కుంటూ ఇటుగా వచ్చేస్తున్నట్లు అటవీ అధికారుల సమాచారం. శుక్రవారం రాత్రి కూడా ఏనుగుల గుంపు ఘాట్‌లో రోడ్డును దాటాయి. అప్పటికే భక్తులు భద్రత సిబ్బంది, అటవీసిబ్బందికి సమాచారాన్ని ఇవ్వడంతో పెద్దసంఖ్యలో సిబ్బంది చేరుకుని ఏనుగుల గుంపును అడవిలోకి వెళ్ళగొట్టారు. అడవిలోఏనుగుల పాదముద్రలు, అవి వేసిన పేడ ఆధారాలతో పదివరకు ఏనుగుల గుంపు ఇటుగా దారితప్పి వచ్చినట్లు కనుగొన్నారు. తిరుమల శేషాచలం అడవిలో ఏనుగులు సంచారం ఉంది. ప్రతి ఏడాది వేసవిలో నీటికోసం ఏనుగులు దారితప్పి సమీపంలోని శ్రీగంధంవనంలోకి, పార్వేటమండపం ప్రాంతంలోకి ., మొదటి ఘాట్‌లోకి వచ్చేస్తుంటాయి. గత ఏడాది ఏనుగులు ఏకంగా మొదటిఘాట్‌లో రోడ్డుదాటుతూ భక్తులను భయాందోళనకు గురిచేశాయి.

తాజాగా మళ్ళీ వేసవికాలం ఆరంభానికి ముందే తిరుమల అడవిలో ఏనుగుల గుంపు రావడంతో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, సాయంత్రం 6గంటల తరువాత ద్విచక్రవాహనాల్లో, వాహనాల్లో ఒంటరిగా వెళ్ళరాదని హెచ్చరించారు.

## తెప్పోత్సవాలకు పుష్కరిణి సిద్ధం!

### - నేటి నుండి మలయప్పకు ఉత్సవాలు



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలకు తెప్ప సర్వాంగ సుందరంగా తయారైంది. ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన స్వామివారి పుష్కరిణిలో ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాలకు టిటిడి సిద్ధమైంది. ఆదివారం సాయంత్రం నుండి 13వతేదీ వరకు ఐదురోజులపాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 9వతేదీ ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. నేడు రేపు రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, 11,12,13తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

# ఇది నవమోసాల కూటమి ప్రభుత్వం

## వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయం మహిళా దినోత్సవంలో మాజీ మంత్రి రోజా




అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి రోజా, వరుదు కల్యాణి

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల్లో నవమోసాలను పరిచయం చేసిందని మాజీ మంత్రి ఆర్కేరోజా,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆరోపించారు.శనివారం వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విమెన్స్ వింగ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మహిళా నేతలు భారీ కేక్ కోశారు. అనంతరం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణితో కలిసి మాజీ మంత్రి ఆర్కేరోజా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆకర్షణీయమైన హామీలతో మహిళలను నమ్మించి, అధికారంలోకి రాగానే పథకాల అమలులో వారికి మొండిచేయి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ పాలనలోనే మహిళలు నిజమైన సాధికారితను అందుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మహిళలు నరకాన్ని అనుభవిస్తున్నారు. ఈ రాష్ట్రంలో మహిళలు సంతోషంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను జరుపుకోలేని స్థితిలో ఉన్నారు. వైయస్ జగన్ పాలనలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మహిళలు నిలదొక్కుకునే విధంగా వ్యవహరించారు. ఒక అన్నగా, తమ్ముడిగా, తండ్రిగా అందరి గుండెల్లో గుడి కట్టుకున్నారు. గత అయిదేళ్ళు మహిళలను మహారాణులుగా చూసుకున్నారు. ప్రతి పథకాన్ని మహిళ పేరుమీద ఇచ్చి ఆ ఇంట్లో మహిళ గౌరవాన్ని పెంచడమే కాకుండా మగవారితో సమానమైన స్థానం కల్పించారు. ఇళ్ళ స్థలాలు, పక్కాగృహాలు, చేయూత, ఆసరా, అమ్మ ఒడి, సున్నా వడ్డీ, ఇలా అన్ని మహిళల పేరు మీద ఇచ్చారు. ఒక మహిళ బాగుంటే ఆ కుటుంబం బాగుంటుందనే నమ్మకంతో ఆయన ముందుకు వెళ్ళారు. నూరుశాతం మహిళలు కూడా దానిని సద్వినియోగం చేసుకున్నారు. రాజకీయంగా యాభైశాతం నామినేటెడ్ పోస్ట్ లు మహిళలకు కల్పించి, వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించారు. కూటమి పాలనలో భయం భయంగా బతుకుతున్నారు ఈ రోజు కూటమి పాలనలో మహిళలు భయం... భయంగా బతుకుతున్నారు. మహిళలపై వేధింపులకు పాల్పడుతున్నారు. మహిళా భద్రత కోసం జగన్ గారు దిశాయాప్, దిశా పోలీస్ స్టేషన్లు, మహిళా పోలీసులను తీసుకువచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరూ ఈ ప్రభుత్వం మహిళలకు మంచిని పంచేది కాదు...

ముంచే ప్రభుత్వం అని చెబుతున్నారు. ఇటీవల చంద్రబాబు ఒక సమావేశంలో నేరుగా, పరోక్షంగా గానూ వైయస్ఆర్ సీపీ వారికి ఏ పనీ చేయవద్దని చెప్పారు. కానీ కూటమ ప్రభుత్వానికి ఓట్లు వేసిన మహిళలకు కూడా వారు ఏ పనీ చేయడం లేదు. సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వం పచ్చ చానెల్స్ లో మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేసినట్లు ప్రచారం చేసుకుంటోంది.



# తిరుపతిలో పార్టీని బలోపేతం చేయండి

## - ఎంపి పురందేశ్వరి

**తిరుపతి,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలో బిజెపినాయకులు, కార్యకర్తలు నూతన ఉత్తేజంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. జిల్లాకు నూతన అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ నియామకం తరువాత మహిళ దినోత్సవాన తిరుపతికి వచ్చిన ఆమెకు బిజెపి జిల్లా పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, జగదీశ్వర్ నాయుడు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, ప్రభాకర్ నాయుడు, లోక, రాజశేఖర్‌రెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, శాంతారెడ్డి తదితరులు ఆమెకు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు.

# శ్రీసిటీ పరిశ్రమల్లో మహిళా ఉద్యోగులదే పైచేయి

**తడ, మార్చి 8 ప్రభాతవార్త** శ్రీసిటీ పారిశ్రామికవాడలో మహిళా కార్మికులదే పైచేయిగా ఉందని, అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళలు పారిశ్రామికరంగంలోను ఎంతో అభివృద్ధి చెందుతున్నారని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శ్రీసిటీ మరియు అక్కడి పరిశ్రమల ప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో పనిచేసే మహిళా శాస్త్రవేత్తలు పలువురు పాల్గొన్నారు. శ్రీసిటీ మహిళా ఉద్యోగులు, కొన్ని పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని 'యాక్షన్‌ను వేగవంతం చేయండి' అనే నినాదంతో జరుపుకుంటున్నారని, ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలన్న లక్ష్య సాధనకు ఈ నినాదం ప్రధాన ఉద్దేశంగా ఉంటుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వ్యూహాలు, వనరులు, కార్యకలాపాలను గుర్తించి వాటి అమలుకు మద్దతివ్వడంతో పాటు లక్ష్య సాధనకు సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. శ్రీసిటీ బిజినెస్ సెంటర్లో నిర్వహించిన ఈ వేడుకలను మమత సన్నారెడ్డి ప్రారంభించారు.

# వైద్య, ఆరోగ్య సేవల్లో మహిళలు ముందంజ : మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య,ఆరోగ్య సేవలందించడంలో మహిళలు ముందంజలో ఉన్నారని ఏపీ హెల్త్‌మినిష్టర్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో సాంప్రదాయ లింగ వివక్షను అధిగమించి సామాజిక,ఆర్థిక అభివృద్ధికి చోదక శక్తిగా ఎదుగుతున్న నారీశక్తికి నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు అనిపేర్కొన్నారు.నేటి మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగానూ, కొన్ని విషయాల్లో మెరుగ్గానూ ఉన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో ఆరోగ్య సేవల్ని అందించడంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వ రంగంలో వైద్య సేవల్ని అందించడంలో రాసి పరంగానూ, వాసి పరంగానూ మహిళలు కీలకపాత్ర వహిస్తు న్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో మహిళలు సింహభాగం బాధ్యతను వంచుకుంటున్నారు. వైద్య,ఆరోగ్య మంత్రిత్వ శాఖలోని 3 ప్రధాన విభాగాలకు నాయకత్వం వహించడంతో పాటు వారు సంఖ్యాపరంగా వైద్యులు మరియు డీఎంహెచ్ఓలు, డీసీహెచ్ఎస్‌లు వంటి జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిలలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు, పారామెడికల్, నర్సింగ్ సేవలు వంటి కొన్ని పదవుల్లో పురుషులతో సమానంగా గానీ , ఎక్కువగా గానీ ఉన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో దాదాపు 50,000 మంది మహిళా వైద్యులు, పారామెడికల్, నర్సింగ్ సిబ్బంది, డిఎంఓలు, తిఎంఓలు మరియు తిఎంఓతిలు భాగస్వాములుగా ఉన్నారు. కొన్ని దశాబ్దాల క్రితం వరకూ నెలకొని ఉన్న లింగ వివక్షతను అధిగమించి వైద్య విద్యార్థులు మరియు వైద్యుల నియామకంలో మహిళలు పురుషుల కంటే ఎక్కువగా చేరుతున్నారు. ఈ మార్పు సమాజంలో మారుతున్న మహిళల పాత్రకు అద్దం పడుతోంది, ఇది శుభసూచకం. జనాభాలో దాదాపు 50 శాతం ఉన్న మహిళల సాధికారత కోసం కేంద్రంలో మరియు ఆంధ్రప్రదేశ్‌లోని విదీతి ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. సమాజం యొక్క వేగవంతమైన అభివృద్ధి మరియు పరివర్తనకు వారి సాధికారత చాలా ముఖ్యమైనది కాబట్టి, మహిళలకు తగిన అవకాశం, వనరులలో వాటా అవసరం. ఈరోజు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా, నారీశక్తి యొక్క విశిష్టతను గుర్తించి, అభినందిద్దాం.. ఈ సందర్భాన్ని ఘనంగా జరుపుకుందామన్నారు.

# రైల్వే టిటిఐ నిజాయితీకి జాతీయ పురస్కారం

**గుంతకల్లు రైల్వే,మార్చి 8,ప్రభాతవార్త** విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ నిజా యితీ, నిబద్ధతలతో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు జాతీయ రైల్వే జాతీయ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్రంలోని తిరుపతిలో ట్రావెలింగ్ టిక్కెట్ ఇన్ స్పెక్టర్(టిటిఐ)గా పనిచేస్తున్న యం రజితకు జాతీయ స్థాయి అత్యున్నత పుర స్కారానికి ఎంపిక చేసింది. అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యూ ఢిల్లీ, చాణిక్యపురిలోని రైల్వే మ్యూజి యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో రైల్వే బోర్డు చైర్మన్, సిఇఒ సతీశ్‌కుమార్ రైల్వే మహిళా సంక్షేమ సంఘం జాతీయ (కేంద్ర) స్థాయి అధ్యక్షురాలు రజితకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రధానం చేశారు.

తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో ట్రావెలింగ్ టిక్కెట్ ఇన్ స్పెక్టర్(టిటిఐ)గా పనిచేస్తున్న రజిత గత ఏడాది డిసెంబరు 22న కాచిగూడ నుంచి చిత్తూరు వెళ్తున్న వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలులో నిజాయితీగా విధులు నిర్వహించారు.


**FORM NO. 14**
**[See Regulation 33(2)]**
**By Regd. A/D, Dasti failing which by Publication.**

**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500 001

**DEMAND NOTICE**
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/456/2024 06-03-2025

**Bank of Baroda (Erstwhile Vijaya Bank)**
**Versus**
**M/S Dattatraya Seeds And Others**
To
**(CD 2) Mr Mandla Venkatrami Reddy, Partner, M/S Dattatraya Seeds, S/o Sri Mandla Hussain Reddy,** H.No.28-794, A3, Ngo Colony, Nandyala Town And Mandal, Kurnool, Andhra Pradesh
**(CD 3) Mrs Wudaru Tulasamma Partner M/S Dattatraya Seeds, W/o Sri Ramalingeswar,** Abdullapuram Village, Velugodu Mandal, Kurnool, Andhra Pradesh

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in OA/428/2020 an amount of Rs.1,06,05,651.34 (Rupees One Crore Six Lakh Five Thousand Six Hundred Fifty One And Paise Thirty Four Only) along with pendentellite and future interest @ 12.00 % Simple Interest Yearly w.e.f. 19-11-2020 till realization and costs of Rs.1,70,000 (Rupees One Lakh Seventy Thousands Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **27-03-2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
**Given under my hand and the seal of the Tribunal, on this date: 06-03-2025**
**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**

# జలవివాదంలో ఓటు బ్యాంకు 'రాజకీయం'!

నీటిని ఎక్కడికక్కడ ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచితే నది జలాల వాడకం తగ్గిపోతుంది. దేశవ్యాప్తంగా పెద్దప్రాజెక్టులు కట్టాలి. ఎన్నికల వ్యయాలు కోసం నిధులు పోగుచేసుకోవాలనే రాజకీయ నాయకుల ఆ కాంక్షతో జలవివాదాలు పెరుగుతున్నాయి. దేశంలో బనకచర్ల ప్రాజెక్టుతో పాటు మరో ఏడువివాదస్పద అంతరాష్ట్ర ప్రాజెక్టులు ఉన్నాయి. కావేరినదిపై తమిళనాడులో హొగెనక్కల్, పెరియార్ నదిపై కేరళలో ముళ్ళపెరియార్, పోలార్‌నదిపై తమిళనాడులో పోలార్‌ప్రాజెక్టు, వంశధారపై ఆంధ్రప్రదేశ్‌లో వంశధారప్రాజెక్టు, గోదావరిపై మహారాష్ట్రలో బాబ్లీప్రాజెక్టు, తుంగభద్రపై కర్ణాటకలో తుంగభద్రప్రాజెక్టు, కృష్ణా నదిపై కర్ణాటకలో ఆలమట్టి వంటివి విదాస్పదమైన ప్రాజెక్టులున్నాయి. 1969లో మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒడిశా, మధ్యప్రదేశ్‌ల మధ్య జలవివాదం పరిష్కారం కోసం గోదావరి నదిజలాల వివాదట్రిబ్యునల్ బచావత్ చైర్మన్‌గా ఏర్పాటుచేశారు. 1969 లోనే మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా కృష్ణా జలవివాదల పరిష్కారం కోసం 'కృష్ణా ట్రిబ్యునల్ బచావత్ అధ్యక్షతన వేశారు. 1969లో రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర మధ్య నీటివివాదం కోసం నర్మదా జలాల వివాదాలట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. 1986లో రావి, బియాస్ జలవివాదల ట్రిబ్యునల్ ఏర్పాటుచేశారు. రాజస్థాన్, హరియాణా, పంజాబ్ మధ్యనీటి వివాదంపరిష్కారం చేయడానికి వేశారు. 1990 లో కావేరి జలవివాదల ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. 2004లో బ్రిజేష్‌కుమార్ చైర్మన్‌గా కెడబ్ల్యు డిటి-2 వేశారు. ఇందులో కొత్తగా తెలంగాణ రాష్ట్రం చేర్చినారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఉంది. తాజాగా తెలంగాణ రాష్ట్రం ఎపి రీ ఆర్గనైజషన్ చట్టం సెక్షన్ 89 ప్రకారం కాకుండా నదిజలాల చట్టం 1956 సెక్షన్3 ప్రకారం నీటి వాటాలు తేల్చాలని ఒత్తిడి చేస్తుండటంతో సాగదీత మొదలైంది.

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

'బీళ్లు నింపే నీళ్ళున్న సముద్రన పడిపోయే శాపం తన కెందనని- బరువై దయకరువై తను వెలియై ఇక బలియై -ఉప్పు సాగరాలలోకి వెళ్లలేక వెక్కివెక్కి పడుతున్నది ఆ అలల అలజడి ఆ తడి ఆరని కంటితడి కనపడలేదా వినపడలేదా' సుద్దాల అశోక్ తేజ నదిలో పరకాయ ప్రవేశించి వేసినప్రశ్నను, ప్రజలు అందిపుచ్చుకొని జలవివాదాలు పరిష్కరించే ట్రిబ్యునల్స్‌కు, కేంద్రప్రభుత్వానికి ప్రశ్నవేసి నిలదీయాలి. నైరుతి రుతుపవనాలు తగ్గినప్పుడల్లా దేశంలో జలవివాదాలు రాష్ట్రాల మధ్య తలెత్తుతోన్నది. భారతదేశంలోని నదుల్లో 85శాతం అంతరాష్ట్ర విభాగానికి చెందిన నదులు ఉన్నాయి. ఆ నదీజలాల పంపకంపై అనేక వివాదాలు తలెత్తుతున్నాయి. రాజకీయనాయకులు వాటిని ఓటు బ్యాంకు రాజకీయాలుగా మలుచుకొని లబ్ధిపొందుతున్నారు. జలవివాదాల ట్రిబ్యునళ్ల విచారణలు సుదీర్ఘకాలం సాగుతుండటంతో వివాదాల పరిష్కారం తీవ్ర జాప్యం జరుగుతోంది. అంతరాష్ట్ర నదిజలాల సమస్యలు మనదేశ సమాఖ్య విధానానికి ప్రతిబంధకంగా మారుతోన్నది. దక్షిణ భారతదేశంలో గోదావరి, కృష్ణా, కావేరినదులు నిత్యం వివాదాలకు కేంద్రబిందువులు మారినాయి. ఉత్తరాదిన రావి బియాస్, నర్మదా వివాదాలపై ట్రిబ్యునల్ దృష్టి సారించాయి. తమిళనాడు, కర్ణాటక మధ్య కావేరీ వివాదం తరుచుగా తలెత్తుతుంది. కావేరి జలవివాదం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల మధ్య కావేరినది నీటి వనరుల పంపిణీపై చాలా కాలంగా కొనసాగుతున్న వివాదం. కావేరి నది దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల గుండా ప్రవహించే ఒక ప్రధాన నది. ఇది ఈరాష్ట్రాల ప్రజలకు జీవనాడి, తాగునీరు, సాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి నీటిని అందిస్తుంది. 2023లో కావేరి జలవివాదం తలెత్తడంతో తమిళనాడు సుప్రీంకోర్టును ఆశ్రయించి, తమ పంటలకు మద్దతుగా ప్రతి రోజూ సెకనుకు 24,000 క్యూసెక్కుల కావేరీ నీటిని విడుదల చేయాలని కర్ణాటకను కోరింది. దీనికి ప్రతిస్పందనగా, కోర్టు కర్ణాటకను 15 రోజుల పాటు తమిళనాడుకు 10,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఆదేశించింది. ఆ రెండు రాష్ట్రాలు ఎవరికి వారు కావేరి నది నీటిలో ఎక్కువవాటాను డిమాండ్ చేస్తున్నాయి. ఈ వివాదం దశాబ్దాలుగా కొనసాగుతోంది. తరచుగా నిరసనలు, హింసకు దారి తీసింది. ఈ వివాదంపై లోతైన అధ్యయనం ఎక్కడ ఉంది. కృష్ణానది జలాల ట్రిబ్యునల్ తీర్పుప్రకారం కర్ణాటక ప్రభుత్వం లాల్ బహదూర్ శాస్త్రీ ఆలమట్టి డ్యామ్ ఎత్తును 519 మీటర్ల నుంచి 524.26 మీటర్లకు పెంచి ఎగువ కృష్ణా-3లో ఎక్కువ నీటిని వినియోగించుకోవాలనే ప్రతిపాదన ఉమ్మడిఆంధ్రప్రదేశ్ పాలకులు తీవ్రంగా వ్యతిరేకించారు. కృష్ణానది జలాల పంపిణీ కోసం బచావత్ ట్రిబ్యునల్ కాలపరిమితి ముగియడంతో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటక, మహారాష్ట్ర, ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్‌లకు నీటిని పంపిణీచేస్తూ అవార్డు ప్రకటించింది. గోదావరి జలాల వివాదం పరిష్కారం కోసం 1962లో కేంద్రంకు అభ్యర్థనలు వెళ్లాయి. దేశంలోనే తొలి అంతరాష్ట్ర జలవివాదాల ట్రిబ్యునల్‌ను 1969లో ఆర్‌ఎస్‌బచావత్ అధ్యక్షతన కృష్ణాజలాల వివాదాల పరిష్కారంకు ఏర్పాటుచేశారు. కర్ణాటక, మహారాష్ట్రా, ఆంధ్రప్రదేశ్ దీని పరిధిలోని రాష్ట్రాలు ఉన్నాయి. 1973లో బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకటించారు. కావేరి జల వివాదంలో 1990లో ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తే2007లో తుదితీర్పు వచ్చింది. గోదావరి నదికి సంబంధించిన అంతర్‌రాష్ట్ర జల వివాదాల తీర్పు కోసం జస్టిస్ బచావత్ నేతృత్వంలోని గోదావరి జలవివాదాల ట్రిబ్యునల్‌ను ప్రభుత్వం ఏప్రిల్ 1969లో ఏర్పాటుచేసింది. తీర్పు ప్రక్రియలు కొనసాగుతున్నపుడే మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, కర్ణాటక మధ్య 1975 సంవత్సరంలో అనేక అంతర్‌రాష్ట్ర ఒప్పందాలు కుదిరాయి. తదనంతరం, 1978-79 సంవత్సరంలో నీటిపారుదల ప్రాజెక్టుల సంఖ్యకు సంబంధించి పార్టీ రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక త్రైపాక్షిక ఒప్పందాలు కూడా జరిగాయి. ట్రిబ్యునల్ ఈ ఒప్పందాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంది. గోదావరి పరివాహక రాష్ట్రాల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని వాటిని తుది అవార్డులో చేర్చింది. మహారాష్ట్ర పైథాన్‌వరకు గోదావరిలో ప్రవాహాన్ని ఉపయోగించుకోవచ్చు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పైథాన్ దిగువన ఉన్న గోదావరి ప్రవాహాలను ఉపయోగించుకోవచ్చు. అదేవిధంగా, ద్వైపాక్షిక ఒప్పందాలు గోదావరి ఉపనదుల నీటిని పంచుకోవడానికి కూడా అనుమతిస్తాయి. ఈ ఒప్పందం ఇంచంపల్లి, పోలవరం వంటి అంతరాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతి ఇచ్చేవిధంగా ట్రిబ్యునల్ 1980జూలైలో తనఅవార్డును ఇచ్చింది. పోలవరం ప్రాజెక్టు ఒప్పందం ప్రకారం పోలవరం ప్రాజెక్టు నుండి 80 టిఎంసి గోదావరి నీటిని విజయవాడ ఆనకట్ట ఎగువన ఉన్న కృష్ణానదికి మళ్లించవచ్చు. ఈ విధంగా కృష్ణాలో మళ్లించబడే నీటిని ఈక్రింది విధంగా పంచుకుంటారు. ఆంధ్రప్రదేశ్ 45 టిఎంసి కర్ణాటక, మహా రాష్ట్ర 35 టిఎంసి ఇంచంపల్లి బహుళార్ధ సాధక ప్రాజెక్టు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల ఉమ్మడి వెంచర్‌గా ఉంటుంది. ఇది త్రైపాక్షిక అంతర్ రాష్ట్ర నియంత్రణ బోర్డు ఆదేశాల ప్రకారం అమలు చేయబడటంతో పాటు నిర్వహించబడుతుందని గోదావరి నదిపై ట్రిబ్యునల్ దిశ నిర్దేశించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సిడబ్లుసికి ఏ మాత్రం తెలుపకుండానే మహారాష్ట్ర గైక్వార్డ్ ప్రాజెక్టు నుంచి బాబ్లీ వరకు లెక్కకు మిక్కిలి ప్రాజెక్టులు గోదావరిపై నిర్మించి సుమారు 300 టిఎంసిల నీరును చెరబట్టడంతో వివాదం చెలరేగింది. ఎస్సారెస్పి శిఖంలోనే బాబ్లీ ప్రాజెక్టును నిర్మించడంతో ఉమ్మడి ఎపికి మహారాష్ట్రకు మధ్యయుద్ధమే నడిచింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుఅనంతరం మహారాష్ట్రతో సయోధ్య కోసం తెలంగాణ యత్నించినా తుమ్మడిహట్టివద్ద ఎత్తు తగ్గించుకొని ప్రాణహితపై రిజర్వాయర్ నిర్మించుకోవాలని మహారాష్ట్ర షరత్తు విధించింది. ఓటు బ్యాంకు రాజకీయాలకు నదీజలాల వివాదాలు వేదికలుగా మారుతున్నాయి. నీటి వివాదాలు పరిష్కారంకు పటిష్టమైన పారదర్శకమైన విధానంతో పాటు సమాఖ్య స్ఫూర్తితో విశాల ధృక్పథంతో ముందుకు పోవాలి. కర్ణాటకలో కేంద్రంలో ఒకే పార్టీ పాలన ఉన్నప్పుడు తమిళనాడు ఇబ్బందిపెట్టేలా చర్యలు తీసుకోవడం. ఒకవేళ కర్ణాటకలో ఒక పార్టీ, కేంద్రంలో ఒక పార్టీ ఉన్నప్పుడు అదే కావేరి వివాదంను మరోకోణంలో చూడటం మానకోవాల్సిన అవసరం ఉంది. ట్రిబ్యునల్ తీర్పులలో పారదర్శకత పెంచాల్సిన అవసరంఉంది. రాష్ట్రాలు అన్యాయం జరిగిందని ఆర్టికల్ 136, ఆర్టికల్32, ఆర్టికల్21 అనుసరించి చీటికిమాటికి సుప్రీంకోర్టునుఆశ్రయిస్తున్నారు. నీళ్లకు రాజ కీయాలకు బంధం పెరుగుతుండటంతో భారత దేశంలో రాష్ట్రాలమధ్య యుద్ధ వాతావరణం నెలకొంటున్నది. ఐక్యరాజ్య సమితి మాజీ సెక్రటరీజనరల్ బ్రైత్రోస్ ఘలి చేసిన హెచ్చరికలు మన పాలకులు పరిగణలోకి తీసుకొని అంతరాష్ట్ర నదీజాలల పరిష్కారంకు ఒకే శాశ్వత ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సిఉంది. వివాదాలను తగ్గించాల్సిన అవసరం ఉంది. కేంద్రం ఒక్కటి కూడా ఈ వివాదాన్ని పరిష్కరించలేదు. ట్రిబ్యునల్, కేంద్ర ప్రభుత్వం నదిజలాలవరదలను ఖచ్చితంగా అంచనావేసి ప్రాంతీయంగా ఉండే అవసరాలనుతీర్చడానికి పెద్దమనస్సుతో వ్యవహరించాలి. నదీజలాల సమస్య పెరిగిపెరిగి జాతీయసమస్యగా మారే అవకాశం ఉంది. కృష్ణానది నుంచి సముద్రంలో వృధాగా కలిసేనీటిని బనకచర్లద్వారా కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమకు తరలిస్తామని చంద్రబాబు 200టిఎంసి ప్రాజెక్టును ప్రతిపాదిం చడంతో తెలంగాణ వ్యతిరేకించింది. అంతరాష్ట్ర నదిపై ఒక రాష్ట్రం ప్రాజెక్టు నిర్మించి, అభివృద్ధి చేయడంవల్లే నది పరివా హాకంలో ఉన్న ఇతర రాష్ట్రాలు తమ ప్రయోజనాలకు భంగం కలుగుతుందనే భావనతో వివాదంకు ఆజ్యం పోస్తున్నాయి. కేంద్రం కూడా నదీ జలాల చట్టం 1956ద్వారా పరిష్కారం కోసం చొరవచూపడం లేదు. అంతరాష్ట్ర నదిజలాల చట్టం 2019అనేక సవరణలలో అదే సంవత్సరం జులై 25 చట్టసభల్లో పెట్టినది నది వివాదాల పరిష్కారంకు దోహదం చేసేలా ఉన్నప్పటికి ఆయా రాష్ట్రా మధ్య ఒప్పందాలు, పరిష్కారాలను చేయడానికి సవరణలు ఇంకా ఇందులో చేయాల్సినవి ఉన్నవి. •

ఉత్తరప్రదేశ్

# 'మాయా' వైరాగ్యం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఒకప్పుడు దేశ రాజకీయాలలో ఓ వెలుగు వెలిగిన బిఎస్‌పి అధినేత్రి మాయావతి రానురాను మరింత చీకటివైపు పయనిస్తున్నారా? ఆమె ఇటీవల తీసుకొన్న కొన్ని నిర్ణయాలు, చేసిన ప్రకటనలు అదే సందేహాన్ని కలిగిస్తున్నాయి. రాజకీయ పవనాలు దిశ మార్చుకొని సాగుతుండగా, ఆమె ఆవాలు వైపు పయనించలేకపోతున్నారో! లేక పయనించడానికి సుముఖంగా లేరో చెప్పలేం కానీ ఆమె పూర్తిగా వెనుకబడిపోయారని మాత్రం చెప్పగలం. ముఖ్యంగా 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత మోడీ ప్రభంజనం మొదలైన తర్వాత దేశంలోని చాలామంది 'నం-1' రాజకీయ నేతల భవిష్యత్తు కూడా మారిపోయింది. కొంత మంది పూర్తిగా వెనక్కి వాలగా, కొందరు పడుతూ, లేస్తూ ఏదో ఒక అధికారం పట్టుకొని వేలాడుతున్నారు. మొదటి వర్గంలో మాయావతి ముఖ్యురాలైతే, రెండోవర్గంలో ప్రధానంగా నితీశ్ కుమార్‌ను చెప్పుకోవచ్చు. ఎట్టి పరిస్థితులలోనూ రాజీపడకుండా, నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలివ్వకుండా నడుస్తున్నందువల్లనే మాయావతి వెనుకబడ్డారనే అభిప్రాయంకూడా చాలామందిలో ఉంది. గతవారం ఆమె తీసుకొన్న కొన్ని నిర్ణయాలు కూడా ఆకోవకు చెందినవే. తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను అన్ని కీలక పదవులనుంచి తొలగించడమేకాక, మరుసటి రోజునే ఆయనను పార్టీ నుంచి కూడా బహిష్కరించారు. ఈ చర్య పార్టీలో ప్రకంపనలు పుట్టిస్తోంది. గతఆదివారం (2, మార్చి) లక్నోలో జరిగిన పార్టీజాతీయ స్థాయి సమావేశంలో ఆమె మరికొన్ని సంచలన నిర్ణయాలు కూడా తీసుకొన్నారు. తాను బతికి ఉన్నంత కాలం వారసునిగా ఇక ఎవరి పేరును ప్రకటించబోనని కూడా స్పష్టం చేశారు. తన సోదరుడు ఆనంద్ కుమార్, రామ్‌జీ గౌతమ్ ఇకపార్టీ జాతీయ సమన్వయకర్తలుగా ఉంటారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాల ఆరోపణపై ఆకాష్‌మామ అశోక్ సిద్ధార్థను గతనెలలో ఇదేవిధంగా బిఎస్‌పి నుంచి బహిష్కరించారు. అప్పుడే అందరికి అనుమానం కలిగింది. ఇంకా ఏదో జరగబోతోందని, గతంలో తనకు అత్యంత విశ్వాసపాత్రునిగా ప్రకటించి, తనవారసుడు అతడే అని చెప్పి ఆకాష్ ఆనంద్‌కు చాలా పెద్దపీటవేసిన మాయావతి ఇప్పుడు హఠాత్తుగా అతడిని పీటపై నుంచి తోసేయడానికి కారణం ఏమై ఉంటుందనే ఆలోచనలో పార్టీకార్యకర్తలు సతమతమవుతున్నారు. 2023లో మాయావతి తనవారసుడిగా 30యేళ్ల ఆకాష్‌ను ప్రకటించారు. కొద్దికాలంలోనే అతడిపై అనేకానేక ఆరోపణలు రావడంతో ఆహోదానుంచి ఆకాష్‌ను తొలగించి గతసంవత్సరం తిరిగి నియమించారు. ఇప్పుడు మళ్లీ తొలగించడమేగాక పార్టీ నుండి కూడా బహిష్కరించారు. అయితే ఇక్కడే కథ కొత్తమలుపు తిరిగింది. మాయావతి తర్వాత ఆకాషే అధినాయకుడని ప్రచారం జరుగుతున్న సమయంలో అతడిని తొలగించి భవిష్యత్తులో తన వారసునిగా ఎవరినీ ప్రకటించబోనని మాయావతి అనడంలో పార్టీలోని మిగిలిన నేతలు, కార్యకర్తలు ఇప్పుడు అయోమయంలో పడ్డారు.



మాయావతి

ఇండియాకు కాబోయే 'దళిత పిఎం'గా ఆమె విషయంలో గతంలో బాగాప్రచారం జరిగింది. దేశంలో మహిళలు ముఖ్యమంత్రులై, ప్రధాని పీఠంవైపు పరుగులు పెట్టిన వారిలో ఆమె కూడా ఒకరు. మరో ఇద్దరు జయలలిత, మమతాబెనర్జీ. ఈ ముగ్గురికి ఏదోవిధంగా పిఎం కావాలనే కాంక్ష బలంగాఉండేది. (మమతకు ఇప్పటికీ ఉంది) మాయావతి చాలా దగ్గరగా వెళ్లారు. కానీ పీఠాన్ని చేరలేకపోయారు. జయలలిత జాతీయస్థాయికి ఎదగడానికి ఎనలేనికృషి చేసినా ముఖ్యమంత్రిగానే తనువు చాలించారు. మోడీ పవనాలు బలహీనపడితే ఎలాగైనా పిఎం పదవి అధిష్టించాలనే తపనతో మమతా బెనర్జీ కనిపిస్తున్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఆమె కదలికలన్నీ ఆ దిశలోనే సాగుతున్నాయి. 1984లో కాన్షీరాం బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి)ని స్థాపించిన తర్వాత దళితులు, ఇతర వెనుకబడిన తరగతులు, మైనార్టీలకు చేయి అందిస్తూపార్టీని ఉన్నతస్థితికి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యులు రాజకీయ వారసత్వంలో ఉన్నత స్థాయికి చేరుకోవడాన్ని వ్యతిరేకిస్తూ స్కూలు టీచర్‌గా ఉన్న మాయావతికి ఆ అరుదైన అవకాశంకల్పించారు. ఫైర్‌బ్రాండ్ నాయకురాలిగా రాజకీయాల్లో ప్రారంభంలోనే సంచలనం సృష్టించిన ఆమె నాలుగుసార్లు ముఖ్యమంత్రి పీఠం అధిష్టించారు. ఆమె అధికారంలో ఉన్నకాలం కూడా ఓ సంచలనమే. ప్రశంసలు, విమర్శలు కూడా ఎక్కువేవచ్చాయి. అధికారంలో ఉన్నప్పుడే వారసుని ఎంచుకొని బహిరంగంగానే ప్రకటించడమేగాక, తన ఆత్మకథలోకూడా అతడి గురించిచాలా సానుకూల అభిప్రాయాలు ప్రకటించారు. 2019 జూన్‌లో ఆకాష్‌ను బిఎస్‌పి జాతీయ సమన్వయ కర్తగా నియమించి తన తర్వాత అతడే 'ఉత్తరాధిపతి' అన్నట్లు ప్రకటనలు చేశారు. అయితే అప్పట్లోనే ఆకాష్‌కు వ్యతిరేకంగా కూడా పార్టీలో చాలామంది మాట్లాడారు. పార్టీలో ఎందరో సమర్థులైన నేతలు, కాన్షీరాం అనుచరులుండగా రాజకీయ ఓనమాలు పూర్తిగా ఎరుగని కుర్రాడికి వారసత్వబాధ్యతలు అప్పగించడమేమిటని బాహాటంగానే చాలామంది ప్రశ్నించారు. అయితే మాయావతి ఒకనిర్ణయం తీసుకొంటే అది మళ్లీ మారదు గనుక, ఎవరేమనుకున్నా అతడే తన వారసుడని చాలా సందర్భాలలో ఆమెనొక్కిచెప్పారు. అలాంటి వ్యక్తిని ఇప్పుడు హఠాత్తుగా తొలగించిపార్టీతో ఇక ఎలాంటి సంబంధం లేకుండా బహిష్కరించారు. దీనివెనుక ప్రధానకారణం ఇటీవలపార్టీ నిధులలో చాలా గోల్‌మాల్ జరగడమేనని చెప్పుకొంటున్నారు. అతడి బహిష్కరణ ప్రభావం యువ కేడర్‌పై ఎక్కువే పడవచ్చు. 2007లో 30.43 శాతంగా ఉన్న బిఎస్పీ ఓట్లశాతం2024లోక్‌సభ ఎన్నికల నాటికి 9.39శాతానికి పడిపోయిందంటే పార్టీ ఎంత త్వరగా ఉనికిని కోల్పోతున్నదో అర్థమవుతుంది. ఇంకా మాయావతి పోస్టర్లు వేసి విజయం సాధించే స్థితిలో బిఎస్పీ లేదు గనుక వారసుని ఎంపికవిషయంలో ఆమె సరైన నిర్ణయం తీసుకోవడం అవసరం. మాయావతి దగ్గరే బిఎస్పీ ఆగిపోకూడదు కదా! •

అమెరికా

# గవర్నర్ రేసులో కమల

**గన్ని మోహన్**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి రిపబ్లికన్ అభ్యర్థిగా గెలిచిన డొనాల్డ్‌ట్రంప్‌కు అడుగడుగునా గట్టి పోటీ ఇచ్చిన మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కొంతకాలం మౌనంగానే ఉండిపోయారు. ఇప్పుడు మళ్లీక్రియాశీలక రాజకీయాల్లోకి రావాలన్న నిర్ణయానికి వచ్చినట్లు ఇటీవలి కాలంలో ఆమె పాల్గొంటున్న కార్యక్రమాలు ఇందుకు ఊతంఇస్తున్నాయి. డెమొక్రాట్ల తరపున గెలిచి జోబైడెన్ హయాంలో అమెరికా ఉపాధ్యక్షురాలిగా పనిచేసిన కమలా హ్యారిస్ గత ఏడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో చివరివరకూ రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్‌నకు గట్టిపోటీ ఇచ్చిన సంగతి తెలిసిందే. చివరి నిమిషంలో ట్రంప్‌నకు మద్దతు పెరగడంతో కమలా ఓటమి ఖరారైంది. ఎన్నికల్లో ట్రంప్ 312ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకోగా కమలా హారిస్‌కు 226 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో ఓటమి చవిచూసిన తర్వాత ఆమె సుదీర్ఘంగా ఉన్న మౌనం వీడారు. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు కొంతమేర వ్యవధి పడుతుందని, అంతమాత్రాన గెలవలేమని భావించకూడదని చెపుతూ స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీపోటీకి రావాల్సిఉందేనన్న వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. ఎన్నికల్లో పరాజయం తర్వాత కూడా కమలాఅనేక కార్యక్రమాలకు హాజరయ్యారు. అవుతూవస్తున్నారు. తాజాగా తాను కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధంఅవుతున్నట్లు సూచనప్రాయంగా ప్రకటించారు. ఈవేసవిలోనే తాను ఈరేసులోకి రావడంపై తుదినిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుతం కాలిఫోర్నియా గవర్నర్‌గా గావిన్‌న్యూసమ్ కొనసాగుతున్నారు. కమలా హారిస్ కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేయాలనుకోవడానికి ప్రధాన కారణం కూడా లేకపోలేదు. దశాబ్దాలుగా ఈరాష్ట్ర ప్రజలు ఓటర్లు డెమొక్రాట్లనే బలపరుస్తూ వస్తున్నారు. ఇదేరేసులోకి ఇప్పుడు కమలా హారిస్ వస్తే ఖచ్చితంగా విజయం ఆమెను వరిస్తుందన్న నమ్మకంతోనే ఆమె పోటీకి దిగుతున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో పరాజయం తర్వాత మళ్లీ 2028 ఎన్నికల్లో తాను పోటీచేయకూడదని కూడా నిర్ణయించుకున్న కమలా హారిస్ కాలిఫోర్నియా గవర్నర్‌రేసులో మాత్రం ముందున్నారు. తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవడంకోసం మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలనే హ్యారిస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2026 వరకూ ప్రస్తుత గవర్నర్ గావిన్ న్యూసమ్ పదవీకాలం ఉంది. అనంతరం ఎన్నికలకు రావాల్సి ఉంటుంది. ప్రస్తుత గవర్నర్ స్థానంభర్తీచేసేందుకు సరైన అభ్యర్థి అంటూ ఎవరూలేరు. అందువల్లనే కమలా హ్యారిస్ రంగంలోకి వచ్చినట్లుతెలుస్తోంది. దీనికి తోడు కాలిఫోర్నియాలో ఆమెకు మంచి పేరు ఉంది. ఎమర్సన్ కళాశాల పోలింగ్, ఇన్‌సైడ్ కాలిఫోర్నియా పొలిటిక్స్, ది హిల్ సంస్థలు గతనెల పది 11తేదీల్లో వెయ్యి మందికిపైగా కాలిఫోర్నియా ఓటర్లను సర్వేచేస్తే సుమారు పదిమందిలో ఆరుగురు కమలాకే మద్దతుపలికారు. ప్రైమరీఓటర్లు 57శాతం కమలా హ్యారిస్ పట్ల ఆసక్తిచూపించారు. మాజీ ప్రతినిధి కేటీ పోర్టర్ తొమ్మిదిశాతం మద్దతుసాధించారు. మాజీ కాలిఫోర్నియా రాష్ట్ర అసెంబ్లీస్పీకర్ ఆంటోనియా విల్లారారైగోసాకు, ప్రస్తుత లెఫ్టినెంట్ గవర్నర్ ఎలిని కౌనాలాకిస్‌లకు నాలుగుశాతం చొప్పున మాత్రమే మద్దతు లభించింది. 17శాతం మంది ఓటర్లు ఎటూ చెప్పలేకపోయారు. ఒకవేళకమలా హ్యారిస్ పోటీలోకి రాకుండా మాజీ సెనేటర్ పోర్టర్‌కు మద్దతు 21శాతం వరకూ ఉంటుంది. ఆ తర్వాత విల్లారైగోసాకు 9శాతం, కైనాలాకిస్‌కు ఐదుశాతం చొప్పున పెరుగుతుందని 45శాతం డెమొక్రటిక్ ప్రైమరీ ఓటర్లు మాత్రం ఎటూ నిర్ణయించలేకపోయినట్లు సర్వేలు వెల్లడించాయి. ఈ సర్వే ఫలితాలన్నింటినీ బేరీజు వేసుకున్న తర్వాతనే కమలా హ్యారిస్ ఇప్పుడుకాలిఫోర్నియా గవర్నర్ రేసులోకి వచ్చినట్లు అవగతం అవుతోంది. యుసి బర్కిలీ, లాస్ ఏంజెల్స్ టైమ్స్ గత ఏడాది అక్టోబరులో నిర్వహించిన సర్వేలను



కమలా హ్యారిస్

చూస్తే హ్యారిస్‌కు గణనీయంగా మద్దతు లభించింది. 72శాతం మంది డెమొక్రాటిక్ ఓటర్లు తాము కమలాహారిస్‌కే మద్దతిస్తామని చెప్పారు. 8 శాతం రిపబ్లికన్లు, 38శాతం ఓటర్లు మాత్రం ఏ పార్టీకి ప్రాధాన్యత నివ్వలేదు. కాపిటల్ వీక్లీ పోల్ సర్వే ఈఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన సర్వేను చూస్తే కాలిఫోర్నియా మొత్తంగా కమలా హ్యారిస్‌కే మద్దతునిచ్చారు. మొత్తం ఓటర్లలో 23శాతం ఆమెకే మద్దతిస్తే 21శాతం రిపబ్లికన్ బిజినెస్ మాన్ జాన్ కాక్స్‌కు మద్దతిచ్చారు. పోర్టర్‌కు 16శాతం, మాజీ రిపబ్లికన్ అభ్యర్థి లాన్‌హిచెన్ పదిశాతం మద్దతుసాధించారు. ఇప్పటివరకూ ఉన్న రాజకీయ పరిణామాలను చూస్తే సుమారు ఆరుగురు అభ్యర్థులు తాము గవర్నర్ రేసులో ఉన్నట్లు అధికారికంగానే ప్రకటించారు. వారిలో లాస్‌ఏంజెల్స్ మాజీ మేయర్ ఆంటోనియో వల్లారైగోసా, మాజీ స్పీకర్ టోని అట్కిన్స్, ప్రస్తుత ఎల్జీ ఎలెనీ కౌనాలాకిస్‌లు కమలాకు పోటీగా కనిపిస్తున్నారు. మాజీప్రభుత్వ కంట్రోలర్ బెట్టీయీ, కాలిఫోర్నియా పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ పర్యవేక్షకులు టోనీ థర్మాండ్‌లుకూడా పోటీ చేస్తామని చెపుతున్నారు. కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బోంటా ఇప్పటికే కమలా హ్యారిస్‌ను ఎండార్స్ చేస్తూ తాను పోటీలో ఉండనని ప్రకటించారు. ఆమెకే మద్దతిస్తానని ప్రతి అడుగులోనూ తాను ఆమెకే మద్దతిచ్చానన్నారు. అధ్యక్ష పదవికి మళ్లీ పోటీ చేయనని చెపుతున్న కమలా హారిస్ ఇప్పుడు కాలిఫోర్నియా గవర్నర్ పదవి పోటీకే ప్రాధాన్యత నిస్తున్నారు. ప్రస్తుత గవర్నర్ పదవీ కాలం 2026తో ముగుస్తుంది. న్యూసమ్ 2028 అధ్యక్ష ఎన్ని కలకు డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా రావచ్చన్న అంచనాలు కూడా ఉన్నా ఆయన వరకూ ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. మొత్తంగా చూస్తే అధ్యక్ష పదవికి ఎన్నికల్లో ఓటమి భారంతో కుంగిపోకుండా మళ్లీ ప్రజా జీవితంలోకి రావాలని ఈ మాజీ ఉపాధ్యక్షురాలు నిర్ణయించు కోవడాన్ని డెమొక్రాట్లు మొత్తంగా స్వాగతిస్తున్నారనే భావించాలి. •

# పెరిగిన విద్యార్థులు.. తగ్గిన యూనివర్సిటీలు

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా 2023లోనే భారత్ అవతరించడం, ప్రపంచ జనాభాలో ఆరవ వంతు భారతీయులే ఉండడం, భారతీయుల సగటు వయస్సు 28.4 ఏండ్లు ఉంటూ ముద్దుగా 'యువభారత్' అంటూ నోరారా పిలవడం చూస్తున్నాం. అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా అవతరిస్తూ ఉజ్వల భవిష్యత్తును కలిగిన దేశంగా నిలుస్తూ, (2011 గణాంకాల ప్రకారం) దేశంలో అక్షరాస్యత రేటు 74.04 శాతం, ప్రాథమిక పాఠశాల స్థూల నమోదు నిష్పత్తి దాదాపు (జిఈఆర్) 100 శాతంగా, ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (2021-22 ప్రకారం) 28.4 శాతం నమోదు కావడం చూస్తున్నాం. భారత ప్రభుత్వ లక్ష్యాల ప్రకారం 2035 నాటికి ఉన్నత విద్యలో జిఈఆర్ 50 శాతానికి చేర్చడానికి ప్రణాళికలు అమలు చేస్తున్నారు. 2021-22లో యూనివర్సిటీ విద్యలో 4.43 కోట్లుగా ఉన్న నమోదును 9 కోట్లకు పెంచడానికి ప్రస్తుతం ఉన్న యూనివర్సిటీల సంఖ్యను సైతం రెట్టింపు చేయవలసిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. భారతీయ యువతను నైపుణ్యం కలిగిన విద్యావంతులుగా మార్చడంలో భారత్ విజయం సాధిస్తే 2047 నాటికి మన దేశం "వికసిత్ భారత్" స్థాయికి ఎదుగుతుందనడంలో అతిశయోక్తి లేదు. 2022 గణాంకాల ప్రకారం ప్రస్తుతం భారత్‌లో 1,160 యూనివర్సిటీలు ఉన్నాయని, ఇందులో 52 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 808 రాష్ట్ర, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, 152 జాతీయ స్థాయి విద్యా సంస్థలు, 06 రాష్ట్ర స్థాయి సంస్థలు ఉన్నాయి. మన దేశంలో 418 ప్రభుత్వ యూనివర్సిటీలు, 390 ప్రైవేట్ యూనివర్సిటీలు, 80 ప్రైవేట్ డీమ్డ్ యూనివర్సిటీలు, 44ప్రభుత్వ డీమ్డ్ యూనివర్సిటీలు, 18 ఓపెన్ యూనివర్సిటీలు(ఇందులో ఒక్కటి మాత్రమే ప్రైవేట్) ఉన్నాయి. అంటే దాదాపు 470 ప్రైవేట్ యూనివర్సిటీలు ఉండగా, అన్నీ కలుపుకొని దాదాపు 530 ప్రభుత్వ (రాష్ట్ర/కేంద్ర) యూనివర్సిటీలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా విస్తరించిన 1,160 యూనివర్సిటీల్లో 680 పట్టణ ప్రాంతాల్లో, 480 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. మన దేశ జనాభాలో 66 శాతం గ్రామీణంలో ఉండగా 41శాతం మాత్రమే ఆ ప్రాంతాల్లో ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో 34 శాతం జనాభా ఉండగా 59 శాతం యూనివర్సిటీలు ఈ పట్టణాల్లో నెలకొల్పడం జరిగింది. భారత్‌లో ఉన్న 47,947 కళాశాలల్లో 60 శాతం గ్రామీణంలో, 40 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. అధిక యువత నివసించే గ్రామీణ ప్రాంతాల్లో యూనివర్సిటీ లు, కాలేజీలు పెరిగితే గ్రామీణ యువత కూడా ఉన్నత విద్యాభ్యాసం వైపు మొగ్గు చూపే అవకాశం ఉంటుందని గమనించాలి. అత్యధికంగా రాజస్థాన్‌లో 93, గుజరాత్ లో 91, యూపీలో 87 యూనివర్సిటీలు ఉండగా, అండమాన్ నికోబార్/లక్ష ద్వీప్ /దాద్రా నగర్ హవేలి/డయ్యూ డమన్‌లలో ఒక్క యూనివ ర్సిటీ కూడా లేకపోవడం విచారకరం. జనాభా ప్రాతిపదికన ఈశాన్య రాష్ట్రాల్లో తక్కువ జనాభా ఉన్నప్పటికీ ఎక్కువ ఉన్నత విద్యా సంస్థలు ఉండడం, యూపీ/బీహార్/ ఏపీ/ చత్తీస్‌ఘడ్‌లలో అధిక జనాభా ఉన్నప్ప టికీ దానికి తగినట్లుగా కాకుండా తక్కువ విద్యా సంస్థలు ఉండడం గమనార్హం. దేశవ్యాప్తంగా జిల్లాల వివరాలను గమనిస్తే అత్యధికంగా జైపూర్ జిల్లాలో 35, బెంగుళూరు లో 25, అహ్మదాబాదు జిల్లాలో 21 యూనివర్సిటీలు ఉన్నాయి. మన దేశంలోని 160 జిల్లాల్లో ఒక్క యూనివర్సిటీ మాత్రమే ఉండగా, దాదాపు 380 జిల్లాల్లో (ముఖ్యంగా యూపీ, ఎంపీ, ఈశాన్య రాష్ట్రాల్లో) ఒక్క యూనివర్సిటీ కూడా లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. నగరాల వారిగా కాలేజీల్లో బెంగుళూరు అర్బన్‌లో 1,118 కాలేజీలు, జైపూర్‌లో 740, పూనెలో 628 కాలేజీలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 29 జిల్లాల్లో ఒక్క కాలేజీ కూడా లేకపోవడం, 85 జిల్లాల్లో ఐదు కన్న తక్కువ కాలేజీలు ఉండడం గమనించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో 60 యూనివర్సిటీలు/కేంద్రీయ స్వయం ప్రతిపత్తి ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయి. అదే విధంగా తెలంగాణలో 28 యూనివర్సిటీలు /ఉన్నత విద్యా సంస్థలున్నాయి. హిమాలయన్, ఈశాన్య ప్రాంతాలకు చెందిన 14 యూటీ/రాష్ట్రాలకు చెందిన 169 జిల్లాల్లో యూనివర్సిటీలు, ఉన్నత విద్య బోధించే కళాశాలలు ఏర్పాటు చేయవలసిన అగత్యం ఏర్పడింది. ఈ ప్రాంతాల్లో 167 యూనివర్సిటీలు, 2,293 కాలేజీలు ఉన్నాయి. ఈ మారుమూల ప్రాంతాల్లో కెల్లా అత్యధికంగా డెహ్రాడూన్‌లో 19 యూనివర్సిటీలు, 132 కాలేజీలు ఉన్నాయి. ఇలాంటి మారుమూల ప్రాంతాలకు చెందిన 116 జిల్లాల్లో ఒక్క యూనివర్సిటీ కూడా లేకపోవడం, 23 జిల్లాల్లో ఒక్క కాలేజీ కూడా లేకపోవడం గమనార్హం. భారత ప్రభుత్వం గుర్తించిన ఆస్పిరేషనల్ జిల్లాలు లేదా ఆకాంక్ష కలిగిన 112 జిల్లాల్లో 74 జిల్లాల్లో యూనివర్సిటీలు లేకపోవడం, 43 జిల్లాల్లో ఒక్క యూనివర్సిటీ మాత్రమే ఉండడం గమనించారు. ఈ వర్గంలో కేవలం రాంచీలో మాత్రమే 18 యూనివర్సిటీలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 2015-16లో 755 యూనివర్సిటీలుండగా, 2022 నాటికి వాటి సంఖ్య 1,160కి పెరగడం జరిగింది. ప్రస్తుతం ఒక లక్ష (18-23 ఏండ్ల) యువతకు 0.8యూనివర్సిటీలు ఉండగా, 33 కళాశాలలు ఉన్నాయి. చండీఘర్‌లో ఒక లక్ష యువతకు 17 యూనివర్సిటీలు ఉండగా, యూపీ/బీహార్/ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఒకటి కన్న తక్కువగా నమోదు అయ్యాయి. లక్ష యువ జనాభాకు అరుణాచల్‌లో 1,692 కాలేజీలు ఉండగా, ఛత్తీస్‌ఘడ్/ ఏపీల్లో ఒక్క కాలేజీ మాత్రమే ఉన్నది. ఉన్నత విద్యలో జీఈఆర్ 28.4 శాతం ఉండగా, ఇందులో మహిళ లకు 28.5 శాతం, పురుషులకు 28.3 శాతంగా నమోదు అయ్యింది. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలు/యూటీల్లో జీఈఆర్ దేశ సగటు కన్న తక్కువగా ఉండగా, తమిళనాడులో అత్యధికంగా 47 శాతం ఉన్నది. మొత్తంగా 10 రాష్ట్రాల్లో జీఈఆర్ ఒకటి కన్న తక్కువగా నమోదు కావడం విచార కరం. ఇప్పటికీ ఒక్క యూనివర్సిటీ కూడా లేని మూడు యూటీల్లో యూనివర్సిటీలను నెలకొల్పడం లేదా ప్రస్తుత కళాశాలలకు స్వయం ప్రతిపత్తి కలిపించడం లేదా డీమ్డ్ యూనివర్సిటీలుగా మార్చడం జరగాలి. ఒక్క యూనివర్సి టీ కూడా లేని 380 జిల్లాల్లో నెలకొల్పిన కాలేజీలను అప్‌గ్రేడ్ చేయడం లేదా క్లస్టర్ యూనివర్సిటీలుగా మార్చడం సత్వరమే జరగాలి. నేడు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్నత విద్యాసంస్థలను నెలకొల్పడం, మహిళా విద్యకు పెద్దపీట వేయడం సత్వర అవసరంగా తోస్తున్నది. నేడు సేవలు అందిస్తున్న యూనివర్సిటీ/ కాలేజీలతో పాటు నూతనంగా నెలకొల్పే యూనివర్సిటీలు లేదా కాలేజీల్లో అన్ని రకాలైన వసతులను కల్పించడం, విద్యతో పాటు నైపుణ్యాలను పెంచిపోషించడం జరగాలి. యువభారతాన్ని నైపుణ్య భారతం"గా మార్చితేనే 2035 నాటికి 50 శాతానికి జీఈఆర్ చేరడంతో పాటు 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యసాధన కూడా సుసాధ్యం అవుతుంది. మన దేశంలో 34 యూనివర్సిటీలు, 113 ఉన్నత విద్యాసంస్థలు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నాయి. మన దేశంలో 18-35 ఏండ్ల వయస్సు ఉన్న యువత 60 కోట్లు ఉన్నారు. వారందరికీ ఉన్నత విద్య అందితే రానున్న రోజుల్లో భారత భవిష్యత్తు ఘనంగా వెలుగొందుతుందని నమ్ముదాం. ముఖ్యంగా ఉన్నత విద్యా సంస్థలు లేని లేదా తక్కువగా ఉన్న మారుమూల ప్రాంతాల విశిష్టత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సాంస్కృతిక వారసత్వాలను కాపాడుకుంటూ ఉన్నత విద్యలో మన యువభారతం రాణిస్తూ, దేశ సుస్థిరాభివృద్ధికి బాటలు వేయాలి. ప్రపంచానికే మన నైపుణ్య యువ భారతం" దారి దీపం కావాలని ఆకాంక్షిద్దాం. •



# మహిళా శక్తితోనే మరింత అభివృద్ధి

## నారీశక్తిసే వికసిత్‌భారత్‌సదస్సులో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్మ

**న్యూఢిల్లీ, మార్చి 8:** స్వయంసాధికారత సాధించిన మహిళాశక్తితోనే భారత్ మరింత అభివృద్ధివైపు దూసుకు వెళుతుందని నవీనభారత్ వృద్ధిలో ఆత్మనిర్భరత, స్వయంసమృద్ధి, స్వతంత్ర సాధికారత కలిగిన మహిళాశక్తితోనే సాధ్యం అవుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్మ అన్నారు. మహిళలకు తోడుగా పురుషుల మద్దతు లభిస్తే మరింత శక్తివంతులవుతారని స్వయంసమృద్ధిని సాధించగలుగుతారని రాష్ట్రపతి అన్నారు. నారిశక్తిసే వికసిత్‌భారత్ పేరిట నిర్వహించిన జాతీయ సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. మహిళలు ఆత్మవిశ్వాసం, అంకితభావం, కఠోరశ్రమతో ముందుకువెళ్లాలని, సమాజానికి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సులో రాష్ట్రపతి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతోందని, అందుకు అనుగుణంగానే కార్మికశక్తిలో మహిళల భాగస్వామ్యం కూడా మరింతపెరగాలని సూచించారు. అభివృద్ధి చెందిన భారత్‌గా నిలదొక్కుకునేందుకు బాలికలకు, మహిళలకు సమున్నత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలిగినపుడే వారి జీవితంలో ఒత్తిళ్లు, భయాలు ఉండని రాష్ట్రపతి అన్నారు. దేశంలో ఏ ఒక్క కూతురు, సోదరి ఎక్కడికైనాసరే నిర్భయంగా వెళ్లగలిగే వాతావరణం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ద్రౌపది ముర్మ్మ అన్నారు. మహిళలపట్ల గౌరవం పెరిగితేనే సామాజిక వాతావరణంలో భయాలకు తావుండదని, ఇలాంటి వాతావరణం మనం కల్పించినపుడే దేశం సరికొత్త ఉన్నత శిఖరాలకు చేరుతుందని అన్నారు. కార్మికశక్తిలో మహిళల భాగస్వామ్యం తక్కువగా ఉండకూడదని అన్నారు. తనవరకూ తాను ఒక చిన్న కుటుంబంనుంచి ఒడిశాలోని పూర్తిగా వెనుకబడిన ప్రాంతంనుంచి వచ్చానన్నారు. మహిళల భాగస్వామ్యంతో సాధించిన విజయాలు మరిన్ని పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మనం 50 సంవత్సరాల అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఈ కాలంలోనే మహిళాశక్తి అనూహ్యరీతిన ప్రగతిని సాధించిందని రాష్ట్రపతి ముర్మ్మ హర్షం ప్రకటించారు. కేంద్ర మహిళా శిశుసంక్షేమశాఖమంత్రి అన్నపూర్ణదేవి సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్, సీనియర్ అధికారులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సాయుధదళాలు, పారామిలిటరీ విభాగాల్లోని మహిళలు, అంగన్‌వాడి, ఆశా, స్వయంసహాయక బృందాల మహిళలు ఎక్కువ మంది పాల్గొంటున్నారు.



కోట్లాదిమంది ఆశీస్సులున్న నేనే

## అందరికంటే రిచ్..

### నవ్‌సారిలో మహిళా సదస్సులో ప్రధాని మోడీ



**అహ్మదాబాద్, మార్చి 8:** పదేళ్ల ఎన్డీయే పాలనలో మహిళాభద్రతకోసం తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని ప్రధానిమోడీ అన్నారు. అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవ్‌సారిలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో మాట్లాడిన ఆయన మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. ఒక అమ్మాయి ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లితండ్రులు ఆమెను ప్రశ్నిస్తారని, కానీ అబ్బాయిల విషయంలో అలా ఉండదని కానీ వారినికూడా ప్రశ్నించాలని, గడిచిన దశాబ్దంలో మహిళల భద్రత, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు అత్యధికప్రాధాన్యం ఇచ్చామని నిబంధనలు చట్టాలు కూడా మార్చామన్నారు. అత్యాచారం వంటి తీవ్రమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలు సవరించామన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని ప్రధాని అన్నారు. దేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని గాంధీజీ చెప్పిన మాటను గుర్తుచేసిన ఆయన మహిళలు మన గ్రామీణ్ ప్రాంతాలకు ఆత్మగా దానికి జతచేయాలనుకుంటున్నానని అన్నారు. ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చి లక్షలమంది ముస్లిం మహిళల జీవితాలు నాశనం కాకుండా కాపాడామన్నారు. మహిళల సార్థ్యంలోని ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. కోట్లాదిమంది తల్లులు సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తానుప్రపంచంలోనే అత్యంత సంపన్నుడినని కార్యక్రమంలో ప్రధాని అన్నారు.

# నారీ శక్తికి వందనం

## ప్రధాని ఖాతానుంచే మహిళల అనుభవాలతో పోస్టులు



**న్యూఢిల్లీ, మార్చి 8:** అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని నారీశక్తికి వందనం అంటూ దేశంలోని మహిళలకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ అభి వృద్ధి పథకాలద్వారా ఎన్డీయే ప్రభుత్వం మహిళా సాధికారతకు కృషిచేస్తోందని చెప్పారు. తన సోషల్‌మీడియా ఖాతాలను మహిళలే ఈరోజు నిర్వహించారన్నారు. అందుకు తగ్గట్లుగానే మోడి ఎక్స్ ఖాతానుంచి చెస్‌క్రీడాకారిణి ఆర్ వైశాలి వరుస పోస్టులుపెట్టారు. నేను వైశాలి. మహిళా దినోత్సవం రోజున ప్రధానిమోడీ సోషల్‌మీడియా ఖాతానుంచి పోస్టుచేయడం ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది. నేనొక చెస్‌ప్లేయర్.ఎన్నో టోర్నీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంటుంది. ఆరో ఏటనుంచే నేను చెస్ ఆడుతున్నా. మీరు ఎంచుకున్న మార్గంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా మీకలలు సాకారంచేసుకోడానికి ముందుకు సాగాలని సూచించారు. ఆడపిల్లలకు అండగా నిలవాలని తల్లితండ్రులు తోబుట్టువులనను ఈసందర్భంగా కోరుతున్నట్లు తెలిపారు. నా అదృష్టం కొద్దీ నా తల్లితండ్రులు సోదరుడు అండగా ఉన్నారు. నా సోదరుడితోప్రత్యేక అనుబంధం ఉందని ఆమె పోస్టుచేసారు. ఆ తర్వాతన ఉ్యక్లియర్,స్పేస్ సైంటిస్టులు లయిన ఎలినా మిశ్రా, శిల్పిసోనీ, మోడీ ఖాతానుంచి పోస్టులుపెట్టారు. భారత దేశం సైన్స్‌పరి శోధనలకు అత్యంత అనుకూలమైన ప్రదేశం అన్నారు. మరింత ఎక్కువమంది మహిళలు ఈ రంగాన్ని ఎంచుకోవాలనికోరారు. బీహార్‌లోని నలందా జిల్లాకు చెందిన అనితాదేవి ప్రధాని ఖాతానుంచి తన విజయాలు తెలిపారు. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నానని, నాకాళ్లపై నిలబడం సొంతంగా సాధించాలన్న తపన ఉండేదన్నారు. 2016లో ఆదిశగా అడుగులువేసానని, అప్పుడే స్టార్టప్‌లపై క్రేజ్‌పెరుగుతోందని, తాను కూడా మాధోపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. నాతో కలిసి పనిచేసిన మహిళలు స్వయం సమృద్ధి సాధించడం నాకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వారి కుటుంబాలు బాగుపడటం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం మహిళలకు గౌరవాన్ని ఇస్తుందని నానమ్మకమని మీరు అంకితభావం కృషితో ముందుకు సాగాలని బలంగా అనుకుంటే ఏశక్తి మిమ్మల్ని ఆపలేదనంటూ తన స్టోరీ వెల్లడించారు. తర్వాత ఫ్రాంటియర్ మార్కెట్ సిఇఒ అజైతాషా, డాక్టర్ అంజలీ అగర్వాల్‌లు కూడా తమ ప్రయాణం గురించి వెల్లడించారని తెలిపారు.



## చైనా, పాకిస్థాన్‌ల మధ్య కుట్రపూరిత సంబంధాలు

### ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ, మార్చి 8:** చైనా, పాకిస్తాన్‌ను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండింటి ఉన్న కుట్రపూరిత సంబంధాలను భారత్ తప్పక అంగీకరించాలన్నారు. ఈ మేరకు ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. వర్చువల్ డొమైన్‌లో ఆ రెండు దేశాల మధ్య బంధం వందశాతంగా ఉంది. భౌతికంగా పరిశీలిస్తే చైనాలో తయారైన మిలిటరీ ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోంది. రెండువైపుల నుంచి యుద్ధం ముప్పు ఉందనేది వాస్తవం. అలాగే వేసవి సమీపిస్తున్న కొద్దీ జమ్మూకశ్మీర్‌లో చొరబాట్లు పెరిగే అవకాశం ఉంది. సరిహద్దుల వెంబడి చొరబాట్లు తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఉగ్రవాదుల కదలికలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది అని ద్వివేది వెల్లడించారు. ఇక, ఉగ్రవాద కట్టడికి భారత సైన్యం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈవిషయంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. 2018 నుంచి ఉగ్రవాద ఘటనల సంఖ్య 83 శాతం తగ్గాయన్నారు. కేవలం 45 మంది మాత్రమే ఉగ్ర కార్యకలాపాల వైపు ఆకర్షితులయ్యారని చెప్పారు. సైన్యం చర్యలతో పర్యాటకం పెరిగిందన్నారు.

నటి రన్యారావు శరీరంపై పలు చోట్ల గాయాలు..

## వెల్లడించిన డిఆర్ఐ



**బెంగళూరు, మార్చి 8:** బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన నటి రన్యారావు వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. కేసు విచారణలో భాగంగా నిందితురాలు గురించి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ సంచలన విషయాలు బయటపెట్టింది. రన్యారావు శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. రన్యారావు విఐపి ప్రోటోకాల్స్‌ను దుర్వినియోగం చేస్తూ ఓ సిండికేట్ ముఠా బంగారం దందాలో భాగమైనట్లు గుర్తించామని డిఆర్ఐ తెలిపింది. ఆమె శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. అయితే దుబాయ్‌కి వెళ్లడానికి చాలాకాలం ముందే తనకు ఈ గాయాలు అయ్యాయని నటి ఏజెన్సీకి తెలిపింది. దీంతో అవసరమైన వైద్య సహాయం అందించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. నిందితురాలు దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరించడం లేదని డిఆర్ఐ కోర్టుకు తెలిపింది. కోర్టులో ప్రవేశపెట్టగానే న్యాయమూర్తి ముందు నటి కంటతడి పెట్టుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఈ కేసుకు సంబంధించి మూడు రోజులపాటు విచారించేందుకు డిఆర్ఐకు అనుమతిస్తూ సంబంధిత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. రన్యారావు నుంచి డిఆర్ఐ అధికారులు ఇప్పటికే 14.2 కిలోల బంగారు బిస్కెట్లు, సుమారు రూ.2.06 కోట్ల విలువైన ఆభరణాలు, రూ.2.67 కోట్ల నగదు జప్తు చేసుకున్నారు. గత ఆరునెలల్లో ఆమె 27 సార్లు దుబాయ్‌కు వెళ్లి వచ్చిందని, దాంతో పాటు సౌదీ అరేబియా, అమెరికా, పశ్చిమాసియా, ఐరోపా దేశాలకు ఆమె ప్రయాణించినట్లు డిఆర్ఐ అధికారులు తాజా విచారణలో గుర్తించారు. మరోవైపు సంఘవిద్రోహ శక్తులతో ఆమెకు సంబంధాలు ఉన్నాయని ప్రాథమిక విచారణలో గుర్తించిన అధికారులు ఆ దిశగా విచారిస్తున్నారు.కాగా బెయిల్ కోసం ప్రత్యేక న్యాయస్థానంలో రన్యారావు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

## 'మహిళా సమృద్ధియోజన' ప్రారంభించిన ఢిల్లీ సర్కారు

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా బిజెపి ఢిల్లీప్రభుత్వం మహిళా సమృద్ధియోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు శనివారం నుంచే ఈపథకం ప్రారంభించనున్నట్లు తెలిపింది. ఢిల్లీలోని జెఎల్ఎన్‌స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఈ ప్రకటనచేసారు. అంతకుముందే ఢిల్లీకేబినెట్ ఈ పథకాన్ని ఆమోదించింది. ఢిల్లీసీఎం రేఖా గుప్తాన మాట్లాడతూ మహిళా సమృద్ధియోజన మహిళల ఆర్థికాభివృద్ధికి నిర్దేశించిందన్నారు. ఢిల్లీ మహిళలు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందినవారికి నెలనెలా రూ.2500 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమచేయడం జరుగుతుందన్నారు. ఈపథకానికి రిజిస్ట్రేషన్ కూడా వెంటనే ప్రారంభిస్తున్నట్లు రేఖాగుప్తా



తెలిపారు. రిజిస్ట్రేషన్ల కోసం ఢిల్లీ ప్రభుత్వం ఒక ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించనున్నది. ఇందుకోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా రూపొందించారు. లబ్ధిదరుల పరిశీలన, అర్హత ప్రమాణాల తనిఖీలను కూడా ఈ వెబ్‌సైట్‌ద్వారానే నిర్వహిస్తారు. ప్రభుత్వంలోని ఐటి విభాగం ఇందుకు సంబందించి వివిధ శాఖలనుంచి డేటాను కూడా సమీకరిస్తోంది. ఇతర శాఖల్లోని మహిళా లబ్దిదారుల వివరాలను కూడాసేకరిస్తోంది. అర్హులైన లబ్దిదారులు ఢిల్లీ నివాసితులయి ఉండాలని, 18 నుంచి 60 ఏళ్లలోపు వారయి, మూడులక్షల సాలీనా ఆదాయం కలిగి ఉండాలని, ఆదాయపు పన్ను చెల్లించనివారయి ఉండాలని నిబంధనలు విధించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఇప్పటికే ఆరినతక సాయం పొందుతున్నవారు కూడా అనర్హులని తేల్చింది. వితంతు పింఛన్, వృద్ధాప్యపింఛన్‌పొందేవారు కూడా ఈ పథకానికి అర్హులు కాదు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, అడ్రస్‌ప్రూఫ్, రిజిస్టరు అయిన మొబైల్‌నంబరులు ఈ ప్రక్రియకు మూలంగా ఢిల్లీసర్కారు ప్రకటించింది. సుమారు 15నుంచి 20 లక్షలమంది మహిళలు ఈ పథకం కింద లబ్ధిపొందగలరని తేలింది. ఈపథకం అమలుతో ప్రభుత్వంపై సాలీనా సుమారు ఐదువేల కోట్ల భారం పడుతోంది.

## ఇజ్రాయెల్ టూరిస్టు, మహిళా ఆపరేటర్‌లపై గ్యాంగ్‌రేప్

### నిందితుల్లో ఇద్దరు అరెస్టు, మరొకరికోసం ముమ్మరగాలింపు

**కొప్పల్, మార్చి 8:** హంపి ప్రాంతంలో ఇద్దరు మహిళలపై సామూహిక అత్యాచారంజరిగిన సంఘటన కర్ణాటకలో వెలుగులోకి వచ్చింది. ఇద్దరు మహిళల్లో ఒకరు ఇజ్రాయెల్ మహిళ కావడంతో ఇపుడు ఈ అంశం అంతర్జాతీయస్థాయికి వెళుతుందన్న ఆందోళన పెరిగింది. వారితో వచ్చిన ముగ్గురు పురుష పర్యాటకులను తీవ్రంగా హింసించి సమీపంలోని కాలువలోకి తోసివేసారు. ఈసంఘటనకు సంబంధించి మల్లేష్ అలియాస్ హండిమళ్ల(22), చేతన్‌సాయి(21) అనే ఇద్దరు యువకులను అరెస్టుచేసినట్లు తెలిపారు. మూడో నిందితుడికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు హంపి పోలీసులు తెలిపారు.రాత్రి 11 గంటల సమయంలో ఈ సంఘటన జరిగిందని గుర్తించారు. ఇజ్రాయెల్ టూరిస్టుతో పాటు హోంస్టే ఆపరేటర్, మరో ముగ్గురు పురుష టూరిస్టులు తుంగభద్ర కాలువ ఎడమ గట్టువైపు కూర్చుని సేద తీరుతున్నారు. సానాపూర్ సరస్సు ప్రాంతంలో వారు గిటార్ వాయిస్తూ సంగీతాన్ని ఆస్వాదిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురు టూరిస్టుల్లో ఒకరు అమెరికా నుంచి కాగా మరో ఇద్దరు ఒడిశా, మహారాష్ట్రకు చెందినవారని తేలింది. మోటారుసైకిల్‌పై వచ్చిన ముగ్గురు యువకులు తమవైపు దూసుకువచ్చి పెట్రోలు ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారని, అయితే సమీపంలో ఎక్కడా పెట్రోలు బంకులు లేవని చెప్పానని నిందితులు రూ.100 కావాలని డిమాండ్ చేసారని హోమ్‌స్టే ఆపరేటర్ తెలిపింది. పదేపదే ఒత్తిడిచేస్తుండటంతో ఒడిశా పర్యాటకుడు 20 రూపాయలు ఇచ్చాడని, ఆ తర్వాత ముగ్గురు నిందితులు వాదనకు దిగి రాళ్లతో తలలు పగులగొడతామని బెదిరించారన్నారు. కన్నడం, తెలుగులో మాట్లాడిన నిందితులు పర్యాటకులను అసభ్యంగా దూషించడం ప్రారంభించారు. ముందు హోంస్టే ఆపరేటర్‌ను, ఇజ్రాయెల్ పర్యాటకురాలిపైనా అత్యాచారం చేసారని, ముగ్గురు పురుష పర్యాటకులను కాలువలోకి తోసివేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. ముగ్గురిలో ఇద్దరు నిందితులు హోమ్‌స్టే ఆపరేటర్‌ను తీవ్రంగా కొట్టాడని, మూడో వ్యక్తి పురుష పర్యాటకులను కాలువలోకి తోసివేసాడని ఫిర్యాదులో వెల్లడించారు. నిందితుడు ఆమెను కాలువ ఒడ్డుకు లాక్కునిపోయి చేతులు కట్టివేసి ఆమె దుస్తులు తొలగించారని, ఇద్దరు నిందితులు ఆమెను కొడుతూ హింసించి అత్యాచారంచేసారని ఆమె



బ్యాగ్‌ను కూడా దొంగిలించి ఇద్దరు మొబైల్ ఫోన్లను 9,500 నగదును దొంగిలించినట్లు ఎఫ్ఐఆర్‌లో వెల్లడించారు. మరో నిందితుడు ఇజ్రాయెల్ టూరిస్టును కాలువ ఒడ్డుకు లాక్కునిపోయి ఆమెపైనా లైంగిక హింసకు పాల్పడ్డాడని, ఆతర్వాత మోటారుసైకిల్‌పై వెళ్లిపోయారని తెలిపారు. ముగ్గురుపురుష పర్యాటకుల్లో ఇద్దరు తీవ్రగాయాలతో బయటపడగా మరొకరు మృతిచెందారు. ఆతని మృతదేహం గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. గంగావతి రూరల్‌పోలీస్‌స్టేషన్‌లో ఈసంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇద్దరు మహిళలు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## ఎన్టీపీసి డిజిఎం కాల్చివేత

### హజారిబాగ్‌లో దుండగుల ఘాతుకం

**రాంచి, మార్చి 8:** ఎన్టీపీసికి చెందిన డిప్యూటి జనరల్‌మేనేజర్ కుమార్ గౌరవ్‌ను గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. హజారిబాగ్‌లో జరిగిన ఈ సంఘటనలో గౌరవ్‌ను అతి సమీపంనుంచే కాల్పులుజరపడంతో లోతైన బుల్లెట్‌గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించినా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. హజారిబాగ్ ఎస్పీ అరవింద్ కుమార్‌సింగ్ మాట్లాడుతూ డిజిఎంను తుపాకితో కాల్చిచంపారని ధృవీకరించారు. పోలీసులు ఇందుకోసం ప్రత్యేకబృందాలు ఏర్పాటుచేసి గాలింపుచర్యలు ముమ్మరం చేసామన్నారు. హజారిబాగ్‌లోని కట్కామ్‌డాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫతాహ్ ప్రాంతంలో ఈసంఘటన జరిగినట్లు తేలింది. కుమార్‌గౌరవ్ ఎన్టీపీసి కెరెడారి ఆఫీసులో డిజిఎంగా డిస్పాచ్ సెక్షన్‌లో పనిచేస్తున్నారు. శనివారం ఉదయం ఆయన డ్యూటీకి వెళుతుండగానే నేరగాళ్లు ఆయనపై కాల్పులుజరిపారు. తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. రెండేళ్లక్రితం ఇలాంటి సంఘటనే మరోటి జరిగింది. నేరగాళ్లు రిత్విక్ కంపెనీకి చెందిన జీఎంను కాల్చి చంపారు. కాగా శనివారం నాటి కాల్పులసంఘటనతో ఎన్టీపీసి అధికారులు,సిబ్బందిలో భయాందోళనలు పెరిగాయి. హజారిబాగ్‌లోని బార్కగాంవ్‌లో అనేక ఎన్టీపీసి ప్రాజెక్టులు అమలవుతున్నాయి. కెరేదారి ప్రాంతంలో కూడాప్రాజెక్టులున్నాయి.

## కాలిఫోర్నియా గవర్నర్‌గా కమలాహారిస్ పోటీ!



**వాషింగ్టన్, మార్చి 8:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అప్పటి ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిస్తోంది. ఈ మేరకు పాలు వార్తా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, ఆమె2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దైరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమోక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే తప్పక విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం హారిస్ మాట్లాడుతూ కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని అంతేకాని గెలవలేమని కాదని పేర్కొన్నారు. స్వేచ్ఛ,న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమ యం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపు నిచ్చారు.

## గుజరాత్‌లో బిజెపి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించాలి: రాహుల్‌గాంధీ



**గాంధీనగర్, మార్చి 8:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఉంటూ బిజెపి కోసం పనిచేస్తున్న కార్యకర్తలను, నేత లను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మన బాధ్యతలు నెరవేర్చేంతవరకు అధికారం ఇవ్వమని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో రాహుల్ ఈ విధంగా మాట్లాడారు. తమ పార్టీ బాధ్యతలు నెరవేర్చే వరకు రాష్ట్ర ప్రజలు తమకు ఓటు వేయరని రాహుల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా బిజెపి అందించిన పాలన విఫలమైందని, గుజరాత్ ప్రజలు కొత్త విజన్ కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ఆశించిన విధంగా రాష్ట్రం ప్రగతి సాధించడంలేదని, కాంగ్రెస్ కూడా అందుకు సరైనా మార్గాన్ని చూపించలేకపో తోందని అభిప్రాయపడ్డారు. 'గుజరాత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో రెండు రకాలున్నారు. నిజాయతీగా పనిచేస్తూ ప్రజలను గౌరవిస్తూ, వారికోసం పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాన్ని తమ గుండెల్లో పెట్టుకునేవారు ఒకరు. రెండో రకానికి వస్తే ప్రజలతో సంబంధాలు కొనసాగించకుండా వారితో దూరంగా ఉండటమే కాకుండా గౌరవం కూడా ఇవ్వరు. ఇందులో సగంమంది బిజెపితో ఉన్నారు' కీలక వ్యాఖ్యలు చేశారు.



## బలవంతపు మతమార్పిడికి పాల్పడితే మరణశిక్ష

### మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హెచ్చరిక

**భోపాల్, మార్చి 8:** బలవంతపు మత మార్పిడిని సహించబోమని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ అన్నారు. నిందితులకు మరణశిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు. దీని కోసం తమ ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువస్తుందని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో సిఎం మోహన్‌యాదవ్ మాట్లాడారు. రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులను అనుమతించబోమని స్పష్టంచేశారు. 'మా అమాయక కుమార్తెలపై దారుణాలకు పాల్పడే వారిపై మా ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.

డొనాల్డ్ ట్రంప్ కేబినెట్ సమావేశంలో

## మార్కోరూబియో, ఎలాన్ మస్క్ మధ్య వాగ్వాదం

**వాషింగ్టన్, మార్చి 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమక్షంలో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కోరూబియో, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ గొడవ పడినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా సంస్థలు కథనాలు వెల్లడిస్తున్నాయి. ఆ కథనాల ప్రకారం అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డిఒజిఇ) శాఖను ట్రంప్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ శాఖ వృథా ఖర్చులను తగ్గించేందుకు, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా భారీగా ఉద్యోగులను తొలగిస్తుంది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విమర్శలపై చర్చించేందుకు ట్రంప్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. అందులో డోజ్ బాధ్యతలు నిర్వహిస్తున్న మస్క్, విదేశాంగ మంత్రి రూబియోలు సైతం పాల్గొన్నారు. ఆ సమయంలో మస్క్ మాట్లాడుతూ రూబియో ఎవరినీ ఉద్యోగాల నుంచి తొలగించలేదని, తాను మాత్రం పనిచేయని వారిని తొలగిస్తున్నానన్నారు. దీనిపై రూబియో మాట్లాడుతూ 'ఇప్పటికే 1500 మంది ఉద్యోగులు ముందే పదవీవిరమణ చేశారు. నేను తొలగించాలంటే వారిని మళ్లీ విధులోకి తీసుకొని తొలగించాల్సి వస్తుంది' అని వ్యంగ్యంగా సమాధానమిచ్చినట్లు సమాచారం.

**స్పందించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్:** ఇక, ఈ కథనాలపై ఓవల్ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ స్పందించారు. 'ఘర్షణ లాంటిది ఏమిలేదు. నేను అక్కడే ఉన్నా. మస్క్ రూబియోతో కలిసిపోయాడు. వారిద్దరూ అద్భుతంగా పనిచేస్తున్నారు' అని ట్రంప్ బదులిచ్చారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ వ్యయాలను కట్టడి చేయడం కోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డోజ్)ను ఏర్పాటు చేశారు. దీని పగ్గాలను మస్క్‌కు



అప్పగించారు. ఇందులో భాగంగా వేల మంది ఫెడరల్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను తొలగించేందుకు మస్క్ సిఫారసు చేస్తున్నారు. తాను సిబ్బందిని తగ్గించడం తోపాటు బాగా పని చేసే వారిని ఉన్నత స్థానా లకు తీసుకొస్తానని చెప్పారు. పలువురు నిపు ణులు, డెమోక్రాట్లు మస్క్ చర్యలు సరైనవి కా వని విమర్శలు గుప్పిస్తుండగా ట్రంప్ వాటిని ఖండిస్తూ వస్తున్నారు.

## 36 మందికి వలపు వల విసిరిన చైనా కిలేడీ!

### ఫ్లాట్ల పేరిట యువకులకు కుచ్చుటోపీ

**బీజింగ్, మార్చి 8:** ప్రేమ పేరిట వలపు వల విసిరి 36 మంది యువకులను బురిడీ కొట్టించిన కిలాడీ లేడీ ఉదంతమిది. బ్యాంకుల్లో లోన్ పెట్టించి మరి, వారితో ఫ్లాట్లు కొనిపించి ఆ తర్వాత పత్తా లేకుండా పోయింది. రియల్ ఎస్టేట్ రంగంలోని ఈ తరహా మోసం చైనాలో వెలుగుచూసింది. మీడియా కథనాల ప్రకారం లియుజియా అనే మహిళ డేటింగ్ పేరిట పలువురు యువకులను ముగ్గులోకి దింపింది. తనది హునాన్ ప్రావిన్స్ అని, షెన్‌జెన్‌లోని ఎలక్ట్రిక్ కామర్స్ కంపెనీలో పనిచేస్తున్నానని నమ్మబలికింది. ఆ మాటలు నమ్మిన యువకులు ఒకరి తెలియకుండా మరొకరు ఆమెతో ప్రేమలో పడ్డారు. అప్పుడే ఆమె వారికి ఓ షరతు పెట్టింది. రిలేషన్ మొదలెట్టాలన్నా, యువకుడి తల్లిదండ్రులను కలవాలన్నా ముందు ఒక ఇల్లు కొనాలని చెప్పింది. అందుకు తాను కూడా ఆర్థిక సాయం చేస్తానని నమ్మబలికింది. ఆమె బాధ్యతాయుత ప్రవర్తనకు ముగ్ధులై యువకులు ఆమె చెప్పినట్టుగా హుయ్‌జౌ, గాంగ్‌డాంగ్ ప్రాంతాల్లో ఇళ్లు కొనుగోలు చేశారు.



ఇక ఆ తర్వాత నుంచి ఆమె అసలు స్వరూపం బయటపడింది. పొడిపొడిగా మాట్లాడటం మొదలుపెట్టి తర్వాత ఫోన్‌లో అందుబాటులోకి రావడమే మానేసింది. ఇలా ఆమె చేతిలో 36 మంది మోసపోయారు. తాము ప్రేమించింది ఒకే అమ్మాయినని తెలిసి కంగుతిన్నారు. కొద్ది రోజుల ప్రేమతోనే అప్పులపాలై చివరకు ఇఎంఐలు కట్టలేక వాపోతున్నారు. ఫ్లాట్లు అమ్మడం కోసం రియల్ ఎస్టేట్‌కు చెందిన సంస్థ వేసిన కుట్రలో తాము బలైపోయామని లబోదిబోమంటున్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం : వైఎస్ షర్మిల

## - ఉచిత బస్సు పథకాన్ని జిల్లాల పరిధిలోకే పరిమితం చేస్తామని చెప్పడం మహిళలను మోసం చేయడమే

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. స్త్రీ లేకపోతే జననం లేదు... గమనం లేదు. అసలు సృష్టే లేదని ఉద్ఘాటించారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ అని కొనియాడారు. స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇవాళ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని విమర్శించారు. మహిళలు అంటే బీజేపీకి కనీస గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. ఓటు బ్యాంక్ కోసం మహిళలను సెకండ్ క్లాస్ సిటిజన్ కింద బీజేపీ లెక్కగట్టిందని వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. వికసిత భారత్‌లో గంటకు 50 మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 80 మంది మహిళలపై లైంగిక వేధింపులు జరగడం అత్యంత శోచనీయమని వాపోయారు. పేరుకే నారీశక్తి వందన్ కానీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. మహిళలను వేధించిన చరిత్ర బీజేపీ, దాని అనుబంధ సంఘాలదని ధ్వజమెత్తారు. మహిళల భద్రతపై ఎన్ని ఫాస్ట్రాక్ చట్టాలు ఉన్నా...



ఆచరణలో మహిళలకు న్యాయం శూన్యమని చెప్పారు. ఇటు రాష్ట్రంలో సైతం మహిళలకు గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లలో 2 లక్షల మంది మహిళలపై వేధింపుల కేసులు నమోదయ్యాయని వైఎస్ షర్మిలా రెడ్డి గుర్తుచేశారు. గత ఐదేళ్లలో 25 శాతం అఘాయిత్యాలు పెరిగాయన్నారు. 54 వేల మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు కావడం అత్యంత దారుణమన్నారు. మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండటం సిగ్గుచేటుని అన్నారు. హింసకు కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఫైర్ అయ్యారు. మరోవైపు మహిళా సాధికారత అంటూ చేస్తున్నది కూడా మోసమేనని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు , నెలకు రూ.15 వందల ఆర్థిక సహాయం, సున్నా వడ్డీకే రుణాలు, తల్లికి వందనం అమలుపై కథలు చెబుతున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకంలో రాష్ట్రమంతటా పర్యటించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించాలన్నారు. ఈ విషయంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయడంలో తిరకాసులు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్రాల పర్యటన పేరుతో మంత్రులు విహారయాత్రలు చేశారని విమర్శించారు. అమలు నాటికి నియోజకవర్గ పరిధి, మండల పరిధికే పరిమితం చేస్తారేమోనని ఆమె సందేహాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు రాష్ట్రం అంతటా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని తెలిపారు. మహిళల కోసం నెలకు రూ.350 కోట్లు ఆర్టీసికి ఇవ్వడానికి ప్రభుత్వానికి మనస్కరించడం లేదన్నారు. తక్షణమే మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని, దీని పరిధి రాష్ట్ర వ్యాప్తంగా ఉండాలని షర్మిల డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకాన్ని జిల్లాల పరిధిలోకే పరిమితం చేస్తామడం మహిళలను మోసం చేయడమే.



# మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం

**నెల్లూరు,కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త** మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ అన్నారు. శనివారం ఉదయం నగరంలోని కస్తూర్బ కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ హాజరయ్యారు. తొలుత మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సెల్ఫీబూత్‌ను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మెప్మా, పోలీసు, రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను అతిథులు సందర్శించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలతో పాటు సబ్సిడీపై రుణాలు, స్వయం ఉపాధి పథకాలు అందించనున్నట్లు చెప్పారు. మహిళల రాజకీయ ప్రవేశానికి శ్రీకారం చుట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకే దక్కిందన్నారు. 198687లో మహిళలందరూ రాజకీయాల్లో రావాలనే

- మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్
- కస్తూర్బాకళాక్షేత్రంలో ఘనంగా మహిళా దినోత్సవం

లక్ష్యంతో ఎన్టీఆర్ బీసీలకు 20శాతం, మహిళలకు 9శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను ప్రోత్సహించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్లమెంటులో ఆర్టికల్ 73, 74 ప్రకారం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, జడ్పీ చైర్మన్ ఐదెంచెల వ్యవస్థకు నాంది పలికి మహిళలకు పెద్దఎత్తున అవకాశాల కల్పించేందుకు ఎన్టీఆర్ కృషిచేశారన్నారు. మైనార్టీ ఆడబిడ్డల కోసం షాదీముబారక్‌ను తాను మంత్రిగా వున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. నేడు ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల ఈ కార్యక్రమం జరగలేదని, మైనార్టీలు, బీసీలు, ఎస్టీ, ఎస్సీల కోసం మళ్లీ ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులందరూ బడికి రావాలనే ఉద్దేశ్యంతో 2001లో మధ్యాహ్న భోజనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని, ఇప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీనిద్వారా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక పరిపుష్టే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకుసాగుతుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఓర్పు, నేర్పు, సహనం మహిళల సొత్తు అని, జీవితంలో ఎన్ని ఒడిదుడులు ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి ఒక్క మహిళ ఉంటుందని ఆమె అన్నారు. సృష్టికి మూలం మహిళే అని అన్నారు.

తల్లిగా, భార్య, అక్కగా, చెల్లిగా అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు, మనోధైర్యం, ఆత్మ గౌరవంతో ఏక్కడైనా ఒక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజేతలుగా నిలుస్తామని చెప్పారు. ఒకసారి ప్రయత్నించి నిరాశ చెందకుండా, మళ్లీ మళ్లీ సంకల్పబలంతో ప్రయత్నిస్తే తప్పకుండా గెలిచి తీరుతామన్నారు.



# దుర్గమ్మకు నృత్య, కోలాట నీరాజనాలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 8, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మను శనివారం విజయవాడకు చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం ఆచార్యులు రాయన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూషికవాహన, ముద్దుగారే యశోద, అలరింపు, దశావతారములు, కైలాసవాసా తదితర కీర్తనలకు అనుగుణంగా 17 మంది కళాకారుల బృందం ఆంధ్రనాట్య నీరాజనాలందించి భక్తుల మన్ననలందుకున్నారు.

అలాగే పశ్చిమగోదావరి జిల్లా గోపన్నపాలెంకు చెందిన శ్రీ భరత మాత కోలాట భజన బృందం కోలాట ప్రదర్శనలతో అలరించారు. ఆయా కళాకారులకు దుర్గమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. దుర్గమ్మ వారి ఆలయంలో శనివారం నిత్యపూజాదికాలు, సేవలు వేదోక్తంగా నిర్వహించగా విశేషంగా భక్తులు పాల్గొన్నారు. లక్షకుంకుమపూజ, చండీహోమం, శ్రీచక్రనవణార్చన, శాంతి కళ్యాణం తదితర సేవలలో ఉభయ దాతలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భద్రతలేని మహిళలు

## గత ప్రభుత్వంలో వారికి పూర్తి భద్రత లభించేది

### - వైఎస్సార్సీసరాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** సమాన హక్కులు, అవకాశాలు, అధికారాల కోసం మహిళలంతా గొంతెత్తి ప్రశ్నిస్తున్న రోజుల్లో ఏపీలో భద్రత కోసం మహిళలు దిక్కులు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల అన్నారు. తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. సగర్వంగా తలెత్తుకుని ఆనందంగా జీవించడమే కాకుండా నవరత్నాల ద్వారా 90 శాతం పథకాల లబ్ధిదారులు మహిళలే ఉన్నారని తెలిపారు. ఇంకా ఆమె ఏమన్నారంటే... మహిళా సాధికారతే లక్ష్యంగా అడుగులు పడిన ఆ రోజుల్లో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఏకంగా రూ. 2.75 లక్షల కోట్లు ప్రజలకు అందజేస్తే దానిలో మూడొంతులు మహిళలే లబ్ధిదారులు.

వైయస్ జగన్ సీఎంగా దార్శనికతో వేసిన అడుగులు ఎందరో మహిళల జీవితాల్లో వెలుగులు నింపాయి. దిశ యాప్ ద్వారా మహిళల రక్షణకు అన్నగా నిలబడ్డారు. నిందితులను కఠినంగా శిక్షించి బాధితుల పక్షాన ప్రభుత్వం తరఫున భరోసా ఇచ్చారు. ఇలాంటి గొప్ప యాప్‌ను కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్వీర్యం చేసింది. దిశ ప్రతులను తగలబెట్టి మహిళల రక్షణ పట్ల తమకు బాధ్యత లేదన్నట్టు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చెప్పకనే చెప్పారు. కాబట్టే ఈ 9 నెలల్లో మహిళలపై వరుస దాడులు జరుగుతున్నా నిందితులను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా అంగీకరించారు. గతేడాది జూన్ నుంచి జనవరి వరకు రాష్ట్రంలో 16,809 కేసులు నమోదైనట్లు హోంమంత్రి అనిత శాసనసభ సాక్షిగా సమాధానం ఇచ్చారు. ఒక్క కేసులోనైనా నిందితులను శిక్షించి బాధితులకు న్యాయం చేశామని చెప్పలేకపోతున్నారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో ఒక ప్రేమోన్మాది 9వ తరగతి బాలికను నరికి చంపాడు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రి ఘటనలో అత్యాచారానికి గురై చంపేసిన బాలిక శవాన్ని నేటికీ పోలీసులు కనుగోనలేకపోయారు.

# భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు

**చిల్లకూరు, మార్చి 8, ప్రభాతవార్త** చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను దౌర్జన్యంగా దాడులు చేసి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం గూడూరు రెండో పట్టణంలో ఉన్న బిజెపి కార్యాలయంలో గిరిజన బాధితులతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ చిల్లకూరు మండలం రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను తారుమారు చేస్తూ, భూ అక్రమాలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అనేకసార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అనేక మంది బాధితులు వాపోతున్నారన్నారు. గిరిజన బాధిత మహిళ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల క్రితం మంది పాటి చంద్రశేఖర్ రెడ్డి అనే భూస్వామి ప్రభుత్వానికి వదిలిన సీలింగ్ భూములను జీవనాధారం లేని గిరిజనులమైన తమకు ప్రభుత్వము పట్టాలు మంజూరు చేసిందని అయినా కూడా కొందరు దౌర్జన్యాలు చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని వారి నుండి మాకు రక్షణ కల్పించి మా భూములు మేము సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ ,పోలీస్ అధికారులను కోరుతున్నామన్నారు. రెండు రోజుల క్రితం సాగు చేస్తుండగా వెంకట రమణారెడ్డి గిరిజన మహిళనైన తనపై దాడి చేశాడని ఆయనపై చిల్లకూరు పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ చిల్లకూరు మండలం చేడుమాల పంచాయతీలో ఉన్న సర్వేనెంబర్ 950, 948, లో ఆరికట్ల రమాదేవి పేరుతో కొనుగోలు చేసిన భూమిని కూడా అక్రమంగా ఆక్రమించుకొని ఉన్నాడని ఆయనపై చిల్లకూరు పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సాగరమాల రోడ్డును ఆక్రమించుకున్నాడని రెవెన్యూ అధికారులు కూడా కేసు పెట్టారని తెలిపారు. ఇంకనైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పందించి భూఆక్రమణదారుడైన రమణారెడ్డి ఆయన బంధువులు కరుణాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి విచారించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో గూడూరు పట్టణ బిజెపి అధ్యక్షులు కే దయాకర్, మాజీ టౌన్ బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ మా సెటిల్మెంట్ పట్టాలో మధ్యలో డొంక ఉందని మెటల్ రోడ్డు వేయడం జరిగినది, అది కాకుండా, నాలుగు ఎకరాల పొలమును దున్నివేసి, మా పొలములో మట్టిని, సుమారు 100 ట్రక్కులు వారి పొలంలో కి తరలించడం జరిగినది,

ఇది కాకుండా గత ఐదు సంవత్సరముల నుండి నా పొలమును వీరి ఆగడాలకు పైరు పెట్టుకోకుండా వదిలి వేయడం జరిగినది. అప్పటి పోలీసు రెవెన్యూ వారు కి ఎన్ని పర్యాయములు వెళ్లి చెప్పుకున్న ఫలితం లేకపోయింది ప్రభుత్వ మారిన తర్వాత పోలీసు, రెవెన్యూ అధికారులు స్పందించే విధానాన్ని బట్టి న్యాయం జరుగుతుందని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్ టి మోర్చా నాయకులు శ్రీనివాసులు, యువ నాయకులు సిహెచ్ నిరంజన్, శివ, తిక్కవరం గిరిజన బాధితులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 23 సఖీ నివాస్ వసతి గృహాల ఏర్పాటు

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 23 సఖీ నివాస్‌వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో కొన్ని ఇప్పటికే ప్రారంభం అయ్యాయి, మహిళలు, యువతుల భద్రతకు భరోసా ఇస్తూ, వసతిని కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖి నివాస్ పేరిట వసతి గృహాలను నిర్మిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే ఉద్యోగినులకు తక్కువ ధరతో వసతి, భోజన సదుపాయం కల్పించడం సఖి నివాస్ ఉద్దేశం,సఖి నివాస్‌లో డార్మెటరీతో పాటు సింగిల్, డబుల్ గదులు ఏసీ నాన్ ఏసీ విభాగంలో సిద్ధంగా ఉన్నాయి. రిక్రియేషన్ హాలు, ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే సిక్ రూం అందుబాటులో ఉన్నాయి. వసతి గృహానికి అవసరమైన సామగ్రిని సిద్ధం చేసి ఉంచారు. మహిళా ఉద్యోగులకు చిన్న పిల్లలు ఉంటే వారి కోసం బేబీ కేర్ సెంటర్ ఇక్కడ ఏర్పాటు చేశారు. ఇక్కడకి మహిళలు ఎవరైనా రావచ్చు. ఉద్యోగం చేసేవారు అయినా, చదువుతున్న వారు అయినా రావచ్చు. అందరికీ కూడా వారికి తగ్గట్టు వసతి ఇస్తాం. బయట కూడా ఇలాంటి హాస్టల్స్ ఉంటాయి కానీ బయట ఇలాంటి సౌకర్యాలు ఉండవు. తక్కువ ధరకే అనేక సౌకర్యాలు ఇస్తున్నాము. బయోమెట్రిక్ కూడా ఉంటుంది దీనికోసం కేంద్ర ప్రభుత్వం 2 కోట్ల 27 లక్షల రూపాయలను మంజూరు చేయగా మిగిలిన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం భరించింది. 2021 ఆగస్టులో పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులకు వివిధ దశల్లో బిల్లులు చెల్లించాల్సి ఉండగా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో చాలా కాలంపాటు పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పెండింగ్ పనులు పూర్తి చేశారు. సీఎం చంద్రబాబు సూచనతో ఇలాంటి మరిన్ని అందుబాటులోకి తేవాలన్నారు.



# అదుపుతప్పిన కారు : నలుగురికి గాయాలు

**మర్రిపాడు (నెల్లూరు), మార్చి8, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై శనివారం పొంగూరు కండ్రిక వద్ద అదుపుతప్పిన ఓ కారు స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలైనాయి. క్షతగాత్రులను 108వాహనంలో ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకు ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రాములు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

# మహిళలు దృఢంగా ఉంటేనే సమకాలీన పరిస్థితులను ఎదుర్కోగలరు :కవయిత్రి ఇందిరరాణి

## వాసవ్యలో ఘనంగా మహిళా దినోత్సవం

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలు మానసికంగా ,శారీరకంగా దృఢంగా ఉంటేనే సమకాలీన సామాజిక పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొగలుగుతారని ప్రఖ్యాత కవయిత్రి పాలపర్తి ఇందిరరాణి,(హోస్టన్,యు.యస్ ) వ్యాఖ్యానించారు. విజయవాడ నాస్తిక కేంద్రంలో శనివారం వాసవ్య మహిళా మండలి,హెచ్‌సియల్ ఫౌండేషన్ సంయుక్త అధ్వర యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన. ఇందిరా రాణి మాట్లాడుతూ మహిళలు కుటుంబ. సమాజం వ్యవస్థలో విజయపథం లోకి వెళ్ళాలంటే కీలకంగా మనోస్థయిర్యంతో ఉండాలన్నారు. శారీరకంగా సమర్ధవంతంగా ఉండాలన్నారు. మన దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ఆ సమయంలో కృంగిపోకుండా మానసిక స్థిరత్వాన్ని కల్గి ఉండాలన్నారు. ఆత్మ విశ్వాసాన్ని ఎన్నడూ కోల్పోకూడదని ఆమె అన్నారు. దాని కోసం ఆధ్యాత్మికత లేదా ఏ ఇతర అంశాలపై గాని మనసుని లగ్నం చేయాలన్నారు. మానసిక ఒత్తిడిని జయిండానికి పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని హితవు పలికారు. ఇప్పుడు ఎక్కువగా కౌమారదశలోని బాలికలు,యువతులు విదేశీయతపై అధికంగా తమ ఇష్టతను చూపించడం , దానిని అనుసరించడం చేస్తున్నారు. మన దేశ సంస్కృతి అన్ని దేశాల సంస్కృతి కన్నా అద్వితీయమైనదన్న విషయం మర్చిపోకూడదన్నారు ప్రతి మహిళకు ఏదో ఒక కళ ఉంటుంది,దానిని వెలికి తీస్తే గుర్తింపుతో పాటు ఆదరణ,ఆర్థిక సహకారం వస్తుందన్నారు.తద్వారా ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. ఏ కళలో మనకు ప్రావీణ్యత ఉందో గుర్తించాలని ఆమె అన్నారు. మహిళలు ఖాళీ సమయాల్లో టివి సీరియల్లో,యు ట్యూబ్,ఫేస్ బుక్‌ల్లో సమయం వృధా చేసుకోకుండా వారికి ఏ రంగంపై పట్టు ఉందో దానిపై పట్టు సాధిస్తే కుటుంబానికి ఆర్థికంగా సహకారాన్ని అందించవచ్చని తెలిపారు. కార్యదర్శి,వాసవ్య మహిళా మండలి గోపరాజు రశ్మి సమరం మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి,వెన్నెముకలాంటి వారన్నారు. మహిళ



వాసవ్యమహిళ మండలిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో ప్రసంగిస్తున్నప్రఖ్యాత కవయిత్రి ఇందిరాణి

అవకాశాలను అంది పుచ్చుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వాసవ్య మహిళా మండలి ఎన్నో వృత్తి శిక్షణను కల్పించిందన్నారు. తద్వారా ఆర్థికంగా వారు నిలదొక్కువడమే కాకుండా ఇతరులకు ఒక రోల్‌మోడల్‌గా ఉంటున్నారని ఆమె అన్నారు. హెచ్‌సియల్ ఫౌండేషన్‌తో గన్నవరం మండలం లోని దావాజీగూడె,వాసవ్య క్యాంపస్‌లో టైలరింగ్‌పై శిక్షణ పొందిన వంద మందికి ఈ రోజు సర్టిఫికెట్లను అందచేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు

**హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్**

**పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ తదితరులు**

**హనుమకొండ బ్యూరో, మార్చి 8, ప్రభాతవార్త:** సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతిని కొనసాగించుకోవచ్చునని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ అన్నారు. శనివారం హను మకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యం లో జాతీయ లోక్‌అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, వివి నిర్మలాగీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజం లో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిసు_న్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తి త్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొ న్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామా జిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. శనివారం కాళోజీ కళాక్షేత్రం హనుమకొండలో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌పై అవగాహన కార్యక్రమం లో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సుజయ్‌పాల్ హాజరై మాట్లా డుతూ 'కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోద యోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించు కోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది.

దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్య వర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయ బద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారు అని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభ వస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్ని రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోన్న మహిళలు

## మంత్రి దామోదర రాజనర్సింహ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళలకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. కుటుంబాన్ని, సమాజాన్ని తీర్చి దిద్దుతున్న మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలు కీలకపాత్ర పోషించి, సమాజ గుణాత్మక పురోగాభివృద్ధికి కృషి చేస్తున్నారని మంత్రి కొనియాడారు. లింగ సమానత్వాన్ని సాధించడానికి, మహిళలకు సమాన అవకాశాలను కల్పించడానికి అందరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.



ఆర్‌టిసి బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్ దుర్‌శెట్టి

## ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (అఫ్జల్‌గంజ్), మార్చి 8, ప్రభాతవార్త:** ప్రపంచమహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్ దుర్‌శెట్టితోపాటు ఆర్‌టిసి అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్‌శెట్టి, ఆర్‌టిసి అధికారులతో కలిసి బస్సులో ప్రయాణించారు. అంతకుముందు అత్యు త్తమ ప్రతిభ కనబర్చిన ఆర్‌టిసి ఉద్యోగులను సన్మానించారు. బస్సులో ప్రయా ణిస్తూ ప్రయాణికులతో ముచ్చటించారు. ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంజిబిఎస్ బస్‌స్టేషన్‌లో మహిళా ప్రయాణికులకు గులాబీలు, స్వీట్లు ఇచ్చి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఆర్‌టిసి బస్సులో ఉచితం గా మహిళలు ప్రయాణం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 150 కోట్ల మంది ప్రయాణికులు బస్సులో ప్రయాణించినట్లు చెప్పారు. ఎంజిబిఎస్ బస్‌స్టేషన్ నుండి ఫలక్‌నుమా వరకు మహిళా ప్రయాణికులు, ఆర్‌టిసి మహిళా ఉద్యోగులతో కలిసి బస్సులో ప్రయా ణం చేశారు. నిన్నే(శుక్రవారం) ఆర్‌టిసి ఉద్యోగులకు 2.5 శాతం డిఎ ప్రకటిం చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. కార్యక్రమంలో ఫిషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఇడి రాజశేఖర్, ఆర్‌ఎం శ్రీలత, ఆర్‌టిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

## కరీంనగర్-తిరుపతి రైలును ప్రతిరోజూ నడపాలి

### రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌కు మంత్రి పొన్నం లేఖ

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌కు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు. కరీంనగర్ నుండి తిరుపతి వెళ్లే రైలును ప్రతిరోజూ నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరా రు. కరీంనగర్ టు తిరుపతి.. తిరుపతి టు కరీంనగర్‌కి తిరిగే రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుందని తెలిపారు. ఈ రైలును తాను ఎంపీగా ఉన్న ప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభిం చినట్టు మంత్రి పొన్నం తెలిపారు. ఆ తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కోరుతు న్నామని తెలి పారు. గత పదేళ్లుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు, స్థానిక ఎంపీ బండి సంజ య్‌కి విజ్ఞప్తి చేయడం జరిగిందని పొన్నం కేంద్ర మంత్రికి రాసిన లేఖలో గుర్తు చేశారు. తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులు ఉత్తర తెలంగాణ నుండి తిరుపతి వెళ్లే వారి ప్రయాణికుల సమస్యలు తొలగించి.. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజూ రైలు నడిచేలా చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.

## మహిళ బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా ఇవ్వాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బి.సి. మహిళలకు రాజ్యాధికారం దక్కుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు శనివారం విద్యానగర్ బి.సి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు బి.సి మహిళ నాయకురాలు జాతీయ కన్వీనర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్య హాజరై ప్రసంగిస్తూ పార్లమెంటులో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు జనాభా ప్రకారం సబ్‌కోటా ఇవ్వాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

మహిళ బిల్లులో బి.సి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్థకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్యసభలో లోక్ సభలో కూడా ఆమోదం పొందింది. మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బి.సి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తున్నాం. బి.సి. లంటే చిన్న చూపా? బి.సి. సబ్ కోటా గురించి అసెంబ్లీ లో మొక్కుబడిగా తీర్మాణం చేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా? అని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగం ఉన్న బి.సి. మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడటం అన్యాయమన్నారు.

మహిళ బిల్లులో రాజకీయ రిజర్వేషన్ల తో పాటు విద్యా ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్ల ను ప్రవేశపెట్టాలని కోరారు. రాజకీయ రిజర్వేషన్ల ను పెడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులవుతారన్నారు. కార్యక్రమంలో లక్ష్మి, లతా, మంజువాణి, విజయలక్ష్మి, రేణుకా, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడండి

### అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

### ఆయకట్టు చివరి భూములకు నీరందేలా చూడాలి

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రభాతవార్త, నడిగూడెం, సూర్యాపేట:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ వేసవిలో తాగునీరు, సాగునీరు, విద్యుత్‌కు ఇబ్బందులు రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగే శ్వరరావు కోరారు. శనివారం నల్గొండ కలెక్టర్ కార్యా లయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో ఉమ్మడి నల్గొండ జిల్లా తాగునీరు, ఇరిగేషన్,విద్యుత్ అంశాలపై నిర్వ హించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా, అలాగే పంటలు ఎండిపోకుండా, విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగే విధంగా సంబంధిత శాఖల సీనియర్ అధికారులు మొదలుకొని కిందిస్థాయి అధికారుల వరకు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయి అధికారులందరూ క్షేత్రాలు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఎక్కడ ఎలాం టి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవా లన్నారు. మిషన్ భగీరథ అధికారులు ప్రజలకు తాగునీటి ఇబ్బంది ఏర్పడకుండా ఈ ఎన్ సి స్థాయిలో పూర్తి దృష్టి సారిం చాలన్నారు. తక్షణ తాగునీటి సమస్యలను తీర్చేందుకు అవసరమైతే జిల్లా కలెక్టర్ల వద్ద నిధులు ఏర్పాటు చేసేం దుకు ముఖ్యమంత్రితో మాట్లాడి వెసులు బాటు కల్పిస్తామని, అలాగే ముఖ్యమంత్రితో చర్చించి శాసన సభ్యులకు ఎస్‌డిఎఫ్ కింద నిధులు ఇచ్చేలా చర్చిస్తా మన్నారు. ఇరిగేషన్ కి సంబంధించి ఒక ఎకరం పొలం ఎండిపోకుండా ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందించి పంటలు కాపాడాలన్నారు. ఇంజనీరింగ్ అధికా రులు కాలువలపై పర్యటించాలని, అలాగే వ్యవసాయ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తిరిగి ఎప్పటికప్పుడు నీటి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కింద ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని సరైన విధంగా పర్యవేక్షణ చేసి అందరికీ వచ్చేలా చూడాలని చెప్పారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సమస్యలు రాకుండా ఎల్లప్పుడూ క్షేత్రస్థాయిలోనే తిరిగి తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ మూడు సమస్యలపై మనసుపెట్టి పనిచేయాలని, అదేవిధంగా ప్రజాప్రతినిధులు సైతం మండల స్థాయి అధికారులను వెంట తీసుకుని వెళ్లి గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ వేసవిలో పై మూడు అంశాల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిం చాలని,ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతి నిధులు మనసుపెట్టి పనిచేసే సమన్వ యంతో కృషి చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లా డుతూ తక్షణం తాగునీటి అవసరాలకు జిల్లా కలెక్టర్ల వద్ద ప్రతి జిల్లాకు కనీసం 5 కోట్లు, నల్గొండ జిల్లా విస్తీర్ణం పెద్దగా ఉన్నందున 15 కోట్ల నిధులు ఉంచాలని,ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.అధికారులు ఎక్కడ తాగునీటి సమస్య ఉంటే అక్కడికి వెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్,విద్యుత్ శాఖ అధికారులు వేసవిలో కష్టమైనప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్లు తాగునీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, అందుబాటులో ఉన్న నిధులతో ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉత్పన్న మవుతే వెంటనే ఆ నిధుల ద్వారా పరిష్కరించాలని తెలిపారు. సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలోని తాగునీరు, ఇరిగేషన్, విద్యుత్ పరిస్థితులను సమావేశానికి వివరిస్తూ జిల్లాలో 1775 గ్రామాలు ఉన్నాయని, ప్రతిరోజు 140 ఎంఎల్‌డి తాగునీరు అవసరం ఉందని,విలీన గ్రామాలలో తప్ప ఎక్కడ సమస్య లేదని, అయితే తాగునీటి బోర్లు,చిన్న చిన్న మరమ్మతులకు అలాగే పైపులైన్ మరమ్మతులు తదితర వాటికి ఎస్‌డిఎఫ్ కింద పది కోట్ల 30 లక్షల రూపాయలు కావాలని, జిల్లాలో 26 సమయాత్మక గ్రామాలను గుర్తించినట్లు వెల్లడించారు. విద్యుత్ కు సంబం ధించి సమస్యలు లేవని,సబ్ డివిజన్ వారిగా సమిక్షించి 250 ట్రాన్స్‌ఫార్మర్లు కావాలని గుర్తించడం జరిగిందని, 9 క్విక్ రెస్పాన్స్ టీం వాహనాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మిషన్ భగీరథ ఇఎన్‌సి కృపాకర్‌రెడ్డి, ఇరిగేషన్ ఇఎన్‌సి హరిలాల్, ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ అజయ్‌కుమార్, ఆయా విషయాలపై జరిగిన చర్చ సందర్భంగా వివరాలను తెలియజేశారు.

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్‌తోపాటు, జిల్లా అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



### కాంగ్రెస్ పాలన దేశవ్యాప్తంగా మెప్పు పొందడంతో..

## బిఆర్ఎస్, బిజెపిలకు మింగుడుపడటం లేదు

### కాంగ్రెస్ సీనియర్ నేత అద్దంకి దయాకర్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ మార్కుపాలన దేశవ్యాప్తంగా చర్చజరిగేలా మెప్పు పొందుతుండటంతో బిఆర్ఎస్,బిజెపిలకు మింగుడు పడటంలేదని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ విమర్శించారు. శని వారం గాంధీభవన్‌లో మాట్లాడుతూ అఖిలపక్ష మీటింగ్‌కు హాజరు కాకపోవడం పై బీజేపీ, బీఆర్ఎస్‌లపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్య లపై అఖిలపక్షం పెట్టాలని బిజెపి, బీఆర్ఎస్ లు గతంలో డిమాండ్ చేశాయని ఈరోజు ఎంపీల మీటింగు పెడితే రాలేదని ఆవేదన చెందారు. ఎంపిలతో మీటింగ్ కూడా అఖిలపక్షం లాంటిదే అని ఆయన భాష్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ఎట్లా వ్యవహరించాలని పరిష్కారం కోసం ఎంపీల మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేశారని ఆయన వివరించారు. బిజెపి, బిఆరెస్ హాజరుకాలేదు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం పట్ల బిజెపికి బీఆర్ఎస్ కు చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. మోడీ డైరెక్షన్‌లో నడిచే స్థాయికి బీఆర్ ఎస్ దిగజారిపోయిందని ఆయన ఎద్దేవాచేశారు. కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర వదిలేసి ఔట్ సోర్సింగ్‌లో అల్లునికి, కొడుకుకి ఇచ్చిండు. రెండు పార్టీల డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. సమావేశాన్ని ఎందుకు బైకాట్ చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవు. బిజెపివేసే డ్రామాను బిఆర్ఎస్ వేస్తుంది. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా చర్చకు రావడంతో బిఆర్ఎస్‌కు, బిజెపికి మింగుడు పడటంలేదు. ఒకడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదని అం టడు. ఇంకొకడు ఎమ్మెల్యేలు ఉండరని అంటడు, రెండు పార్టీల నాయకులు ఈర్ష్యతో రాజకీయ కుట్రలు చేస్తున్నారు. గత ప్రభుత్వం లోని రావాల్సిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లతో ధర్నాలు చేయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పాజి టివ్‌గా పోవాలని సిఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారపక్షం, ప్రతిపక్షాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్‌గౌడ్, బండి సాయన్నగౌడ్ ప్రభాకర్‌గౌడ్ తదితరులు

## నీరాకేఫ్, భవనాన్ని తక్షణమే గీత కార్పొరేషన్‌కు అప్పజెప్పాలి

### గౌడజన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** నీరా కేఫ్ ఆనవాళ్లు లేకుండా టూరిజం శాఖ కుట్రలు చేస్తుందని నీరా కేఫ్‌తో పాటు భవనాన్ని వెంటనే కల్లుగీత కార్పొరేషన్‌కు అప్ప జెప్పాలని గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షులు యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ భవనంలో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ సమావేశంలో విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. గౌడ్‌ల ఆత్మ గౌరవంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు ఉండే విధంగా గత ప్రభుత్వం నీరా కేఫ్‌ను ఏర్పాటు చేసిందని దాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఇటీవల కేఫ్ విషయంపై గౌడ సంఘాలు ఆందోళన చేస్తున్న సందర్భంలో నీరా కేఫ్ విషయంలో ఆందోళన చెంద వద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినా టూరిజం శాఖ దూకుడుగా వ్యవహరించడం సరికాదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలను సైతం ధిక్కరిస్తూ టూరిజం శాఖ ఉన్నతాధికారి బినామీకి లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొని భవనాన్ని అప్పజెప్తున్నారని ఆరోపించారు. బహిరంగ టెండర్లకు పిలవకుండా రహస్యంగా ఒప్పందాలు లావా దేవీలు అక్రమార్గంలో డబ్బులు దండు కోవడం కోసం ఒప్పందాలు కుదుర్చుకున్నారని విమర్శించారు. నీరాకేఫ్ భవనంలో గౌడ కులస్తుల ప్రతిమలు తీసివేయడం చెట్లను నరికి వేయడం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరించిన శంకర్‌రెడ్డి టెండర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్న ప్రధాని మోడీ



మహిళా దినోత్సవ సభలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో డాక్టర్ కె.లక్ష్మణ్, లంకల దీపక్‌రెడ్డి, భరత్‌గౌడ్ తదితరులు

### ఏ కాంగ్రెస్ ప్రధాని మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ధైర్యం చేయలేదు..

### 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు మోడీ తీసుకొచ్చారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** అన్నిరంగాల్లో ప్రధాని మోడీ మహిళలను ప్రోత్సహిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బర్కత్‌పురలోని బిజెపి నగర కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవాల్లో ఆయన మాట్లా డుతూ ఏ కాంగ్రెస్ ప్రధాని కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ధైర్యం చేయలేదని, ప్రధాని నరేంద్రమోడీ మాత్రమే లోక్‌సభ, అసెంబ్లీలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేబిల్లు తీసుకొచ్చి ఆమోదింపజేశారని చెప్పారు. మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చేదేశం భారతదేశం. ఫైటర్ విమానాలు నడప డంలో, పైలట్లుగా, స్పేస్ టెక్నాలజీ రూపకల్పనలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. బ్యాంకుల్లో, పోలీసు రంగంలో, రెవెన్యూ, ఉపాధ్యా యులుగా, ఐటీ రంగంలో ఇలా ఏ రం గంలో చూసినా మహి ళలు చాలా నమ్మకం, ధైర్యం, అంకితభావంతో పనిచేస్తున్నారని చెప్పారు. ఆర్మీలోనూ మహిళలకు ప్రధాని మోడీ అవకాశం కల్పించారని, భగభగమండే ఎండలో, ఎముకలు కొరికే చలిలో కూడా దేశ సరిహద్దుల్లో ఎకె-47 పట్టుకుని మహిళా జవాన్లు పహారా కాస్తున్నారని చెప్పారు.

రాజకీయ రంగంలో కూడా మహిళలు ముందు ఉండాల్సిన అవసరం ఉందని, వార్డు మెంబర్ నుంచి పార్లమెంటు సభ్యుల వరకు రిజర్వే షన్లు కల్పించేందుకు ప్రధాని నరేంద్రమోడీ నడుం బిగించారని చెప్పారు. 'వ్యవసాయ రంగంలో మహిళలను పోత్సహించేందుకు డ్రోన్ దీదీ పథకం ద్వారా డ్రోన్లను అందించారు. రాజకీయ నాయ కుల ఓటుబ్యాంకు రాజకీయాల కారణంగా ముస్లిం మహిళలకు అనేక హక్కులు ఉండేవి కావు. త్రిపుల్ తలాక్‌ను రద్దుచేసే ధైర్యం ఏ ప్రభుత్వం చేయలేదు. నరేంద్రమోడీ మాత్రం ధైర్యంగా ముందుకొచ్చి, త్రిపుల్ తలాక్‌ను రద్దుచేసి, ముస్లిం మహిళల కళ్లల్లో ఆనందం చూశారు. దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అబ్దుల్‌కలామ్‌ను రాష్ట్ర పతిని చేసిన ఘనత బిజెపిది. గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత మోడీదే. మహిళలు ఎవరూ భయ పడొ ద్దని, గట్టిగా నిలబడాలనేదే ప్రధాని నరేంద్రమోడీ ఆకాంక్ష. దేశంలో మోడీ ప్రధానమంత్రి అయ్యాక ఉగ్రవాదం, తీవ్రవాదం అనే మాట వినిపించట్లేదు. ఆయన వచ్చాక జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపు తున్నారు. 370 అధికరణ తీసేశాం. ఎలాంటి ఘర్షణ లేకుండా అయోధ్యలో భవ్యమైన, దివ్య మైన రామమందిరాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించు కున్నామన్నారు. పొదుపు సంఘాలకు రూ.20 లక్షల వరకు రుణాలు ఇస్తూ కేంద్రం మహిళలను ప్రోత్స హిస్తోందని ఆయన అన్నారు. కార్యక్ర మంలో ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్, బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి, సికిందరాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ తదితరులు పాల్గొని మాట్లాడారు.



### ఎఐ సాయంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

## స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ

### ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** కృత్రిమ మేధస్సు(ఏఐ) సాయంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 'స్కిల్ డెవలప్‌మెంట్'లో శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ బోధనా సామర్థ్యాలను మరింత పెంపొందించుకునేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తామన్నారు. శనివారం సచివాలయంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో కోణం ఫౌండేషన్ నిర్వాహకులు సందీప్ కుమార్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య(పిపిపి) విధానంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఏఐ సిటీ'ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీని కూడా ప్రారంభించబోతున్నారు. నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠ శాలల్లో చదివే విద్యార్థులకు ఏఐ సాయంతో ఉచితంగా స్కిల్ డెవలప్‌మెంట్ లో శిక్షణ ఇస్తున్న ఫౌండేషన్ సేవలను అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ ఫౌండేషన్ సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడిన సందీప్ కుమార్ పుట్టిన ఊరిని మర్చిపోకుండా ఫౌండేషన్ తరఫున అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ పాల్గొన్నారు.

## 33 సెలక్షన్ గ్రేడ్ కలెక్టర్ పోస్టులకు త్వరలో జిఓ జారీ

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ పోస్టులకు త్వరలో ప్రభుత్వం జీవో జారీ కానుంది. సుదీర్ఘ కాలంగా నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియ మొదలు పెట్టేందుకు మార్గం సుగమం అయింది. సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ 33 పోస్టులను ఆమో దిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రెవెన్యూ శాఖలో ఒక కొత్త అధ్యాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారం భించారని ఆయన కొనియాడారు. చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ దశాబ్దాలుగాగా డిమాండ్ చేస్తున్న ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిష్కరించారని కృతజ్ఞతలు తెలిపారు.

# నిమ్స్‌లో విజయవంతంగా గుండె మార్పిడి

### ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్స.. కోలుకుంటున్న రోగి

### డాక్టర్లను అభినందించిన వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహా

### అవయవదానంపై అవగాహన కల్పించాలని వైద్యులకు సూచన

**హైదరాబాద్ (పంజగుట్ట), మార్చి 8, ప్రభాతవార్త:** తీవ్రమైన గుండె జబ్బుతో బాధపడుతున్న 19 యేళ్ల యువకుడికి, నిమ్స్ డాక్టర్లు పునర్జన్మను ప్రసాదించారు. రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెడ్ అయిన మరో యువకుడి గుండెను, ఈ 19 యేళ్ల హైదరాబాద్ యువకుడికి విజయ వంతంగా ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగం హెచ్‌వోడీ, డాక్టర్ అమరేశ్ బాబు నేతృత్వంలోని డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ టెక్నీషియన్ల బృందం శుక్రవారం శస్త్ర చికిత్సను పూర్తి చేసింది. హైదరాబాద్ కు చెందిన పూజారి అనిల్‌కుమార్ కొంత కాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. నిమ్స్ హాస్పిటల్‌లో హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం జీవన్ దాన్‌లో రిజిస్టర్ చేసుకున్నాడు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన 24 ఏండ్ల యువకుడు, హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం బ్రెయిన్‌డెడ్ అయ్యాడు. అతని కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు వచ్చారు. ఆ యువకుని బ్లడ్ గ్రూపునకు, అనిల్‌కుమార్ బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయింది. దీంతో హార్ట్‌ను నిమ్స్‌కు తరలించి, డాక్టర్ అమరేశ్ బాబు నేతృత్వంలోని టీమ్ అనిల్‌కుమార్‌కు అమర్చింది.

ఆరోగ్యశ్రీ కింద అనిల్‌కుమార్‌కు ఉచితంగా అవయవమార్పిడి చికిత్స చేశామని, ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప వివరించారు. నిమ్స్‌లో గతేడాది 62 మందికి కిడ్నీ, నలుగురికి లివర్, ఇద్దరికి హార్ట్, ఒకరికి లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేశామని, ఈ ఏడాది 16 మందికి కిడ్నీ, ఒకరికి లివర్, ఒకరికి హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేశామన్నారు. ( 2024, 2025లో కలిపి మొత్తం 87 ట్రాన్స్‌ప్లాంటేషన్లు)గతేడాది నిమ్స్‌లో ఒక వ్యక్తికి హార్ట్, లంగ్ రెండూ ఒకేసారి ట్రాన్స్‌ప్లాంట్ చేశామని బీరప్ప తెలిపారు.

దేశంలోని ప్రభుత్వ దవాఖాన్లలో, ఒక్క నిమ్స్‌లో మాత్రమే ఇలా ఒకేసారి హార్ట్, లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. నిమ్స్ డాక్టర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. అవయవమార్పిడి శస్త్రచికిత్స తర్వాత కూడా పేషెంట్ల బాగోగులను పర్యవేక్షి ంచాలని, వారికి అవసరమైన వైద్య సేవలను కొనసాగించాలని ఆయన సూచించారు. నిమ్స్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవలను మరింత విస్తరించాలని, ఇందుకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గాంధీ హాస్పిటల్‌లో త్వరలోనే అధునాతన ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. యువకుడికి గుండెన్ దానం చేసిన డోనర్ కుటుంబసభ్యులను మంత్రి అభినందించారు.

మరొకరికి పునర్జన్మను ప్రసాదించే అవయవాలను మట్టిలో వృథాగా కలిసిపోనియొద్దన్నారు.అవయవదానం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, ఇందుకోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జీవన్‌దాన్ ఇంచార్జ్, డాక్టర్ భూషణ్ రాజు మంత్రి సూచించారు.అవయవ మార్పిడి విషయంలో అవకతవకలకు పాల్పడే ప్రైవేటు హాస్పిటళ్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు.అవయవదానానికి సంబంధించిన కొత్త నిబంధనలను అమలు చేయబోతున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అవయవాల అక్రమ రవాణా, సేకరణ, మార్పిడికి కఠిన శిక్షలు పడేలా కొత్త నిబంధనలు ఉండబోతున్నాయన్నారు.

**అత్యవసర గుండెమార్పిడి కోసం నగరంలో గ్రీన్‌ఛానల్ ఏర్పాటు**

అత్యవసర గుండె మార్పిడి కోసం ఎదురుచూస్తున్న రోగి కోసం ఎల్బీ నగర్‌లోని కామినేని హాస్పిటల్ నుండి జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్‌కు కాడవర్ హార్ట్‌ను గ్రీన్ కారిడార్ ద్వారా తీసుకువచ్చారు!జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్, జీవన్‌ధన్ తెలంగాణ సహకారంతో, గ్రీన్ ఛానల్ ఉపయోగించి నాగోల్ నుండి జూబ్లీహిల్స్‌కు మెట్రో రైలు ద్వారా గుండెను రవాణా చేయడానికి వీలు కల్పించడంతో సమయానికి చేరుకోవడం జరిగింది. ప్రాణాలను కాపాడే మార్పిడి కోసం సకాలంలో అవయవ డెలివరీ యొక్క ప్రాముఖ్యతను ఈ ప్రయత్నం నొక్కి చెబుతుంది.కామినేని హాస్పిటల్ నుండి ప్రారంభమై రాత్రి 07:45 గంటలకు అంబులెన్స్ ద్వారా మెట్రో నాగోల్కు రాత్రి 08:00 గంటలకు తీసుకువచ్చారు. గ్రీన్‌ఛానల్ ఏర్పాటు చేయడంతో సకాలంలో ఆసుపత్రికి చేరుకోవడం జరిగింది. 49 సంవత్సరాల రైతులు ఇంట్లో తలతిరిగి పడిపోయాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించినా ప్రయోజనం లేకపోయింది.దీంతో అవయవ దానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. అదే సమయంలో 44 సంవత్సరాల పురుషుడు, వ్యాపారం, వివాహితుడు, 3 మంది పిల్లలు.: తీవ్రమైన ఎల్వీ పనిచేయకపోవడం గుండె వైఫల్యంతో డైలేటెడ్ కార్డియోమయోపతికి గురయ్యాడు.ఫిబ్రవరి 19 నుండి



అతని పరిస్థితి మరింత దిగజారి రెండుసార్లు అడ్మిట్ అయింది.శుక్రవారం అతన్ని డిశ్చార్జ్ చేశారు, మళ్ళీ శనివారం అతని పరిస్థితి విషమంగా ఉండటంతో ఇంట్యూబేట్ చేయించుకున్నారు.

మార్పిడి చేయకపోతే అతను బ్రతకలేదని డాక్టర్లు నిర్ధారించారు. దీంతో రైతు కు సంబంధించిన అవయవం జీవన్‌ధాన్ ద్వారా అతనికి అమర్చే ప్రయత్నం విజయవంతంగా జరిగింది. అయితే నగరంలో విపరీతమైన ట్రాఫిక్ కారణంగా గుండె ఆసుపత్రికి చేరే సమయానికి కనీసం 5 నుండి 6 గంటలు పడుతుంది, అయితే వ్యవధి గ్రహీత పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. దీంతో గ్రీన్‌ఛానల్ ద్వారా సకాలంలో జూబ్లీహిల్స్‌లోని ఆసుపత్రికి తీసుకువచ్చారు.

# ‘23’ టీజర్ లాంచ్

మల్లేశం, 8 ఎ.ఎం. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 23తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేయడం ద్వారా ప్రమోషన్లను ప్రారంభించిన మేకర్స్ టీజర్ని లాంచ్ చేశారు. 1991 సుండూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం, 1997 జూబ్లీ హిల్స్ కార్ బాంబు పేలుడు.. ఈమూడు సామూహిక హత్యల నేపథ్యంలో 23 టీజర్ గ్రిపింగ్ నెరేటివ్‌ని ప్రజెంట్ చేసింది. ఇది న్యాయం కోసం పోరాటం, విషాదాల యొక్క భావోద్వేగ, సామాజిక ప్రభావం, చరిత్రను రూపొందించిన హింస యొక్క కఠినమైన వాస్తవాలను అన్వేషిస్తుంది. రాజ్ ఆర్ యొక్క నైపుణ్యం అతని రచన, దర్శకత్వం రెండింటిలోనూ స్పష్టంగా కనిపిస్తుంది, మూడు విభిన్న కథలను సమర్థవంతంగా బ్లెండ్ చేశాడు, ప్రతి ఒక్కటి శక్తివంతమైన, భావోద్వేగాలతో నిండి ఉంది. ఈ కథనాలను లోతుగా చిత్రీకరించే అతని సామర్థ్యం నిజంగా అద్భుతమైనది. ప్రధాన నటులు బలమైన నటనను ప్రదర్శించారు, వారి పాత్రలకు ప్రామాణికతను తీసుకువచ్చారు. సన్నీ కూరపాటి అద్భుతమైన సినిమాటోగ్రఫీ, మార్క్ కె రాబిన్ అద్భుతమైన స్కోర్‌కథనాన్ని మరింత ఎఫెక్టివ్‌గా ప్రజెంట్ చేశాయి . నిర్మాతలు త్వరలో సినిమా విడుదల తేదీని అనౌన్స్‌చేశారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు రాజ్ రాచకొండ మాట్లాడుతూ, మంచి యాక్టర్స్ దొరకడం ఒక అదృష్టం. నాకు మల్లేశంలో అలాంటి మంచి యాక్టర్స్ దొరికారు. ఆ యాక్టర్స్ అందరికీ మంచి బ్రేక్స్ వచ్చాయి. అనన్య, దర్శి, పుష్పలో కేశవ అందరూ చాలా మంచి సినిమాలు చేస్తున్నారు. 23 సినిమాకి కూడా అలాంటి మంచి యాక్టర్స్ దొరికారు. మలయాళీ సినిమాలకు ధీటుగా పెర్ఫామ్ చేసే యాక్టర్స్ దొరకడం నిజంగా అదృష్టం.




# ‘కోర్టు’ ప్రి రిలీజ్ అండ్ ట్రైలర్

నేచురల్ స్టార్‌నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన మా డైరెక్టర్స్‌కి థాంక్యూ సో మచ్. ఈ సినిమా గురించి ఒక విషయం బలంగా చెబుతున్నాను. 14న ఈ సినిమాని మీరు మిస్ అవ్వకండి. మాకేదో సక్సెస్ రావాలని కాదు. తెలుగు మార్చి14న థియేటర్స్‌లో కలుద్దాం అన్నారు. సినిమాలలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, కోర్ట్ పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, అందరికీ కంగ్రాట్స్. ఇది ఒక స్పెషల్ ఈవెంట్ లా ఉంది. అందరిలో ప్యాషన్ కనిపిస్తోంది అన్నారు. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, కోర్ట్ ట్రైలర్ చాలా గ్రిప్పింగా ఉంది. సినిమా కూడా అంతే ఎంగేజింగ్‌గా ఉంటుందని భావిస్తున్నాను. నాని వాల్ పోస్టర్ సినిమా ద్వారా నన్ను డైరెక్టర్‌గా పరిచయం చేశారు.. ఆయన గత సినిమాలు ఎంత సక్సెస్ అయ్యాయో ఈ సినిమా కూడా అంత పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను. నాని నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. నాని వల్లే ఈరోజు ఒక యూనివర్స్ క్రియేట్ చేయగలుగుతున్నాను అన్నారు. డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ, కోర్ట్ ట్రైలర్ చాలా ప్రామెసింగ్‌గా వుంది. సినిమా అద్భుతంగా వచ్చిందని పిస్తోంది. నాని ఈ సినిమా గురించి చాలా చెప్పేవారు. ట్రైలర్ చూసిన తర్వాత ఆయన ఎందుకు అంతలా చెప్పారో అర్థమైయింది. డైరెక్టర్ రామ్ జగదీశ్ నానిని నీడలో వున్నారు.



యాక్టర్ ప్రియదర్శి మాట్లాడుతూ, నాని అన్న థాంక్యూ సో మచ్. బలగం తర్వాత ఎలాంటి సినిమా చేయాలి అని ఆలోచిస్తున్నప్పుడు ఈ సినిమా చేయమని చెప్పారు. మా టీమ్ అంతా ఇక్కడ ఉండడానికి ముఖ్య కారణం నాని అన్న. ఈ



నిజ జీవితాన్ని, నా సినీ జీవితాన్ని పంచుకుని నాకు విజయం అందించిన నా హీరోయిన్స్ అందరికీ, యావన్మంది మహిళలకు చేతులు ఎత్తి నమస్కరిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.
- చిరంజీవి

# ‘జటాధార’లో సోనాక్షి సిన్హా

సూపర్ నేచురల్ థ్రిల్లర్ జటాధార మూవీతో హీరోయిన్ సోనాక్షిసిన్హా తెలుగులోకి పరిచయం అవుతున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె కొత్త పోస్టర్‌ను రివిల్ చేశారు మేకర్స్. ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌లో యాక్షన్, మిస్టరీతో కూడిన పవర్‌ఫుల్ అవతార్‌లో కనిపించనున్నారు. హీరామండిలో ఆమె పవర్‌ఫుల్ పాత్ర తర్వాత, సోనాక్షి పౌరాణికాలు, యాక్షన్, అతీంద్రియ అంశాలను బ్లెండ్ చేసే పాన్‌ఇండియా చిత్రం జటాధారతో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధంగాఉంది. జటాధార ప్రయాణం ఫిబ్రవరి 14న హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ ముహూర్త వేడుకతో ప్రారంభమైంది, దీనికి పరిశ్రమలోని ప్రముఖులు హాజరయ్యారు. ఇప్పుడు, టీం మోంట్ అబూ అడవుల్లోకి వెళుతోంది, అక్కడ మోకా స్టూడియోస్‌లో సినిమా ఆధ్యాత్మిక ప్రపంచాన్ని జీవం పోయడానికి ఒక అద్భుతమైన అడవి సెట్ నిర్మించింది. ఈ చిత్రం స్కేల్, ఎపిక్ జర్నీ హైఆక్టేన్ యాక్షన్‌లో విజువల్ అద్భుతమైన అనుభవాన్ని హామీ ఇస్తుంది. సుధీర్ బాబు లీడ్ రోల్ నటిస్తున్న ఈ చిత్రానికి నూతన దర్శకుడు వెంకట్ కళ్యాణ్ దర్శకత్వం వహించగా, జీ స్టూడియోస్ ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రేరణ అరోరా, అరుణ అగర్వాల్, శివిన్ నారంగ్ నిర్మించారు.






# ‘కర్మ స్థలం’ మోషన్ పోస్టర్

రాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ సుబ్రహ్మణ్య నిర్మాణంలో రాకీ షెర్మన్ తెరకెక్కించిన చిత్రం ‘కర్మ స్థలం’. ఈ సినిమాలో బిగ్ బాస్ ఫేమ్ అర్చన(వేద), మితాలి చౌహాన్, వినోద్ అల్వా, కలకేయ ప్రభాకర్, బాలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించారు. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను హీరో ఆకాష్ పూరి రిలీజ్ చేశారు. ముఖ్య అతిధులుగా ఆకాష్ పూరితో పాటు మరో హీరో విజయ్ శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ పూరి మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇక్కడికి రావడం చాలా ఆనందంగా వుంది.“కర్మస్థలం” అనే టైటిల్ చాలా బాగుంది. మోషన్ పోస్టర్ కూడా బాగుంది. చెప్పాలంటే నేను కూడా అమ్మవారి భక్తుడిని. ఇలా అమ్మవారి గురించి సినిమా రావడం సువర్ ఎక్స సైటింగ్.ఈ మధ్య హనుమాన్, కార్తికేయ, కాంతారా ఇలాంటి సినిమాలని ఆడియన్స్ బాగా సపోర్ట్ చేస్తున్నారు. బాగున్న సినిమాలను మన తెలుగు ఆడియన్స్ ఎపుడు ముందుండి ముందుకి తీసుకెళ్తారు. ఈ సినిమానిని కూడా ముందుకు తీసుకెళ్తారు. ప్రొడ్యూసర్‌కి హాట్స్ ఆఫ్ ఇలాంటి యంగ్ డైరెక్టర్స్‌కి ఛాన్స్ ఇచ్చినందుకు.నేను కర్మని నమ్ముతాను. మనం మంచి చేస్తే మంచి జరుగుతుంది అలానే చెడు చేస్తే చేడు జరుగుతుంది అని నమ్ముతాను. ఇలాంటి కథ చేయాలి అని నాకు వుంది.టీం అందరికి ఆల్ ది బెస్ట్. అన్నారు. విజయ్ శంకర్ మాట్లాడుతూ, “నన్ను ఇక్కడికి ఆహ్వానించినందుకు చాలా థాంక్స్. “కర్మస్థలం” అనే టైటిల్‌లోనే ఒక రోయాలిటీ వుంది. మైండ్‌లోకి వెళ్లిపోయే టైటిల్. వచ్చే దారిలో ఈ సినిమాకి సంబంధించిన కంటెంట్ చూస్తూ వచ్చాను. చాలా బాగుంది అన్నారు. నటుడు సతీష్ సరిపల్లి మాట్లాడుతూ, “కర్మస్థలి కన్నా ముందు కుంభస్థలి చేసాం. మొదట అది చేసిన తరువాత కర్మస్థలం వచ్చింది. నేను ఎంట్రీ అయినప్పుడు చాలా చిన్న ప్రాజెక్ట్. చిన్నగా స్టార్ట్అయ్యి ఇంత పెద్ద ప్రాజెక్ట్‌గా తీర్చిదిద్దారు. ఒక సీక్రెట్ ఏంటి అంటే ఇందులో రాకీ కూడా ఒక మంచిరోల్ చేసారు, డైరెక్షన్ చేస్తూ కూడా. ఇపుడే స్టార్ట్‌చేసాం ఇంకా చాలా కంటెంట్ వుంది. అందరికి ఈ సినిమా నచుతుంది అని నమ్ముతున్నాను అన్నారు. హీరోయిన్ మిథాలీ చౌహాన్ మాట్లాడుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు డైరెక్టర్ రాకీకి థాంక్స్. ఈ క్యారెక్టర్ చేయడం వాళ్ళ మంచి అప్రిసియేషన్స్ వస్తాయి అని అనుకుంటున్నాను. చాలా థాంక్స్. అన్నారు. నటుడు క్రాంతి కిల్లి మాట్లాడుతూ, ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు చాలా థాంక్స్. అలానే చావా, రజాకార్ ఇలా కొన్ని సినిమాలు మన సనాతన ధర్మం గురించి మన హిందూ ధర్మం గొప్పతనాన్ని చెప్పాయి. నేను చిన్నపాటి నుంచి చదువుకున్న దాంట్లో తెలియని ఎన్నో కథలను సినిమాలు చూసి తెలుసుకున్నాను.



# ‘ల్యాంప్’ ప్రి రిలీజ్ ఈవెంట్

వినోద్ నువ్వుల, మధుప్రియ, కోటి కిరణ్, అవంతిక, నాగ్ రజినీరాజ్, నాగేంద్ర సీహెచ్, వైవీ రావు కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా ల్యాంప్. ఈ చిత్రాన్ని చరిత సినిమా ఆర్ట్స్ బ్యానర్ పై జీవీఎన్ శేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఎస్ జనార్ధన్ రెడ్డి, పి.నవీన్ కుమార్ రెడ్డి కో ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు. రాజశేఖర్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ల్యాంప్ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ప్రి రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నటుడు నిర్మాత మురళీమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ, ల్యాంప్ సినిమా కంటెంట్ బాగుంది. సినిమా బాగుంటుందనే అనిపిస్తోంది. ఈ రోజు తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న చిత్రాలకు ఆదరణ లేక చీకటి అలుముకుంది. ఇలాంటి చీకట్లనుపోగొట్టి వెలుగు నింపే దీపం ఈ ల్యాంప్ సినిమా కావాలి. సినిమా టీమ్ అందరికీ ఆల్‌దిబెస్ట్ అన్నారు. నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, ల్యాంప్ సినిమా విజువల్స్, మేకింగ్ బాగున్నాయి. సినిమా తప్పకుండా మంచి సక్సెస్ కావాలి. చిన్న చిత్రాలు ఆదరణ పొందితేనే కొత్త టాలెంట్ పరిశ్రమకు వస్తుంది. నా బెస్ట్ విశెస్ ల్యాంప్ సినిమా టీమ్‌కు అందిస్తున్నా అన్నారు. నిర్మాత లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ, ల్యాంప్ సినిమా గురించి నాకు తెలుసు. ఈ సినిమా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఒక చిన్న సినిమా మంచి రిలీజ్‌కు రావడమే సక్సెస్. ఈ ల్యాంప్ సినిమా థియేటర్స్‌లో ప్రేక్షకుల ఆదరణ పొంది ఈ టీమ్ అందరికీ విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత రామసత్యనారాయణ మాట్లాడుతూ ల్యాంప్ సినిమా బ్యానర్‌లో గతంలో ఏడు చేపల కథ సినిమా వచ్చింది. ఆ సినిమా కొన్న డిస్ట్రిబ్యూటర్స్ అందరూ లాభాలు చూశారు. ఈ ల్యాంప్ సినిమా కూడా అలాగే సక్సెస్ కావాలి. 150 థియేటర్స్‌లో రిలీజ్ అవుతున్న ల్యాంప్ సినిమా ఇప్పటికే సక్సెస్ అయినట్లు అనిపిస్తోంది అన్నారు. నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, ఈ రోజు ఇండస్ట్రీలో పెద్ద పొజిషన్‌లో ఉన్న దర్శకులు, నిర్మాతలు, నటీనటులు అందరూ చిన్న చిత్రాలతో పరిచయం అయినవారే. మంచి సక్సెస్ అయి చిన్న చిత్రాలకు హుషారు తీసుకురావాలి అన్నారు. దర్శకుడు రాజశేఖర్ రాజ్ మాట్లాడుతూ, ల్యాంప్ సినిమా మేకింగ్‌లో ఎన్నో కష్టాలు పడ్డాం. చాలాసార్లు ఈ దీపం ఆరిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్నో తుఫానులు గాలి వానలు వచ్చాయి. అయినా ఈ మూవీని కాపాడుకుంటూ వచ్చాం.



# ‘కీప్ ది ఫైర్ అలైవ్’ షార్ట్ ఫిల్మ్

లైంగిక వేధింపులపై విప్లవాత్మకమైన వినూత్నమైన ప్రయత్నమే “కీప్ ది ఫైర్ అలైవ్”. ఇది 1 నిముషం 25 సెకండ్ల షార్ట్ ఫిల్మ్ మాత్రమే కాదు అందరిని ఆలోచింప జేసే అద్భుతమైన దృశ్య కావ్యం. యదార్థ సంఘటనలపై స్పృహ కల్పించి, రేపటి తరాన్ని మేలుకొల్పే సారాంశం. ఈ ప్రేక్షక సమాజం తనవైపు చూసి ఆలోచించే కంటెంట్ ఉంది కాబట్టే బ్యూటిఫుల్ హీరోయిన్ సంయుక్తను ఈ షార్ట్ ఫిల్మ్ ఆకర్షించింది. అందుకే కె ప్రఫుల్ చంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ షార్ట్ ఫిల్మ్‌ను సంయుక్త ప్రెజెంట్ చేయడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా రచయిత దర్శకుడు కే ప్రఫుల్ చంద్ర మాట్లాడుతూ, నిత్యం మన చుట్టూ జరిగే చాలా విషయాలు మన కోపానికి కారణం అవుతాయి. వాటిలో లైంగిక వేధింపులకు సంబంధించిన విషయాలు బాధతో పాటు కోపాన్ని కలిగిస్తాయి. వాటిని అధిగమించాలంటే కఠినమైన చట్టాలు తీసుకొస్తే సరిపోతుందా అంటే కచ్చితంగా కాదు. వీటి కన్నా స్పృహ అత్యంత ముఖ్యమైనది. మనందరం మనుషులం. ఎవరితో ఎలా ప్రవర్తించాలో మనకు తెలుసు. కానీ మారుతున్న కాలంతో పాటు మనం కొన్ని విలువలు మర్చిపోయాము. మళ్లీ మనుషులుగా మనమంతా ఒకే తాటిపై నిలబడితే ఎలాంటి అరాచకాలకు తావుండదు. కచ్చితంగా రేపటి కోసం ఒక అడుగు అందరమూ వేయాలి. అప్పుడే మార్పు మొదలవుతుంది. భారతదేశానికి స్వతంత్రం కావాలి అని 1743లో మొదట కోరిన వ్యక్తి 1947లో స్వతంత్రం వచ్చిన తర్వాత దాన్ని ఆస్వాదించలేదు కానీ ఆయన ఆశయం నెరవేరింది. అలాగే సమాజంలో మార్పు కోసం ఈరోజు మనము ఒక అడుగు వేయాలి. ఆ మార్పు ఫలాలు భవిష్యత్ తరాలు కచ్చితంగా అనుభవిస్తాయి. అనే పాయింట్‌తో ఈ లఘు చిత్రాన్ని తెరకెక్కించాము అన్నారు. ఈ షార్ట్ ఫిలింకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన మోర్య ఇలా అద్భుతమైన ఫ్రేమ్స్ పెట్టారు. ఒక చిత్రకారుడి పెయింటింగ్‌ల ప్రతి సన్నివేశాన్ని అద్భుతంగా చూపించారు. చేరుబ్ శిర్షత్ అందించిన సంగీతం ప్రతీ సన్నివేశానికి ప్రాణం పోసింది. గ్యారేజ్ స్టూడియోలో ఎడిటింగ్, విఎఫెక్స్ చేసినట్లు చెప్పారు. ఈ షార్ట్ ఫిలిం ఇంత అద్భుతంగా రూపుదిద్దుకోవడానికి షేక్ హాసన్, అంకిత్ సిద్ధార్థ, సఫా, వినోదుల కృషి ఎప్పటికీ మరువలేనిది. కృషి చెన్నోజు చేసిన లోగో డిజైన్ కథలోని ప్రాణాన్ని ఆవిష్కరించినట్లు ఉందన్నారు. లక్షిత్, చైతన్య డీఐ వర్క్ చాలా బాగుంది అన్నారు.




# ‘21న ‘కిస్ కిస్ కిస్సిక్’ రిలీజ్

మచ్ అవైటెడ్ హిందీ ఎంటర్‌టైనర్ పింటుకి పప్పీ మార్చి 21న హిందీ వెర్షన్‌తో పాటు తెలుగు, తమిళం, మలయాళం కన్నడ భాషలలో “కిస్ కిస్ కిస్సిక్” గా విడుదల కానుంది. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో గ్రాండ్ రిలీజ్ చేయనుంది. ఈ చిత్రం ట్రైలర్ మార్చి 8న విడుదల కానుంది. లవ్, కామెడీ, యాక్షన్‌తో కంప్లీట్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ చిత్రం పింటు అనే తుంటరి కుర్రాడి ప్రేమ, జీవితంలోని ఊహించని మలుపులను నావిగేట్ చేస్తూ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా వుండబోతోంది. ఎమోషన్, నవ్వులు, సర్ ప్రైజ్‌లతో రోలర్‌కోస్టర్‌గా ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. నిర్మాత విధి ఆచార్య తన ఉత్సాహాన్ని తెలియజేస్తూ పింటుకి పప్పీ గురించి మేము చాలా గర్వపడుతున్నాము. ఇది అద్భుతమైన తారాగణం, టీంని ఒకచోట చేర్చింది మేము సృష్టించిన మాయాజాలాన్ని ప్రేక్షకులు ఎక్స పీరియన్స్ చేయడానికి ఎదురు చూస్తున్నాం” అన్నారు. ఈ చిత్రం శుశాంత్, జాన్యా జోషి, విధిని పరిచయం చేస్తుంది, వీరితో పాటు విజయ్ రాజ్, మురళీ శర్మ, సునీల్ పాల్, అలీ అస్గర్, అజయ్ జాదవ్, పూజా బెనర్జీ, అదితి సన్వాల్, రియా ఎస్. సోని, ఊర్వశి చౌహాన్, ప్యుమోరి మెహతా దాస్, ముక్తేశ్వర్ ఓఝా, గణేష్ ఆచార్య వంటి కీలక తారాగణం కూడా ఉంది. విధి ఆచార్య (వి2ఎస్ ప్రొడక్షన్) నిర్మించి, శివ్ హారే రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రం మార్చి 21, 2025న గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది.



# ‘జాక్’ నుంచి ఫస్ట్ సింగిల్

బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న చిత్రం ‘జాక్ కొంచెం క్రాక్’. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్‌తో అంచనాలు పెరిగాయి. ఫుల్ లెంగ్త్ ఎంటర్టైన్మెంట్‌తో పాటుగా ఏదో కొత్త పాయింట్‌ను చెప్పబోతోన్నారని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. ఇక ఇప్పుడు మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. ‘పాబ్లో నెరుడా’ అంటూ హుషారుగా సాగే ఈ ఫస్ట్ సింగిల్‌ను వనమాలిరచించారు. అచ్చు రాజమణి బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఇక జానీ మాస్టర్ కొరియోగ్రఫీ మరింత అట్రాక్షన్‌గా నిలిచింది. కలర్ ఫుల్‌గా కనిపించే ఈ పాటకు బెన్నీ దయాల్ వాయిస్ అద్భుతంగా సెట్ అయింది. సిద్దు నుంచి ఎనర్జిటిక్ సాంగ్‌ను చిత్రయూనిట్ రిలీజ్ చేసి అతని అభిమానుల్ని ఆకట్టుకుందని చెప్పొచ్చు. హీరో పరిచయం గీతంతో అంచనాల్ని మరింతగా పెంచేసినట్టు అయింది. సిద్ధు జొన్నలగడ్డకు జోడిగా ఈ చిత్రంలో వైష్ణవి చైతన్య నటించారు. అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రబ్యానర్ మీద బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఏప్రిల్ 10న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.



# గర్భాశయ వ్యాక్సిన్ ఉచితం



మనదేశంలో ప్రతి ఎనిమిది నిమిషాలకో మహిళ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో చని పోతున్నట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. ఈ లెక్కన లక్షలమంది తమ తల్లులను కోల్పోతున్నారు. ఇంతటి ప్రాణాంతక సమస్యపై ప్రభుత్వం, ముఖ్యంగా వైద్యరంగం మరింత చొరవ చూపాలి. 9–14 సంవత్సరాల మధ్య వయసులో అమ్మాయిలు వ్యాక్సిన్లు తీసుకోవడం ద్వారా ఈ సమస్యను దూరం చేస్తే ఆస్కారం ఉన్నా, ఈ విషయంపై అందరికీ అవగాహన లేదు. వ్యాక్సిన్ అందరికి క్యాన్సర్ చికిత్సలు అందించే కేంద్రాలు ఏర్పాటుతో పాటు నివారణ విధానాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. అందరూ సమన్వయంతో సాగితే మనదేశం నుంచి చాలా వరకు క్యాన్సర్‌ను తరిమేయవచ్చు. సీనియర్ గైనకాలజిస్ట్ ఉన్న నేను మహిళల్లో క్యాన్సర్ సమస్యలు. తీవ్ర స్థాయిలో 2009 నుంచి అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కళాశాలలు, పొదుపు సంఘాలు ఇలా విభిన్న వేదికలపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ల ద్వారా, ప్లకార్డులతో ప్రదర్శనలతో అవగాహనకు ప్రయత్నించి 2022లో తెనాలి పట్టణాన్ని నమూనాగా తీసుకుని 40 వార్డుల్లో 3000 మందికి పాప్ స్మియర్ పరీక్షలు ఉచితంగా చేశాం. 20 మంది క్యాన్సర్ బాధితులను, మరో 22 మందికి క్యాన్సర్ వచ్చే ముప్పు ఉన్నవారు (హై రిస్క్)గా గుర్తించి చికిత్సలకు సిఫార్సు చేశాం. ఈ నివేదికను సమగ్ర డేటాతో అప్పట్లో తెనాలి పురపాలక సంఘ ఆరోగ్య పరిస్థితి, రాష్ట్ర వైద్యఆరోగ్య వైద్యం పంపాం. ఒక్క చిన్న ప్రయత్నానికి ఇంతటి ఫలితం వచ్చినప్పుడు పని ప్రభుత్వం ఆధ్వర్యంలో సమగ్రంగా జరిగితే కచ్చితంగా క్యాన్సర్ బారిన పడకుండా ఏంభమందిని మనం కాపాడుకోవచ్చు. ప్రస్తుతం నివారణ వ్యాక్సిన్ ఒక డోసు సుమారు. రూ. 300 అవుతుంది. అలా ప్రతి ఒక్కరు రెండు డోసులు వేసుకోవాలి. కొంత ఖరీదు కాబట్టి ఇది అందరికి చేరడం లేదు. అందరికీ చేరితే నివారణ సాధ్యమే. మేము మా ద్వారా గుర్తించిన 122 మందికి ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా వేశాం. అందరికీ చేరడం అంటే అది ప్రభుత్వమే చేయగలదు. □

# ఫోర్బ్స్ మహిళామణులు

'థర్డీ అవేకనంగ్.... సైకాలజీలో దీన్ని తరచూ వాడుతుంటారు. అంటే... ఈ వయసుకి వచ్చేవారికి ఎవరైనా పరిణతిగా ఆలోచిస్తారు. కెరియర్, సాధించాల్సిన విజయాలపట్ల స్పష్టమైన ప్రణాళికతో ఉంటారు. అని అందుకే ప్రతి వ్యక్తి జీవితంలో దీన్నో మైలురాయిగా చెబుతుంటారు. మరి వీళ్లు... '30' మార్క్‌కి చేరనే లేదు. ఎంచుకున్న రంగంలో చూపుకుపోతూ అందరిచేత వావ్ అనిపించు కుంటున్నారు. తాజాగా ఫోర్బ్స్ 30 అండర్ 30 ఎక్కారు.

**బతకదనుకున్న అమ్మాయి.. ప్రీతి పాల్ ...**



సంకట్టాలి. పట్టుదలకు ఓ రూపమిస్తే ప్రీతిలా తన కథే అలాంటిది మరి. ఉత్తరప్రదేశ్‌లోని ముజవరనగర్‌కి చెందిన ఈ అమ్మాయిది రైతు కుటుంబం. పుట్టుకతోనే ప్రీతికి సెరిబ్రల్ పాల్సీ దాంతో కాళ్లు బలహీనంగా ఉండేవి. పైగా వంకర, ఆర్థికస్థోమత సహకారంతో స్థానికంగానే చికిత్స చేయించుకున్న కుటుంబ సభ్యులు అయిదో ఏటనే కాలిపర్స్ పెట్టారు. దీనికి తోడు అనారోగ్య సమస్య లు బతకడమే కష్టమన్నారంతా. కానీ ప్రీతి నడవడమే కాదు... దిగింది. 17ఏళ్ల వయసులో టీవీలో పారాలింపిక్ని చూసి మనసు పారేసుకుంది. పారా ట్ ఫాతిమా ఖాతూన్ సాయంతో పారా స్పోర్ట్స్‌లోకి అడుగుపెట్టింది. పరుగులో జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో టీవీలు పోటీపడి పతకాలు ఉన్నాయి. పారాలింపిక్స్ లక్ష్యంగా గత ఏడాది బరిలోకి దిగి 10, 200 మీ. పరుగులో రెండు కాంస్య పతకాలు సాదించింది. పారాలింపిక్స్‌లో పతకు నెగ్గిన తొలి స్ప్రింటర్‌గానే కాదు... ఒకే పారాలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన భారత మహిళా అథ్లెట్‌గానూ రికార్డు నమోదు చేసింది. తాజాగా అర్జున అవార్డుని అందుకుంది. 30 ఏళ్ల ప్రీతి. ఏ పరిస్థితుల్లోనైనా ధైర్యాన్నీ ముఖ్యంగా మీపై మీ నమ్మకాన్ని కోల్పోవద్దు. మిమ్మల్ని మీరే నమ్మకపోతే ఏది సాధించలేదు. నేను చేయగలను అనుకుంటూ ఆత్మవిశ్వాసంతో సాగండి. సాదించలేనిది ఏది ఉండదు అంటోంది.

**ఎఐ పాథాలజీ స్కానర్లు తెచ్చి.. : దేవిక ఘోలప్**

వేగంగా మారుతోన్న టెక్నాలజీ ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు సాయపడుతుందని చిన్న వయసులోనే గ్రహించింది దేవిక ఘోలప్, ఈమెది పుడె. బయోమెడికల్ ఇంజినీరింగ్ అయ్యాక, కొలంబియా యూనివర్సిటీలో ఎంబీఏ చేసింది. చదువు పూర్తయ్యాక తండ్రి అడుగుజాడల్లో నడవాలనుకుని హెల్త్‌కేర్ రంగంలో అడుగుపెట్టింది. ఖిఆప్టాస్కాన్‌ఖి సంస్థ కోఫౌండర్, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్‌గా విధుల్లోకి చేరింది. తన సృజనాత్మక ఆలోచనలతో అనతికాలంలోనే హెల్త్‌కేర్



టెక్నాలజీ రంగంలో మిక్కిలి లీడర్‌గా ఎదిగింది. 27ఏళ్ల దేవిక డయాగ్నస్టిక్ సాధనకోసం మైక్రోస్కోప్లనే వినియోగిస్తారు కానీ దేవిక, వాటికి బదులుగా వేగంగా, అత్యంత కచ్చితంగా ఫలితాలు వచ్చేలా ఏఐ బేస్డ్ పాథాలజీ స్కానర్లను తీసుకొచ్చింది. ఖిఎస్ఐఏఖి (స్కానింగ్, ఇండెక్సింగ్, అనలైజింగ్) అనే పేటెంటెడ్ ఇన్నోవేషన్ ఇది. దీని ద్వారా ఒకేసారి స్కాన్ చేయడం, శాంపిళ్లను నిరూపించడం జరగొచ్చు. ఈ డయాగ్నస్టిక్ సేవలను చిన్న ల్యాబుల నుంచి పెద్ద ఆసుపత్రులు, పరిశోధనా కేంద్రాలకూ అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ సేవలను విస్తరించింది. ఇక తను తరగతి చేపట్టిన సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పైలట్ ప్రాజెక్టు అయితే, దిగువ మధ్య మహిళల జీవితాల్లో ఎంతో మార్పు వస్తోంది. దీనిద్వారా ప్రాథమిక స్క్రీనింగ్ సేవలను ఉచితంగా వారికి అందిస్తోంది. ఈమె నాయకత్వంలో కంపెనీ వేగంగా వృద్ధి చెందడమే కాదు, సమాజంపై సానుకూల ప్రభావమూ చూపుతోంది.

**ఆ అందం.. ఈ తరాలకి ... ఖుషీ షా...** భారత్ భిన్నరకాల చేనేతలకు పెట్టింది పేరు. అవి కనుమరుగవుతోంటే తట్టుకోలేకపోయింది ఖుషీ షా. అందుకే నేతలకు పని కల్పిస్తూనే చేనేత వస్త్రాలకు ఆదరణ కల్పించాలని ఖిశాంతి ఖిబనాయ్‌ఖి ప్రారంభించారు. అమ్మా, అమ్మమ్మ గుర్తు అంటూ ఎంతోమంది ఆనాటి చీరలను దాచుకోవడం, మురిపెంగా కట్టుకోవడం చూస్తూనే ఉంటాం. కానీ తమకు తాముగా కొనుక్కోవ డానికే ఆలోచిస్తారు. కారణం అనాదిగా ఒకేరకమైన డిజైన్లు రావడం, వాటిలో ఆధునికత లోపించడమే. అందుకే నేను సంప్రదాయ నేత వస్త్రాలకి ఆధునిక హంగులు అద్దడం మొదలు పెట్టానంటోంది. ఖుషి ఈమెది ఢిల్లీ. వ్యాపారస్థుల కుటుంబమే. వారసత్వాన్ని తీసుకోవడం కన్నా సొంతంగా ఎదగడపై దృష్టి పెడితేనే తన బలాబలాలు తెలుస్తాయనుకుంది. బనారసీ వస్త్రానికి కాంటెంపరీ డిజైన్లను అందించడమే కాదు... లెహెంగా, జాకెట్లు, దుపట్టా వంటి ఫ్యాషన్ రూపాలనిచ్చింది. అంతర్జాతీయ కస్టమర్లనూ ఆకర్షించింది. మాధురీ దీక్షిత్, శోబిత, రష్మిక, దియామిర్జా సినీ వంటితారాలూ ఈమె భారతీయ డిజైన్లకు ఫిదా అయిన వారే సంప్రదాయ వస్త్రాలకు అంతర్జాతీయ గుర్తింపు తేవాలి. నేటి పెళ్లికూతుళ్ల ఎంపిక మన వస్త్రాలే కావాలన్నది 20ఏళ్ల ఖుషీ కోరికట.




**ఉత్తమ నటి.. అపర్ణా బాలమురళి...**

పోర్టు (తెలుగులో అకాశమే హద్యరా) చిత్రం తెలుగువారి మనసుల్నే కాదు, జాతీయ ఉత్తమ నటిగా అవార్డును గెలుచుకుంది కేరళ కుట్టి అవర్ణా బాలమురళి, తండ్రి, సంగీత దర్శకుడి శోభయర్ లాయర్ పాలక్కాడ్‌లోని గ్లోబల్ ఇన్ అటార్టర్ ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా అపర్ణ నాన్న స్ఫూర్తితో శాస్త్రీయ సంగీతం. నేర్పటంది. తమిళ, మలయాల్లో గాయనిగానూ గుర్తులపు తెచ్చుకుంది. మంచి నడన మీద ఉన్న వ'క్కవే ఆమె నటన వైపు అడుగులు వేసేలా చేసింది. 18ఏళ్ల వయసులో యాత్ర తుదురును అనే మలయాళ చిత్రం ద్వారా సినిమాల్లోకి అడుగు పెట్టిన అపెద్ద ఇప్పటికీ సినిమాల్లో నటించింది. 'మహేషింటే ప్రతీకారం', నందే హాలిడే, సూరారై పోట్రులతోపాటు 2004లో నటించిన రాయన్, కిష్కింద కాండం సినిమాలు తనకు చాలా పేరు తెచ్చిపెట్టాయి మంచి ఫ్యాషన్ సెన్స్ ఉన్న అపర్ణ శారీరక మానసిక ఆరోగ్యాలకి ప్రాధాన్యత ఇస్తుంది. నటిగా, గాయనిగా డ్యాన్సర్గా విభిన్న కళల్లో ప్రతిభ బాబుతోన్న వేకివేళ్ల ఆసర్ద... స్నేహితులతో కలిసి 'ఎలిసియాన్' అనే ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీని ప్రారంభించి వ్యాపారంలోనూ రాణిస్తోంది. □



# వేసవిలో చర్మ సంరక్షణ

**ఎండాకాలం వచ్చేసింది. కాలాన్ని బట్టి చర్మ సంరక్షణ చేస్తేనే అందంగా, ఆరోగ్యంగా కనిపించొచ్చు. ఇందుకోసం బ్యూటీ రొటీన్‌లో ఈ జాగ్రత్తలు తీసుకుని చూడండి.**



★ వేసవిలో దుమ్ముధూళీ, చెమట వంటి వాటివల్ల చర్మంపై మురికి పేరుకుపోతుంది. వీటితో చర్మగ్రంథులు మూసుకుపోయి. మొటిమలకు దారితీస్తాయి. వాటిని పోగొట్టేందుకు చెంచా కీరదోస రసంలో కాస్త నిమ్మరసం, తేనె కలిపి ముఖాన్ని రోజూ క్లెన్స్ చేయడం తప్పనిసరి. ఆపై కప్పు సెనగపిండిలో కాస్త పంచదార, పావుకప్పు నువ్వుల నూనె కలిపి ఒంటికి స్క్రబ్ చేయండి. అరగంటయ్యాక కడిగేస్తే మోము కళగా మెరిసిపోతుంది.

★ మారిన కాలానికి తగ్గట్లు చర్మ సౌందర్య ఉత్పత్తులను ఎంచుకోవాలి. ముఖ్యంగా వాటిల్లో సెరమైడ్, ఆక్వా, గ్లిజరిన్ వంటివి ఉండేలా చూసుకుంటే సరి. ★ మారిన కాలానికి తగ్గట్లు చర్మ సౌందర్య ఉత్తపత్తులను ఎంచుకోవాలి. ముఖ్యంగా వాటిల్లో సెరమైడ్, ఆక్వా, గ్లిజరిన్ వంటివి ఉండేలా చూసుకుంటే సరి. ★ ఇప్పటి వరకూ సన్‌స్క్రీన్‌ని రోజూ రెండు సార్లు రాసుకుంటుంటే..వేసవిలో మూడు నుంచి నాలుగుసార్లు రాయాలి. లేదంటే ట్యాన్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలు తప్పకపోవచ్చు. ఇందుకోసం ఎస్‌పిఎఫ్ 30కి పైన ఉన్న రకాల్ని ఎంచుకోవాలి. ★ ఎండాకాలంలో జుట్టు పొడిబారి, నిర్జీవంగా కనిపిస్తుంది. దుమ్ముధూళీ చేరి చుండ్రుకీ కారణం అవుతుంది. ఇలా కాకుండా ఉండాలంటే.. రోజు విడిచి రోజు తలస్నానం తపనపూక చేయాలి. జుట్టుని పూర్తిగా ఆరని వ్వాలి. ఇందుకోసం డ్రైయ్యర్లు, కర్లర్లు, స్ట్రెయి టనర్లు వినియోగించడం వంటివి మాత్రం చేయొద్దు. వారానికి రెండు సార్లైనా మృదుత్వాన్ని, పోషణనూ అందించే మందారం–మెంతి–పెరుగు కలిపిన ప్యాక్‌ను వేస్తే సరి జుట్టు ఆరోగ్యంగా, అందంగా కనిపిస్తుంది. □

# రంజాన్‌లో అరబ్ రుచులు

.రంజాన్ అంటే చాలు హలీమ్ సందడి మొదలవుతుంది. దీంతోపాటు షీర్ ఖుర్మా, షాహి టుక్డా, కద్దూకా ఖీర్, మటన్/చికెన్ బిర్యానీ, కీమా సమోసా.. అబ్బో బోలెడు వంటాకాలు నోరూరిస్తాయి. ఈ పవిత్ర మాసంలో అరబ్ ప్రాంతాల్లో చేసే వంటల్లో కొన్ని ఈ సారి మీరూ ప్రయత్నించండి.

## మాన్సాఫ్ (జోర్డాన్ బిర్యానీ)

**కావాల్సినవి :** నెయ్యి: పొట్టు తీసిన బాద, ఫైన్ నట్స్ (సూపర్ మార్కెట్‌లో దొరుకుతాయి)–పావు కప్పు చొప్పున, ఉల్లిపాయలు–రెండు, మటన్–750 గ్రా.. గడ్డ పెరుగు–అర కప్పు మీద అయిదు పెద్ద చెంచాలు, కార్న్‌ఫ్లోర్– మూడు చెంచాలు, ఉప్పు–తగినంత, గరంమసాలా–కొద్దిగా, బిర్యానీ ఆకులు–రెండు, ధనియాల పొడి–పావు చెంచా, మొక్కజొన్న పిండి/మైదా–రెండు చెంచాలు, మిరియాల పొడి–అర చెంచా, దాల్చిన చెక్క–పెద్ద ముక్క, రోమాలీ రోటీ – ఒకటి, రైస్ పలావ్ – కప్పు.

**తయారీ :** పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నెయ్యి వేసుకోవాలి. ఇది వేడయ్యాక పొట్టు తీసిన బాదం వేసి వేయించాలి. ఇందులోనే ఫైన్ నట్స్‌ను జత చేసి మరికాసేపు వేయించి మరో గిన్నెలోకి వడకట్టుకోవాలి. గింజలను చిల్లుల జాలీ నుంచి వేరే గిన్నెలోకి వేసుకోవాలి. మిగిలిన నెయ్యిని అదే పాన్‌లో పోసి పొయ్యి వెలిగించాలి. నెయ్యి కాస్త కాగిన తర్వాత ఉల్లిపాయలు వేసి వేయించాలి. మరో గిన్నెలో ఎనిమిది కప్పుల నీళ్లు పోసి, బిర్యానీ ఆకు, ధనియాల పొడి, కాస్తంత ఉప్పు వేసి మాంసాన్ని ఉడికించాలి. ఆ తర్వాత వడబోసి నీళ్ళు, మాంసం ముక్కలను వేర్వేరు గిన్నెల్లోకి తీసుకోవాలి. పెద్ద గిన్నెలో అయిదారు చెంచాల పెరుగు, చెంచా /మైదా/ మొక్కజొన్న పిండి, కొద్దిగా ఉప్పు వేసి బాగా కలపాలి. ఇందులో నాలుగైదు గరిటెల మాంసం ఉడికించిన నీళ్ళ పోసి మరోసారి బాగా కలియబెట్టాలి. ఉల్లిపాయలు మగ్గి, రంగు మారిన తర్వాత మటన్ ముక్కలు వేసుకోవాలి. గరం, మసాలా, మిరియాల పొడి వేసి తయారుచేసి పెట్టుకున్న పెరుగును పోసి ఓసారి బాగా కలిపి బాగా ఉడికించాలి. ఇదే సమయంలో మరోసారి ఇంకో గిన్నెలో అర కప్పు పెరుగు, తగినంత ఉప్పు, రెండు చెంచాల కార్న్‌ఫ్లోర్, చిటికెడు గరంమసాలా వేయాలి. ఇందులో రెండు గరవిటెల మాంసం ఉడికించిన నీళ్ల పోసి బాగా గిలక్కొట్టి పక్కన పెట్టుకవోఆలి. ఇప్పుడు పొయ్యి మీద కడాయి పెట్టి పెద్ద చెంచా నెయ్యి వేసి దాల్చిన చెక్క వేసి వేయించాలి.ఇందులో తయారుచేసి పెట్టుకున్న పెరుగు మిశ్రమాన్ని వేసి కలపాలి. ఆ తర్వాత మిగిలిపోయిన మాంసం ఉడికించిన నీళ్లను పోసేయాలి. ఇప్పుడు పెద్ద పళ్లెంలో రుమాలీ రోటిని పరిచి దీంట్లో మటన్ కూరలోని పెరుగును అంతటా పరుచుకునేలా పోయాలి. దానిపై రైస్ పలావ్‌ని వేసుకోవాలి. ఆపై ఉడికించిన మాంసం ముక్కలు, బాదం, ఫైన్ నట్స్‌ను వేసుకోవాలి. మరో గిన్నెలో ఉడికించిన పెరుగు మిశ్రమాన్ని తీసుకోవాలి. ఈ రెండింటి సమ్మేళనంతో జోర్డాన్ సంప్రదాయ వంట మాన్సాఫ్ రుచి అదిరిపోతంఉది. ఇది మన బిర్యానీలానే ఉంటుంది.



## చికెన్ మజ్‌బూస్

**కావాల్సినవి :** చికెన్ ముక్కలు (పెద్దవి)–రెండు, బాస్మతి బియ్యం–400 గ్రా. నూనె–నాలుగు పెద్ద చెంచాలు, నెయ్యి–రెండు పెద్ద చెంచాలు, ఉల్లిపాయలు–200 గ్రా. బాదం, కిస్‌మిస్–ముప్పావు కప్పు, టొమాటో ప్యూరీ–రెండు కప్పులు, ఆకుపచ్చ యాలకుల పొడి–చెంచా, లవంగాల పొడి–పావు చెంచా, దాల్చిన చెక్క పొడి–అరచెంచా, కమలాపండు తొక్కలు, స్లైస్‌లు–కొన్ని, పుదీనా కాడలు–రెండు, నిమ్మకాయ–ఒకటి, ఉప్పు–తగినంత.

**తయారీ :** పొయ్యి వెలిగించి కడాయి పెట్టి నూనె, నెయ్యి వేయాలి. ఇవి కాసనత వేడయ్యాక బాదం వేసి నిమిషం లేదా చకనకటి వాసన వచ్చేవరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే నూనెలో కిస్‌మిస్ వేయించాలి. మిగిలిపోయిన కాస్త నూనెలో ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. ఇవి లేత బంగారు రంగులోకి మారిన తర్వాత చికెన్ ముక్కలను వేయాలి. ఇవి కాస్త నూనెలో వేగిన తర్వాత టొమాటో ప్యూరీ వేసుకోవాలి. ఇందులో యాలకుల పొడి, లవంగం, దాల్చిన చెక్క పొడి, నాలుగైదు కమలాపండు తొక్కలు, నిమ్మకాయ అన్నీ వేయాలి. ఉప్పునూ జత చేయాలి. తీసుకునే బియ్యానికి రెండింతల నీళ్లు పోసుకోవాలి. (కప్పు రైస్‌కు రెండు కప్పుల నీళ్లు) మూత పెట్టి పదిహేను నిమిషాలు ఉడికించాలి. దాదాపు మూడొంతులు ఉడికిపోయి ఉంటుంది. మరో పొయ్యి మీద ఇంకో పాన్ పెట్టి కాస్తంత నెయ్యి వేసుకుని ఇందులో చికెన్ ముక్కలను అందులోకి మార్చుకోవాలి. అలాగే నిమ్మకాయను కూడా తీసేయాలి. ఇప్పుడీ కూరలో కడిగి నానబెట్టుకున్న బియ్యాన్నీ వేసుకోవాలి. పెద్ద మంటపై పది నిమిషాలు ఉడికించాలి. అలాగే చికెన్ ముక్కలనూ వేయిస్తూనే ఉండాలి. అన్నంలో నీళ్లన్నీ దాదాపు ఇగిరిపోయాక మూతపెట్టి చిన్నమంటపై పావుగంట మగ్గించాలి. ఇప్పుడు రైస్‌ను పళ్లెంలోకి తీసుకుని దానిపైన వేయించిన చికెన్ ముక్కలు, కమలాపండు స్లైస్‌లు, బాదం, రెసిన్స్, తాజా పుదీనా ఆకులు వేసి గార్నిష్ చేసుకుంటే సరి. అంతే రుచికరమైన అరబిక్ సంప్రదాయ పలావ్ వంటకం చికెన్ మజ్‌బూస్ రెడీ.




## హారీరా (మొరాకో సూప్)



**కావాల్సినవి :** శనగలు, మటన్ పావుకిలో చొప్పున: బాస్మతి బియ్యం, కందిపప్పు–అరకప్పు, చొప్పున, పసుపు, మిరియాల పంఒడి, జీలకర్ర పొడి–అర చెంచా చొప్పున, కొత్తిమీర–ముప్పావు కప్పు, జీలకర్ర పొడి–చెంచా, ఉప్పు, నూనె–తగినంత, టొమాటోలు–అరకిలో, పుదీనా, కొత్తిమీర తురుము–రెండు చెంచాల చొప్పున, నిమ్మకాయ సగం ముక్క ఉల్లికాడ చిన్నముక్క, గోధుమ పిండి, టొమాటో పేస్ట్–రెండు చెంచాల చొప్పున, సేమ్యా–కప్పు.

**తయారీ :** శనగలను రాత్రంతా నానబెట్టాలి. ఆ తర్వాత మరుసటి రోజు నీళ్లు పారబోసి కడిగి శుభ్రం చేయాలి. సగం గింజలను మరో గిన్నెలోకి తీసుకోవాలి. పొయ్యి వెలిగించి గిన్నె పెట్టి నూనె వేసుకుని వేడయ్యాక మటన్ వేసి వేయించాలి. ఉల్లిపాయ తరుగు జత చేసి రెండు నిమిషాలు వేయించాలి. ఇందులో శనగలు, బాస్మతి బియనయం, పప్పు వేయాలి. పసుపు, ఉప్పు, మిరియాల పొడి, కొత్తిమీర, పుదీనా వేసి కలియబెట్టాలి. రెండు లీటర్ల నీళ్లు పోసి కుక్కర్ మూత పెట్టి 20 నిమిషాలు ఉడికించాలి. గిన్నెలో, అయితే 45 నిమిషాలు ఉడికించాలి. వేరొక గిన్నెలో నీళ్లు పోసి టొమాటోలు వేసి నిమిషం ఉడికించి పై పొట్టు తీసేయాలి. ఆ తర్వాత చిన్న ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. మిక్సీలో టొమాటో, నిమ్మకాయ, ఉల్లికాడ ముక్కలు వేసి, గ్లాసు నీళ్లు పోసి బ్లెండ్ చేసుకోవాలి. దీన్ని గ్లాసులోకి తీసుకుని రెండు చెంఆచల చొప్పున గోధుమ పిండి, టొమాటో పేస్ట్ వేసి మరోసారి బ్లెండ్ చేసుకోవాలి. అంతే టొమాటో మిక్సర్ రెడీ. కుక్కర్ మూత తీసి అన్నం, పప్పు ఉడికిందీ లేనిది చూసుకోవాలి. దీంట్లో సేమ్యా వేసి ఉడికించాలి. ఈ మిశ్రమంలోనే జీలకర్ర పొడి, టొమాటో మిక్సర్ వేసి కలపాలి. ఈ వంటకానినన 15 నిమిషాలు చిక్కగా అయ్యేవరకు ఉడికిస్తే సరి. రుచికరమైన హారీరా రెడీ.


## కునాఫా (టర్కిష్ స్వీట్)



**కావల్సినవి :** బటర్–కొద్దిగా, క్రీమ్ చీజ్–కప్పు, పేనీలు–200 గ్రా. చక్కెర–కప్పు, గులాబీ నీళ్లు–రెండు చెంచాలు, మొజరెల్లా చీజ్– కప్పు.

**తయారీ :** పళ్లానికి చీజ్ రాసి పేనీలను విడదీసి అంతటా పరవాలి. ఆ తర్వాత దానిపై చినసన మూతతో గట్టిగా నొక్కాలి. కరిగించిన చీజ్‌ను వాటి మీద పోయాలి. ఆ తర్వాత మరో గినెనలో చీజ్ వేసి బాగా గిలక్కొటాలి. దీంట్లో అర చెంచా గులాబీ నీళ్లు పోసి మరోసారి బాతా కలపాలి. దీనినన పేనీల మీద సమంగా పరవాలి. ఆపైన మొజరెల్లా చీజ్ వేసి పరవాలి. దాని మీద నుంచి పేనీ వేయాలి. మరోసారి బటర్ పోసి మూతతో అదమాలి. ఇప్పుడీ మూతను అవెన్‌లో పెట్టి 30 నుంచి 35 నిమిషాలు 180 డిగ్రీ సెల్సియస్‌ల వద్ద బేక్ చేయాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి కప్పు చక్కెర వేసి అర కప్పు నీళ్లు పోసి తీగ పాకం తయారు చేసుకోవాలి. అవెన్‌లో నుంచి తీసిన ప్లేట్‌ను మరో మూతతో కప్పి తిరగేయకాలి. దీనిపై షుగర్ సిరప్‌ను పోయాలి. ఎండిన గులాబీ రేకలు, నాబెట్టిన పిస్తాతో గార్నిష్ చేసుకుంటేరి సరి. యమ్మీ యమ్మీ టేస్టీ కునాఫా రెడీ. □

# ప్రభువు ప్రేమను అనుభవించాలి..



'జీవ వాక్యమును గూర్చినది, ఆదినుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులార ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకిచూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము' (1 యోహాను 1-1). ఇది యోహాను సాక్ష్యం. యేసుక్రీస్తు యోహానుకు ప్రియశిష్యుడు. అయితే యోహాను దేవుడి గురించి వివరిస్తూ, ఏదో మీరు గుడ్డిగా ప్రభువును విశ్వసించమని అడగడం లేదు. యోహాను మిగతా 11మంది యేసుక్రీస్తు శిష్యులు. ప్రభువు మరణం వరకు ఈ శిష్యులు ఆయనను వెంబడించారు. మూడున్నర సంవత్సరాలు ప్రభువుతో యోహాను, తక్కిన శిష్యులు నడిచారు. యోహాను యేసుక్రీస్తు ప్రేమను, త్యాగాన్ని, మనకు ఉండే గొప్ప భాగ్యం గురించి రాసాడు. మేం దేవుడి ప్రేమను గురించి అనుభవించాం, రుచిచూశాం, ఆయనతో మా సహవాసం ఎంతో రమ్యంగా, అద్భుతంగా ఉంది, అంటూ ఈ ప్రేమను మీరు కూడా పొందండి అని విశ్వాసులను ప్రేరేపిస్తున్నాడు. నిజమే మనం కూడా దేవుడి ప్రేమను గురించి అనుభవిస్తే, ఇతరు లకు చెప్పకుండా వుండలేం. పైగా యోహాను కాలంలో అబద్ధ ప్రవక్తలు సంఘాల్లో జొరపబడ్డారు. విశ్వాసులను వారి భక్తి నుంచి పక్కకు తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, విశ్వాసులను బల పరిచేందుకు హెచ్చరించాడు. యేసుక్రీస్తు నిజంగా దేవుడి కుమారుడని, ఆయన మనకోసం మరణించాడని, నిత్యజీవం మనకు ఉందని ప్రేరేపిస్తూ, తన ఉత్తరాలను రాసారు. దావీదు కూడా ఇదే విషయాన్ని రాసాడు..'యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడు, ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు' (కీర్తన 34:8). యేసుక్రీస్తు గొప్పవాడు, ఆయన గొప్పవాడు అని మేం చెప్పడం కాదుకానీ, మీరు కూడా ఆయన ప్రేమను రుచి చూడండి, అనుభవించి, ఆయన దేవుడని గ్రహించి, ఆరాధించమని చెబుతున్నారు. కాబట్టి యోహాను, దావీదు దేవుడిని ప్రేమను రుచి చూసి, అనుభవించి మనల్ని ప్రోత్సహిస్తున్నారు. మనం కూడా ప్రేమను ఇతరులకు చెబుతూ 'రక్షణ'మార్గంలో నడిపిద్దాం. మనం అనుభవిస్తున్న ఈ ధన్యతలోకి అనేకులను తీసుకుని రావాలి. అదే గొప్ప భాగ్యం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# తక్షణశక్తి, తేనెలూరు

పరగడు పున గ్లాసు నీళ్లలో చెంచా తేనె వేసుకుని తాగితే చాలా మంచిదం టారు. ఇంతకూ తేనెలో ఉన్న సుగుణాలేంటో చూద్దాం.

కాల్షియం, మెగ్నీసియం, మాంగనీస్, భాస్వరం, పొటాషిం, సోడియం, రిబోఫ్లేవిన్, కాపర్, జింగ్, పీచు, ఫ్రుక్టోజ్, గ్లూకోజ్, ప్రొటీన్లతో ఇది మంచి పోషకాహారం. తేనె చెడు కొలెస్ట్రాల్‌ను నిరోధిస్తుంది. ప్రసరణ మెరుగు పరుస్తుంది. డయేరియా, అల్సర్లు, శ్వాస ఇబ్బందుల నుత తగ్గిస్తుంది. రక్తపోటు, గుండెజబ్బులు, క్యాన్సర్లను నిరోధి స్తుంది. కంటిచూపును, మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచడంలోనూ తోడ్పడుతుంది. వెంటనే శక్తి చేకూరేలా చేస్తుంది. □



# జూ. చెస్ వరల్డ్ ఛాంపియన్‌గా ప్రణవ్

**న్యూఢిల్లీ:** ఇండియా యంగ్‌స్టర్ ప్రణవ్ వెంకటేశ్ వరల్డ్ జూనియర్ చెస్ చాంపియన్ (అండర్ 20)గా నిలిచాడు. ఈ ఘనత సాధించిన నాలుగో ఇండియన్‌గా రికార్డుకెక్కాడు. మోంటెనెగ్రో దేశంలోని పెట్రోవాక్‌లో జరిగిన చివరి, 11వ రౌండ్‌లో స్లొవేనియాకు చెందిన మాటిక్ లావ్రెన్సిక్‌తో గేమ్‌ను 18 ఎత్తుల్లోనే డ్రా చేసుకొని టైటిల్ నెగ్గాడు. టోర్నీలో మొత్తంగా ఏడు విజయాలు, నాలుగు డ్రాలతో 11 పాయింట్లకు గాను అత్యధికంగా 9 పాయింట్లు కైవసం చేసుకున్నాడు. గతేడాది చెన్నై ఇంటర్నేషనల్ టోర్నీలో విజేతగా నిలిచిన 17 ఏండ్ల ప్రణవ్ ఇండియా చెస్ లెజెండ్ విశ్వనాథన్ ఆనంద్‌కు చెందిన వెస్ట్‌బ్రిడ్జ్ ఆనంద్ చెస్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నాడు. 1987లో ఇదే టోర్నీలో టైటిల్ నెగ్గిన ఆనంద్ తన రాకను ఘనంగా చాటుకున్నాడు. ఆ తర్వాత హరికృష్ణ (2004), అభిజీత్ గుప్తా (2008) కూడా వరల్డ్ జూనియర్ చాంపియన్లుగా నిలిచారు. ఇప్పుడు 17 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రణవ్ ఈ టైటిల్ గెలిచాడు.

ఆట



# మాస్టర్స్ చెస్ ఛాంపియన్‌గా అరవింద్

**న్యూఢిల్లీ:** చెక్ రిపబ్లిక్ వేదికగా జరిగిన ప్రేగ్ మాస్టర్స్ చెస్ చాంపియన్‌షిప్‌ను భారత యువ గ్రాండ్ మాస్టర్ అరవింద్ చిదంబరం గెలుచుకున్నాడు. 25 ఏళ్ల ఈ యువకుడు తొమ్మిది రౌండ్లలో ఆరు పాయింట్లు సాధించి స్వదేశీయుడు ఆర్ ప్రజ్ఞానందతో సహా ఎలైట్ ఆటగాళ్లను అధిగమించాడు. చివరి రౌండ్‌లో, అరవింద్ టర్కీకి చెందిన గురెల్ ఎడిజ్‌ను డ్రాగా ముగించాడు, వ్యూహాత్మకంగా కారోకాన్ డిఫెన్స్‌ను ఎంచుకున్నాడు. ప్రారంభంలో ఒక బంటును త్యాగం చేసినప్పటికీ, అతను సంక్లిష్టతలను బాగా నావిగేట్ చేశాడు. తొమ్మిదో రౌండ్ పోరులో ఈ చెన్నై కుర్రాడు చెక్‌కే చెందిన డేవిడ్ నవారాతో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. 9 రౌండ్లు ఉన్న ఈ టోర్నీలో అద్భుతంగా రాణించిన అరవింద్ 6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి చాంపియన్‌గా అవతరించాడు. ఆడిన రెండు క్లాసికల్ సూపర్ టోర్నమెంట్‌లలో అరవింద్ రెండింట్లోనూ విజేతగా నిలవడం విశేషం. ఈ టోర్నీలో ఫేవరేట్‌గా బరిలోకి దిగి ఏడో రౌండ్ వరకూ అరవింద్‌తో సమానంగా నిలిచిన మరో యువ భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద 5 పాయింట్లతో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. అయితే ఏడవ రౌండ్‌లో ఆధిక్యంలోకి వచ్చిన తర్వాత అరవింద్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు.

## మాస్టర్స్ లీగ్‌లో.. ఆస్ట్రేలియా దూకుడు

### సౌతాఫ్రికాపై 137 పరుగుల భారీ తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ మాస్టర్స్ లీగ్-2025లో ఆస్ట్రేలియామాస్టర్స్ జట్టు తమ దూకుడును కొనసాగిస్తోంది. వడోదరగా వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో137 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఒక్క వికెట్ నష్టానికి 260 పరుగుల భారీస్కోర్ సాధించింది. ఆసీస్ కెప్టెన్ షేన్ వాట్సన్ మరోసారి సెంచరీతో చెలరేగాడు. సౌతాఫ్రికా బౌల



ర్లను వాట్సన్ ఊచకోత కోశాడు. వాట్సన్ కేవలం 61 బంతుల్లోనే 9 ఫోర్లు, 9 సిక్సర్లతో 122 పరుగులు చేసిఆజేయంగా నిలిచాడు. ఈ టోర్నీలో వాట్సన్‌కు ఇది మూడో సెంచరీ కావడం విశేషం. అంతకు ముందు వెస్టిండీస్, భారత్‌పై వాట్సన్‌శతకొట్టాడు. ఈమ్యాచ్‌లో షేన్‌తో పాటు, కల్లమ్ ఫెర్గూసన్ (43 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 85), బెన్ డంక్ (16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 34) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడారు. ప్రోటీస్ బౌలర్లలో పీటర్సన్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 17ఓవర్లలో 123 పరుగులకే ఆలౌటైంది. హాషీమ్ ఆమ్లా (30) టాప్ స్కోరర్గా నిలవగా, రిచర్డ్ లివి (22), పీటర్సన్ పర్వాలేదనిపించారు. మిగితా ప్లేయర్లంతా దారుణంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో బెన్ లాఫ్లిన్ 3 వికెట్లు పడగొట్టగా, దొహర్టీ, మెక్‌గైన్ తలా రెండు వికెట్లు సాధించారు. వీరితో పాటు కౌల్టర్ నైల్, నాథన్ రియర్డన్ చెరో వికెట్ పడగొట్టారు.





# నేడే హోరాహోరీ పోరు

## ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజీలాండ్‌తో భారత్ ఢీ

### టీమిండియాలో వ్యూహాత్మక మార్పు

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తుది పోరుకు టీమిండియా సిద్ధమవుతోంది. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగే ఫైనల్లో న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. వరుసగా 4 మ్యాచ్‌లు గెలిచి ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన టీమిండియా మంచి జోష్‌లో ఉంది. అదే జోరులో న్యూజిలాండ్‌ను మట్టికరిపించి టైటిల్‌ను అందుకోవాలనే కసితో ఉంది. తద్వారా 2000 నాకౌట్ టోర్నీ, డబ్ల్యూటీసీ 2021 ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయాలకు ప్రతీకారం తీర్చుకోవాలనే పట్టుదలతో రోహిత్ సేన ఉంది. మరోవైపు సమష్టి ప్రదర్శనలతో ఫైనల్ చేరిన న్యూజిలాండ్ ఫైనల్లోనూ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌నుఓడించాలనే పట్టుదలతోఉంది. లీగ్‌దశలో టీమిండియా చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలను కుంటుంది. ఆ జట్టులోనూ క్వాలిటీ స్పిన్ ఆల్‌రౌండర్లు ఉండటం కలిసొచ్చే అంశం. బలబలాల పరంగా ఇరు జట్లు సమంగా ఉన్నాయి. దాంతో ఫైనల్ పోరు హోరాహోరీగా సాగే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఫైనల్ మ్యాచ్‌కు టీమిండియా కాంబినేషన్ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. టీమిండియా నలుగురు స్పిన్నర్లతోనే బరిలోకి దిగుతుందా? లేక ఎక్స్‌ట్రాపేసర్‌ను తీసుకుంటుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో కుల్దీప్ యాదవ్ ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంతేకాకుండా మైదానంలో అలసత్వం కనబర్చాడు. ఈ క్రమంలోనే అతని స్థానంలో పేసర్‌ను తీసుకోవాలనే ఆలోచనలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆసీస్‌తో సెమీస్ మ్యాచ్‌లో పిచ్‌పై ఎక్కువ టర్న్ లభించ లేదు. ఫైనల్‌కు కూడా అదే తరహా పిచ్ ఉండే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఎక్స్‌ట్రా పేసర్‌గా హర్షిత్ రాణాను ఆడించాలని గంభీర్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. లేదు నలుగురు స్పిన్నర్లతోనే ఆడాలనుకుంటే మాత్రం తుది జట్టులో ఎలాంటి మార్పు జరిగే అవకాశం లేదు. ఇకబ్యాటింగ్ ఆర్డర్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ ఓపెనర్లుగా బరిలోకి దిగనున్నారు. ఈ ఇద్దరూ గతరెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యారు. భారత్ విజయం సాధించాలంటే ఈ ఇద్దరూ శుభా రంభం అందించడం కీలకం. మిడిలార్డర్‌లో కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఇప్పటి వరకు జడేజాకు పెద్దగా బ్యాటింగ్ చేసేఅవకాశం రాలేదు. బౌలింగ్‌లో అతను సత్తా చాటుతున్నాడు. కుల్దీప్ యాదవ్ తన బౌలింగ్‌ను మెరుగుపర్చుకోవాల్సి ఉంది. షమీ అద్భుతంగా రాణిస్తున్నాడు. వరుణ్ చక్రవర్తి.. న్యూజిలాండ్‌తో జరిగిన గత మ్యాచ్‌లో 5 వికెట్లతో సత్తా చాటాడు. మరోసారి సమష్టి ప్రదర్శన కనబరిస్తే టీమిండియాకు తిరుగుండదు. న్యూజిలాండ్‌తో ఫైనల్ ఆడే భారత జట్టులో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ(కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్/హర్షిత్ రాణా, మహమ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి.

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో.. ప్లే ఆఫ్స్‌కు దగ్గరగా గుజరాత్

### ఢిల్లీ క్యాపిటల్ చిత్తు

### టోర్నీ నుండి నిష్క్రమించిన తొలి జట్టుగా యుపి



**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌లో గుజరాత్ జెయింట్స్ ప్లే ఆఫ్స్ ముంగిట నిలిచింది. మరొక్క విజయం సాధిస్తే ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుంది. టేబుల్ టాపర్స్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు షాకిచ్చి, ఏకంగా రెండో ప్లేస్‌కు చేరుకుంది. లక్నోలో జరిగిన ఈ లీగ్ మ్యాచ్‌లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 177 పరుగులు చేసింది. మెగ్ ల్యానింగ్ కెప్టెన్ ఇన్నింగ్స్ (57 బంతుల్లో 92, 15 ఫోర్లు, 1 సిక్సర్) తో చివరికంటా నిలిచి త్రుటిలో సెంచరీ చేజార్చుకుంది. బౌలర్లలో మేఘన సింగ్‌కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 19.3 ఓవర్లలో ఐదు వికెట్లకు 178 పరుగులతో పూర్తి చేసిన గుజరాత్, ఐదు వికెట్లతో ఘన విజయం సాధించింది. వన్‌డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ అజేయ ఫిఫ్టీ (49 బంతుల్లో 70 నాటౌట్, 9 ఫోర్లు, 1 సిక్సర్)తో తుది వరకూ నిలిచి జట్టుకు విజయాన్ని సాధించి పెట్టింది. బౌలర్లలో జెస్ జొనసెన్, శిఖా పాండేలకు తలో రెండు వికెట్లు దక్కాయి. ఈమ్యాచ్‌లో గెలిచి టాప్‌ప్లేసుతో ఏకంగాఫైనల్‌కు చేరుకుందామని భావించిన ఢిల్లీ ఆశలు ఆవిరయ్యాయి. ఓపెనర్లు ల్యానింగ్, షెఫాలీ వర్మ (27 బంతుల్లో 40, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) మంచి పునాది వేసినప్పటికీ, మిడిలార్డర్ బ్యాటర్లు దాన్ని సద్వినియోగం చేసుకోలేక పోయారు. జెస్ జొనసెన్ (9), జెమీమా రోడ్రిగ్స్ (4), మారిజానే కాప్(7)అటుబ్యాటింగ్‌లో విఫలమై, ఇటు బంతులు కూడా వేస్ట్ చేశారు. మధ్యలో అన్నాబెల్ సదర్లాండ్ (14) కాస్త వేగంగా ఆడే ప్రయత్నం చేసి ఔటయ్యింది. అయితే చివరి ఓవర్ వరకు నిలిచిన ల్యానింగ్ ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ, 35 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. అయితే ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో చివరి రెండు బంతులకు రెండు షాట్లు కొడితేసెంచరీ పూర్తవుతుందనే దశలో ఔటయ్యింది. బౌలర్లలో డియోంద్ర డాటిన్‌కు 2 వికెట్లు లభించాయి. ఇక ఛేజింగ్‌లో గుజరాత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. దయలాన్ హేమలత (1) త్వరగా ఔటైంది. అయితే మరో ఓపెనర్ బేత్ మూనీ (35 బంతుల్లో 44, 6 ఫోర్లు)తో కలిసి హర్లీన్ జట్టును ముందుకు తీసుకెళ్లింది. వీరిద్దరూ ప్రత్యర్థి బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. మెరుగ్గా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు సాధించారు. దీంతో రెండోవికెట్‌కు 85 పరుగులభారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత మూనీ ఔటైనా, తర్వాత బ్యాటర్లతో కలిసి హర్లీన్ ఛేదనను పూర్తి చేసింది. డియోంద్ర (24), కెప్టెన్ యాష్లే గార్డెనర్ (22) హర్లీన్‌కు సహకారం అందించడంతో ఛేజింగ్ సజావుగా సాగింది. చివర్లో 3వికెట్లు పడిపోయి కాస్త ఉత్కంఠ రేగినా, హర్లీన్ చివరికంటా నిలిచి జట్టుకు విజయాన్ని అందించింది. 38 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. మిగతాఢిల్లీ బౌలర్లలో మిన్నుమణికి ఒక వికెట్ దక్కింది. ఈ విజయంతో గత రెండు సీజన్లలో అట్టడుగు స్థానంలో నిలిచిన గుజరాత్, ఈసారి మాత్రం తొలిసారి దాదాపుగా ప్లే ఆఫ్ బెర్తును ఖరారు చేసుకున్నట్లే. అలాగే యూపీ వారియర్స్ జట్టు టోర్నీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా నిలిచింది. ఇక డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తమ మిగతా రెండు మ్యాచ్ ల్లో భారీ విజయాలు సాధిస్తేనే, నాకౌట్ రేసులో నిలుస్తుంది. లేకపోతే ఆ జట్టు కూడా రేసు నుంచి నిష్క్రమిస్తుంది.

# వాణిజ్యం

## మొదటి స్థానాన్ని కోల్పోయిన 'హీరో'

**ముంబై, మార్చి 8:** ఈసారి ఆటో పరిశ్రమలో ద్విచక్ర వాహన మార్కెట్లో పెద్ద మార్పు కనిపించింది. తొలి సారిగా ద్విచక్ర వాహన మార్కెట్‌లో హీరో నంబర్ వన్ స్థానం నుండి మూడో స్థానానికి పడిపోయింది. అతిపెద్ద ద్విచక్ర వాహన విక్రయ సంస్థ హీరో మోటోకార్ప్ అమ్మకాలలో భారీ క్షీణత ఉంది. దీనిని టీవీఎస్ మోటార్స్ కూడా అధిగమించింది. ఫిబ్రవరి 2025లో హీరో మోటోకార్ప్ 3,88,068 యూనిట్లను విక్రయించింది. గత సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే 17.2 శాతం తక్కువ వాహనాలు అమ్ముడయ్యాయి. దీని తరువాత, హీరో మోటోకార్ప్ మొదటిసారి మూడవ స్థానానికి చేరుకుంది. టివిఎస్‌మోటార్ ఫిబ్రవరి 2025లో మొత్తం 4,03,976 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరం కంటే 9.6 శాతం ఎక్కువ. అదే సమయంలో హీరో మోటోకార్ప్ అమ్మకాలు 17.2శాతం తగ్గాయి. అమ్మకాలలో టీవీఎస్ హీరోమోటోకార్ప్‌ను అధిగమించడం ఇదే మొదటిసారి. చెన్నైకి చెందిన ఈ కంపెనీ ఫిబ్రవరిలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేయగా, ఇతర ద్విచక్ర వాహన కంపెనీ లు అమ్మకాలలో తగ్గుదల లేదా స్వల్ప వృద్ధిని నమోదు చేయగా, టీవీఎస్ ఎగుమతిలో 26శాతం వృద్ధిని నమోదు చేసింది. ఫిబ్రవరిలో టీవీఎస్ ఎగుమతులు 98,856 యూనిట్ల నుంచి 1,24,993 యూనిట్లకు పెరిగాయి. దాని ఎలక్ట్రిక్ స్కూటర్ల అమ్మకాలు కూడా 34శాతం పెరిగి 24,017 యూనిట్లకు చేరుకున్నాయి. ఈ మార్పు ద్విచక్ర వాహన మార్కెట్లో పోటీ తీవ్రంగా మారుతోందని, టీవీఎస్ తన అమ్మకాలను పెంచుకోవడంలో గొప్ప విజయాన్ని సాధించిందని సూచిస్తుంది. హోండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) 4,22,449 యూనిట్ల అమ్మకాలతో మొదటి స్థానంలో ఉంది. కానీ ఇప్పటికీ దీని గురించి పెద్దగా చర్చకు రాలేదు. ఎందుకంటే గత సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే హోండా మోటార్‌సైకిల్ 7.9శాతం తక్కువ వాహనాలను విక్రయించింది. బజాజ్ ఆటో నాల్గవ స్థానంలో ఉంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 1.6 శాతం ఎక్కువ అమ్మకాలను చూపించింది.





## మితిమీరిన ట్రేడింగ్ కట్టడికే కఠిన నిబంధనలు

**ముంబై, మార్చి 8:** ఇండెక్స్ డెరివేటివ్స్‌లో ఎక్స్‌పైరీ రోజున మితిమీరిన ట్రేడింగ్ కట్టడికే నిబంధనలను కఠినతరం చేస్తున్నట్లు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి హోల్‌టైమ్ సభ్యుడు అనంత నారాయణ్ తెలిపారు. డెరివేటివ్స్ ట్రేడింగ్‌లో రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా నష్టపోతున్నారని అధ్యయనంలో తేలిన మీదట గతేడాది అక్టోబరులో చర్యలు ప్రకటించినట్లు ఆయన చెప్పారు. కనీస కాంట్రాక్టు పరిమాణాన్ని రూ.5 లక్షల నుంచి రూ.30 లక్షలకు దశల వారీగా పెంచడం, ప్రీమియంను ముందుగా వసూలు చేయడం తదితర చర్యలను సెబి ప్రకటించింది. ముందుగా క్యాష్ మార్కెట్‌ను అభివృద్ధి చేసి, ఆ తర్వాత డెరివేటివ్స్‌పై కసరత్తు చేయాలని స్టాక్ ఎక్స్ఛేంజీలకు సూచించారు. మరోవైపు పరస్పర విరుద్ధ ప్రయోజనాల వివరాలను సెబి బోర్డు సభ్యులందరూ ప్రజలకు వెల్లడించడాన్ని తప్పనిసరి చేసేలా నిబంధనలు రూపొందిస్తామని సెబి కొత్త ఛైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. విశ్వసనీయతను, పారదర్శకతను పెంపొందించడానికి ఇది ఉపయోగ పడగలదని ఆయన వివరించారు. ఓ వైపు నియంత్రణ సంస్థ అధిపతిగా, మరోవైపు నియంత్రిత సంస్థల్లో భాగస్వామిగా పరస్పర విరుద్ధ ప్రయోజనల కోసం పని చేశారంటూ సెబి మాజీ చీఫ్ మాధవి పురి బుచ్‌పై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పాండే వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సెబి విచారణ ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్ సంస్థ సహ-ఇన్వెస్టరుగా ఉన్న ఫండ్‌లో ఆమె పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.



## 'చాయ్ పాయింట్' లిస్టింగ్!

**న్యూఢిల్లీ, మార్చి 8:** టీ, కాఫీ చైన్ చాయ్ పాయింట్ 2026 మే నెలకల్లా స్టాక్ ఎక్ఛేంజీలలో లిస్టయ్యే ప్రణాళికల్లో ఉంది. ఈ అంశాన్ని ప్రతిరోజు సుమారు 9 లక్షల కప్పుల టీ, కాఫీ విక్రయిస్తున్న సంస్థ సహవ్యవస్థాపకుడు తరుణ్ ఖన్నా తెలియచేశారు. అయితే కుంభమేళాలో రోజుకి 10 లక్షల కంటే అధికంగా విక్రయించినట్లు తెలియజేశారు. ముంబైలో తమ విద్యార్థి అములీక్ సింగ్ బిజ్రాల్‌తో కలిసి ఒక కేఫ్‌లో టీ తాగే సమయంలో 2009లో చాయ్ పాయింట్ ప్రారంభించే ఆలోచన వచ్చినట్లు హార్వార్డ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఖన్నా వెల్లడించారు. ప్లాస్టిక్ కప్పులలో అంత శుభ్రతలేని విధంగా అందిస్తున్న చాయ్ స్థానే అత్యున్నత నాణ్యతతో, పరిశుభ్రంగా అందుబాటు ధరలో సువాసనలతో కూడిన చాయ్ అందించాలనే ఆలోచనతో చాయ్ పాయింట్‌కు తెరతీసినట్లు వివరించారు. దీంతో టీ అందించే వ్యక్తులకు ఉపాధిని కూడా కల్పించవచ్చని భావించినట్లు తెలియచేశారు. దీంతో 2010లో బెంగళూరులోని కోరమంగళలో తొలి ఔట్‌లెట్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అములీక్‌తో కలిసి ఐదుగురు ఉద్యోగులతో బిజినెస్‌ను మొదలుపెట్టినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రోజుకి 90 లక్షల కప్పుల టీ, కాఫీలను విక్రయిస్తున్నట్లు తెలియచేశారు.





## రూ.3.47 లక్షల కోట్లకు భారత్ సెమీకండక్టర్ పరిశ్రమ

**న్యూఢిల్లీ, మార్చి 8:** భారతీయ సెమీకండక్టర్ పరిశ్రమ 2023 నాటికి 40బిలియన్ డాలర్ల అంటే రూ.3.47 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ అసోసియేషన్ ఐఇఎస్ఎ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీలో కీలకమైన కెమికల్స్, గ్యాస్ సహా సరఫరా వరకు అన్ని రకాల విభాగాల్లో పెట్టుబడులు, రాబడి పెరగనున్న నేపథ్యంలో ఇది సాధ్యమవుతుందని తెలిపారు. సెమీకండక్టర్ల తయారీ క్లిష్ట మైన టెక్నాలజీతో కూడుకున్నది, ఈ విషయంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సెమీకండక్టర్ల తయారీ నుంచి భారత్ నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఒక దగ్గర తయారయ్యే చిప్ ఏదైనా 10 కంటే ఎక్కువ దేశాలకు చేరుతుంది. ఈ నేపథ్యంలో భారత సెమీ కండక్టర్ తయారీ విజయవంతం కావాలంటే వాటి తయారీలో కీలకమైన కెమికల్స్, గ్యాస్ వంటి వాటి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని కూడా వివరించారు. అన్ని రకాల అడ్డంకులను, సమస్యలను అధిగమిస్తే ప్రపంచ సెమీ కండక్టర్ తయారీలో భారత్ కనీసం 10శాతం వాటాను అందుకోగలదు. 2030 నాటికి ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్ 420 బిలియన్ డాలర్లకు చేరుకోగలదనే అంచనాలు ఉన్నాయి. ఇందులో 10శాతం అంటే కనీసం 40 బిలియన్ డాలర్లను భారత్ సాధించగలదు. ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ తయారీ సంస్థలు భారత్ మార్కెట్‌కు తరలి రావడం, మన దేశం నుంచి ఎగుమతులు చేయడం ద్వారా ఇది సాధ్యమవుతుందని తెలిపారు. ఐఇఎస్ఎ నివేదిక ప్రకారం, 2026-27 నాటికి సెమీకండక్టర్ విభాగంలో సుమారు 15 లక్షల మందికి ఉపాధి కల్పించనుండగా, మరో 50 లక్షల మందికి పరోక్ష ఉపాధి అందించనుంది. ప్రధానంగా ప్రాసెసింగ్, ఎక్విప్‌మెంట్ ఇంజినీర్, టెస్టింగ్ ఇంజినీర్లు, కెపాసిటీ ప్లానింగ్ మేనేజర్ వంటి ఉద్యోగాలు లభించనున్నాయి. వచ్చే రెండు మూడేళ్లలో డిజైన్, తయారీ, ట్రైనింగ్, సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్ వంటి పోస్టులకు అధిక డిమాండ్ ఉంటుందని నివేదిక తెలిపింది. సహజంగానే ఈ పరిశ్రమలో పురుషుల ఆధిపత్యం ఉన్నప్పటికీ, ప్రభుత్వంతో పాటు కంపెనీల సరైన నిర్ణయాలతో 2030 నాటికి మహిళల భాగస్వామ్యం 35శాతానికి చేరుకోవచ్చన్నారు.



## 3 మిలియన్ టన్నులు గోధుమ దిగుమతులు

**ముంబై, మార్చి 8:** ఆహార ఆర్థికవ్యవస్థను స్థిరీకరించేందుకు భారతప్రభుత్వం 2025 ఆర్థికసంవత్సరంలో మూడు మిలియన్ టన్నుల (ఎంటి) గోధుమలను బహిరంగ మార్కెట్ నుంచి దిగుమతి చేసుకుంది. ఆహార ధాన్యాల నిల్వల నిర్వహణ, మార్కెట్లో ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) ఈచర్యలను అమలుచేసినట్లు మార్కెట్‌వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఇటీవల కాలం వరకు మిగులు గోధుమ నిల్వలను బహిరంగ మార్కెట్లో విక్రయించారు. ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (ఓఎంఎస్ఎస్) కింద 2024 ఆర్థిక సంవత్సరంలో బల్క్ కొనుగోలుదారులకు రికార్డుస్థాయిలో 10 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విక్రయించడం విశేషం.



2023-24 పంటసంవత్సరానికి భారతదేశ గోధుమ ఉత్పత్తి 113.29 మెట్రిక్ టన్నులుగా అంచనా వేశారు. ఇది బలమైన సరఫరాను నిర్ధారిస్తుంది. అయితే మిగులు నిల్వలను మార్కెట్ డిమాండ్లతో సమతుల్యం చేసేందుకు ప్రభుత్వం గతంలో సవాళ్లు ఎదుర్కొంది. కానీ ఇటీవల దేశీయ గోధుమల లభ్యత తగ్గిపోవడంతో దిగుమతులపై ఆధారపడుతుంది. 2025 ఆర్థిక సంవత్సరంలో మూడు మెట్రిక్ టన్నుల గోధుమలను దిగుమతి చేసుకోవడం ద్వారా తక్కువ కాలంలో ధాన్యంలభ్యతను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. బల్క్ కొనుగోలుదారులు, ప్రాసెసర్లకు ధాన్యాన్ని విక్రయించడానికి ఇటీవల నిర్వహించిన వీక్లీ ఆక్షన్‌లో ఎఫ్‌సిఐ 0.49 మెట్రిక్ టన్నుల గోధుమలను విక్రయించింది. అంతకు ముందు వారం కంటే క్వింటాలుకు కనీసం రూ.200 తక్కువకు అమ్ముడయ్యాయని వాణిజ్య వర్గాలు తెలిపాయి. కొత్త మార్కెటింగ్ సీజన్ కోసం మధ్యప్రదేశ్‌లో మార్చి 15న సేకరణ కార్యకలాపాలు ప్రారంభం కానున్నందున వీక్లీ ఇ-ఆక్షన్ కొనసాగే అవకాశం లేదని వర్గాలు తెలిపాయి. గతేడాది ఏప్రిల్ 1న ఎఫ్‌సిఐ వద్ద 7.46 మెట్రిక్ టన్నుల గోధుమలు నిల్వ ఉండగా, ఈసారి 13.55 మెట్రిక్‌టన్నుల వరకు నిల్వలు ఉన్నాయి. పరిశ్రమ అంచనాల ప్రకారం గోధుమ నిల్వలు ఈ యేడాది ఏప్రిల్ 1న 10-11 మెట్రిక్ టన్నుల మధ్య ఉండే అవకాశం ఉంది. ఇది బఫర్ కంటే కొంచెం ఎక్కువగా ఉంది. 2024-25 సీజన్‌లో కేంద్రం ప్రకటించిన ఎంఎస్‌పి క్వింటాలుకు రూ.2425 కంటే మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లో కింటాలుకు రూ.125 బోనస్ ప్రకటించారు.

## అల్ట్రావయలెట్ 'ఇవి' ఆఫర్ పొడిగింపు!

**ముంబై, మార్చి 8:** విద్యుత్ మోటార్ సైకిళ్లు తయారు చేసే స్టార్టప్ సంస్థ అల్ట్రావయలెట్ తొలిసారిగా దేశీయ మార్కెట్లోకి లాంచ్ చేసిన 'ఇవి' స్కూటర్ మంచి డిమాండ్ సొంతం చేసుకుంది. టెసెరాక్ట్ పేరుతో తీసుకొచ్చిన ఈ బైక్ ప్రీ బుకింగ్ మొదలైన 48 గంటల్లోనే 20వేలకుపైగా ప్రీ బుకింగ్‌లు సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని కంపెనీ తాజాగా వెల్లడించింది. టెసెరాక్ట్ స్కూటర్ ప్రారంభ ధర రూ.1.20 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. అయితే తొలి 10వేల మంది కస్టమర్లకు మాత్రమే ఈ ధరకు విక్రయిస్తామని లాంచింగ్ సమయంలోనే తెలిపింది. మార్చి 5 నుంచి 'ఇవి' ప్రీ బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. మొదలైన 48 గంటల్లోనే 20వేల ప్రీ బుకింగ్‌లను అందుకుంది. దీంతో కంపెనీ కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 50వేల వాహనాలనూ లాంచ్ ధరతోనే విక్రయించాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని తాజాగా వెల్లడించింది. అంటే 50వేల బుకింగ్‌ల తర్వాత అల్ట్రావయొలెట్ టెసెరాక్ట్ ధర రూ.1.45 లక్షలుగా ఉండనుంది. ఎలక్ట్రిక్ స్కూటర్ డెలివరీలు 2026 మొదటి త్రైమాసికం నుంచి ప్రారంభమవుతాయని కంపెనీ తెలిపింది. రూ.999 చెల్లించి ప్రీ బుకింగ్ చేసుకోవచ్చని వెల్లడించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.